

RNI No. APTEL / 2009/27888
భాకాంక్షలు


స్థానిక
సంపుటి: 3 సంచిక: 11 పేజీలు: 64
ఎయిడ్స్‌ని

# స్థానిక పాలన

సంపుటి: 3 సంచిక: 11

డిశంబర్, 2011

ఎడిటర్

**కె. చంద్రమౌళి** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు

కె. అంబరీష్, ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)
జి. గంగాధరం
డాక్టర్ పి. కృష్ణ మోహనరావు
ఎమ్.ఎ. కుమార రాజా
ప్రొ. ఆర్. సూర్యనారాయణ రెడ్డి
డాక్టర్ లీలా ప్రసాద్
హెచ్. కూర్మారావు
డాక్టర్ కె. లక్ష్మీపతి
ఎమ్. విజయలక్ష్మి
ఎ. సుభాష్‌చంద్ర గౌడ్
డా॥ వి. శివ శంకర ప్రసాద్

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

ప్రచురణ
ఎ.ఎం.ఆర్. అపార్డ్

రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : krishna.chandramouli90@gmail.com
editorsthanikapalana@gmail.com

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం .......... 2
రాజీవ్ యువకిరణాలు - అవధుల్లేని అవకాశాలు .......... 3
ఎట్టకేలకు ఎయిడ్స్ ఆటకట్టింది / వాక్సిన్ తయారీలో శాస్త్రవేత్తల విజయం .. 6
స్థానికపాలన మాసపత్రిక గత సంచికలు ఆన్‌లైన్ లభ్యం .......... 8
వాటర్ షెడ్ మార్గదర్శకాలు ఇవే .......... 9
కల్తీని గుర్తించడం ఎలా? .......... 14
వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులతో అభివృద్ధి పథంలో గంగాధర గ్రామం .......... 15
ప్రతిపనిలో పారదర్శకత - బుదానియా గ్రామం .......... 17
లాభాలనిచ్చే కూరగాయల పెంపకం .......... 18
పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవ శోభ .......... 19
ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల హాజరు శాతం .......... 21
శీతాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు - ఆయుర్వేద చికిత్సా విధానం ..... 22
మండల ప్రజాపరిషత్ ప్రత్యేకాధికారి విధులు - బాధ్యతలు .......... 24
అపార్డ్ కీ కాప్ బలోపేతానికి 'ఇంటెల్' సంస్థ సహకారం .......... 25
ఆంధ్రప్రదేశ్‌లో యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్ట్ అమలుకు ప్రణాళిక .......... 26
ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమంపై జాతీయ సమ్మేళనం .......... 28
ఇ-పంచాయితీ పోర్టల్‌పై పంచాయితీరాజ్ సిబ్బందికి శిక్షణ .......... 30
బడుగు, బలహీనవర్గాలు, దళితులు అభ్యున్నతికి ఎనలేని సేవ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం .......... 31
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు .......... 32
జిమ్నాస్టిక్స్‌లో కొత్త తారలు! .......... 34
ఇది అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరం 2011 .......... 38
పిల్లల ప్రవర్తనపై పెరిగే వాతావరణ ప్రభావం .......... 40
విపత్తు నిర్వహణ చట్టం - 2005 .......... 41
నారికేళో పాఖ్యానం (కథ) .......... 44
గ్రామీణాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర .......... 48
గ్రామీణ యువత జీవనోపాధికి దిశానిర్దేశం - ఇజిఎమ్ఎమ్ .......... 50
మానవీయత మూర్తీభవించిన యేసుక్రీస్తు .......... 54
గిరిజన ప్రాంతాల సత్వర అభివృద్ధే లక్ష్యంగా భారత నిర్మాణ వాలంటీర్లు దీక్ష పూనాలి .......... 57
ఉపాధి హామీలో సమాంతర తనిఖీ .......... 60
గిరిజన గ్రామల అవృద్ధికి శ్రీకారం చుట్టిన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ...... 61
చెంచుల జీవన విధానం .......... 63

# పంచాయితీరాజ్ సంస్థలపై గురుతర బాధ్యత

మన దేశంలో మొట్టమొదటిసారి 1986లో ఎయిడ్స్ వ్యాధి బయటపడిన నాటి నుంచి వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరిగి నేటికి 24 లక్షల వరకు చేరుకుందని అంచనా. 2010లో యున్‌డిపి రూపొందించిన నివేదిక ప్రకారం మన దేశంలో 2009 నాటికి 23.95 లక్షల మందికి హెచ్ఐవి సోకింది.

భారత రాజ్యాంగం పౌరులందరికీ ప్రసాదించిన ప్రాథమిక హక్కులపై గౌరవంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కోసం వందల కోట్ల రూపాయల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. తత్ఫలితంగానే 2005లో 55 లక్షల వరకు వున్న హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల సంఖ్య 2009 నాటికి 24 లక్షలకు తగ్గిందని చెప్పాలి. మన దేశం ఎయిడ్స్‌కి వ్యతిరేకంగా పెద్దఎత్తున చేపట్టిన ప్రచారం అంతర్జాతీయ ప్రశంసలు పొందింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తాజాగా సేకరించిన వివరాల ప్రకారం మన రాష్ట్రంలో ఎయిడ్స్ బారిన పడుతున్న వారి సంఖ్య కూడా సగం తగ్గిపోయింది. 2004 లో రాష్ట్ర జనాభాలో 2% మందికి HIV గానీ AIDS గానీ ఉన్నట్లు అంచనా. అయితే ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల ఫలితంగా వ్యాధి వృద్ధిరేటు తగ్గి ప్రస్తుతం 0.88 శాతం మందికి మాత్రమే ఈ జబ్బు ఉన్నట్లు తేలింది.

మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కుల్లో సమానత్వపు హక్కు, భావ ప్రకటనా స్వాతంత్ర్యపు హక్కు, సంఘాలు స్థాపించుకునే హక్కు, శాంతియుతంగా సభలు జరుపుకునే హక్కు, మత హక్కు వంటివన్నీ ఉన్నాయి. గత కాలపు సమాజాల్లో అమల్లో ఉన్న అసమానత్వాలను రూపుమాపే విధంగా ఈ హక్కులను భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా పొందుపరచటం జరిగింది. అస్పృశ్యతను రూపుమాపడానికి మతం, కులం, జాతి, జెండర్, ప్రాంతీయత వంటి వ్యత్యాసాల కారణంగా కనబరిచే వివక్షను నిషేధించడానికి, మనుషుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ ప్రాథమిక హక్కులను విజయవంతంగా ఉపయోగించుకున్నాం.

ఇప్పుడు హెచ్ఐవి/ఎయిడ్స్ నేపథ్యంలో ప్రాథమిక హక్కులను పునర్ నిర్వచించుకోవలసిన అవసరం ఏర్పడింది. మానవ హక్కులపై, ప్రాథమిక స్వాతంత్ర్యంపై, మనుషులకు ఇవ్వాల్సిన మర్యాదలపై గౌరవం లేకుండా హెచ్ఐవి/ఎయిడ్స్‌ని సమర్థవంతంగా ఎదుర్కోలేము. వ్యాధి నిర్ధారణ పరీక్ష గురించి పూర్తిగా తెలుసుకుని, అంగీకారం తెలిపే హక్కు, తనకు హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన విషయాన్ని రహస్యంగా వుంచుకునే హక్కు, వివక్షను వ్యతిరేకించే హక్కు మొదలైనవి హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉండక తప్పదు. చాలామంది వ్యాధిగ్రస్తులు వైద్యం అందక, ఉద్యోగాలు దొరక్క, ఇళ్లు అద్దెకి లభ్యంకాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి అన్ని రకాల వివక్షని రూపుమాపాల్సిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ వివక్ష ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకొని, ఉపశమనం కోసం ప్రభుత్వం అందచేసే సౌకర్యాలు వారికి సక్రమంగా అందేలా పంచాయతీరాజ్ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. యువత చెడునడవడికను అవలంబించకుండా, వారిలో చైతన్యాన్ని నింపటానికి పంచాయతీరాజ్ సంస్థలు కృషి చేయాలి. సహస్రాబ్ది లక్ష్యాలలో ఒకటైన హెచ్.ఐ.వి. రహిత సమాజ స్థాపన పునాదిస్థాయి నుండే జరగాలంటే పంచాయతీరాజ్ సంస్థలు శ్రమించక తప్పదు.

హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ఎటువంటి వివక్ష కనబరచకుండా, వారి జీవనోపాధులకు ఏ లోటూ రాకుండా జాగ్రత్త తీసుకోవలసినది పంచాయితీ రాజ్ సంస్థలే. అంతేకాక, వ్యాధిగ్రస్తులకు సరైన చికిత్స, మందులు, విద్యా సౌకర్యాలు, ఉపాధి సౌకర్యాలు అందించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులు, ఇతర సహాయ సహకారాలను సద్వినియోగ పరచుకుంటూ, ఎయిడ్స్ వ్యాధిని అరికట్టటంలో ముందడుగు వేయాల్సిన ఆవశ్యకతను డిసెంబర్ 1 నాటి 'ప్రపంచ ఎయిడ్స్ దినం' మనకు గుర్తు చేస్తున్నది.

( కె. చంద్రమౌళి )




# రాజీవ్ యువకిరణాలు - అవధుల్లేని అవకాశాలు




**భారీగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం తాజాగా ప్రకటించిన పథకం "రాజీవ్ యువకిరణాలు". రాబోయే 3 సంవత్సరాలలో నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో 15 లక్షల మందికి, వివిధ ప్రభుత్వ శాఖలలో 1 లక్ష మందికి ఉపాధి కల్పించాలన్నది ఈ పథకం లక్ష్యం.**

2015 సం॥ నాటికి 8 మిలియన్ ఉద్యోగాలు (4.5 మిలియన్ ఉద్యోగాలు నైపుణ్యత, అత్యధిక నైపుణ్యత అవసరమైనవి, 3నుంచి 3.5 మిలియన్ ఉద్యోగాలు నైపుణ్యత అవసరంలేనివి) వివిధ రంగాలలో అవసరమవుతాయని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) అంచనా వేసింది. ఈ రంగాలలో ప్రధానంగా నిర్మాణం, టెక్స్టైల్స్ రంగం, ఐ.టి.&ఐ.టి.ఇ.ఎస్, ఆరోగ్య రక్షణ, టూరిజం, ఫార్మస్యూటికల్స్, బయెటెక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, పారామిలటరీ, సెక్యూరిటీ, ఇంజనీరింగ్, రిటైల్ మేనేజ్‌మెంట్, జెమ్స్, జ్యూయలరీ.





ఉన్నత విద్యాసంస్థలు, సాంకేతిక విద్యా సంస్థల నుండి ప్రతి సంవత్సరం బయటకు వచ్చే యువతలో 1/3 వ వంతు మంది నిరుద్యోగులుగా ఉన్నారని భారత ఆర్థిక సేవల సంస్థ (ఐఐఎస్) ఒక అధ్యయనంలో పేర్కొన్నది. ఇందుకు కారణం వారి పాఠ్యప్రణాళికకు, పరిశ్రమల అవసరాలకు మధ్య పొంతన లేకపోడమే. నైపుణ్యత కలిగిన వారినుండి అత్యధిక నైపుణ్యత కలిగిన వారి కొరకు లేబర్ మార్కెట్ డిమాండ్ పెరిగింది. పరిశ్రమల అవసరాలకు,




యువత నైపుణ్యాలకు మధ్యన ఉన్న లోటును భర్తీచేసేందుకు 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్ధేశ్యంతో 2007 సం॥లో "రాజీవ్ ఉద్యోగశ్రీ" అనే సొసైటీ ఏర్పడింది. ఇది ఇజిఎంఎం, మెప్మా, ఇతర సంక్షేమ శాఖల సహాయంతో యువతకు శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలకు వీలు కల్పించింది.

వీటి పనితీరు సమీక్షించిన అనంతరం, 2014 సం॥లోపు విద్యాసంస్థల నుండి బయటకు వచ్చిన యువతలో కనీసం 15 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే మిషన్‌మోడ్‌లో పనిచేస్తేనే లక్ష్యాన్ని చేరగలమని భావించి, ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమమే "రాజీవ్ యువ కిరణాలు" ఇందుకోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్ రాజీవ్ విద్య, ఉపాధి మండలి' (రీక్యాప్)ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా ఉపముఖ్యమంత్రి, 9 మంది మంత్రులు, 9 మంది ప్రభుత్వ సెక్రటరీలు, ఏడుగురు అకాడమీ, ఇండస్ట్రీ నిపుణులు ఉంటారు. ఈ కౌన్సిల్ రాజీవ్ యువ కిరణాలు కార్యక్రమాన్ని అమలు చేసే ఆంధ్రప్రదేశ్ రాజీవ్ విద్య, ఉపాధిమిషన్ (రీమ్యాప్)కు దిశానిర్దేశం చేస్తుంది. ఇది ఈ క్రింద తెలిపిన 5 సబ్ మిషన్‌లను కలిగి ఉంటుంది.

1. **పట్టణ ప్రాంతాల్లో ఉపాధికి సబ్‌మిషన్ (SEU)**:పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతను గుర్తించి, శిక్షణ నిచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పించటం దీని బాధ్యత. ఎంప్లాయ్‌మెంట్, శిక్షణశాఖ కమీషనర్, ఈ మిషన్‌కు అధిపతిగా ఉంటారు.
2. **పట్టణ మురికివాడల్లో ఉపాధికి సబ్‌మిషన్ (SES)**: పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా నిరుద్యోగ యువతను గుర్తించి శిక్షణ నందించి, ఉపాధి అవకాశాన్ని కల్పించటం దీని బాధ్యత. దీనికి మెప్మా మిషన్ డైరెక్టర్ అధిపతిగా ఉంటారు.
3. **విద్యా సంస్థల్లో ఉపాధి కల్పనకు సబ్‌మిషన్ (SEI)**: అకడమిక్ సంస్థలు, పరిశ్రమలు/సేవలు మధ్య అనుసంధానాన్ని ఏర్పరచి, సాంకేతిక, వృత్తివిద్యా సంస్థల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేట్లు చూడటం ఈ సబ్ మిషన్ బాధ్యత. దీనికి టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్,అధిపతిగా ఉంటారు.
4. **గ్రామీణ ఉపాధికి సబ్‌మిషన్ (SRE)**: గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతను గుర్తించి, శిక్షణ నందించి ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ సబ్‌మిషన్ బాధ్యత. స్వయం సహాయక సంఘాల వారికి ప్రాముఖ్యత ఉంటుంది. దీనికి ఇజిఎంఎం, సిఇవో అధిపతిగా ఉంటారు.
5. **విభిన్నంగా ప్రతిభ కలిగిన వారికోసం సబ్‌మిషన్** : పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలోని విభిన్న ప్రతిభావంతులైన (Differently abled) యువతను గుర్తించి, శిక్షణనిచ్చి, ఉపాధి కల్పించడం ఈ సబ్ మిషన్ బాధ్యత. దీనికి అశక్తుల సంక్షేమశాఖ డైరెక్టర్/కమీషనర్, అధిపతిగా ఉంటారు.

పై తెల్పిన 5 సబ్‌మిషన్స్ రీమ్యాప్ కింద పనిచేసినా,





పరిపాలనా నియంత్రణ మాత్రం సంబంధిత శాఖలకే ఉంటుంది.


**రీక్యాప్, రీమ్యాప్‌ల లక్ష్యాలు**


- 2014వ సం॥నకు 15 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం.
- పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్‌ల సమన్వయంతో ఒక జాయింట్ యాక్షన్ ప్లాన్‌ను తయారుచేయడం.
- ఉన్నత, సాంకేతిక, వృత్తి విద్యల పాఠ్యప్రణాళికను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రీ-ఓరియంట్ చేసి క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు, కల్పించడం.
- 5 సబ్ మిషన్స్‌కు లక్ష్యాలు కేటాయించి, అమలు తీరును పర్యవేక్షించడం, వీటికి బడ్జెట్ కేటాయింపులు జరపడం.
- నాణ్యతా ప్రమాణాలను, విధానాలను ఏర్పరచి, యువతకు కామన్ కంప్యూటర్ డేటాబేస్ అమలు చేయడం; నైపుణ్య పెంపుదల కార్యక్రమాలను పర్యవేక్షించి, శిక్షణ తర్వాత ప్లేస్‌మెంట్‌ను కల్పించడం.
- పై అవసరాల కోసం జిల్లా, డివిజన్ స్థాయిలో అమలులో ఉన్న వివిధ శాఖల విధానాన్ని సమన్వయం చేస్తూ సింగిల్ విండో విధానాన్ని ఏర్పరచడం.
- జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం అమలుకు నిధుల నందించే మంత్రిత్వ శాఖలను సమన్వయం చేయడం; ప్రాజెక్టు ప్రపోజల్స్ తయారుచేయడం.

15 లక్షల మందికి ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రభుత్వం శాఖల వారీగా లక్ష్యాలను కేటాయించింది. అవి: ఇజిఎంఎంకి 8.18 లక్షలు, ఉపాధి, శిక్షణ శాఖకు - 2.91 లక్షలు, మెప్మాకు 3.98 లక్షలు, సాంకేతిక విద్యాశాఖకు - 0.17 లక్షలు, అశక్తుల సంక్షేమ శాఖకు 0.11 లక్షలు వంతున మొత్తం : 15.35 లక్షలు. వీటిలో 50% ఉద్యోగాలు ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీ అభ్యర్థులకు రిజర్వు చేయడం జరుగుతుంది. తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా పరిగణించిన ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో యువతలో నైపుణ్యం పెంపుదలకు కేంద్రం రూ.120 కోట్లు కేటాయిస్తుంది.

యువతకు శిక్షణ ఇవ్వడానికి రీమ్యాప్ వివిధ ప్రభుత్వ శాఖలైన కార్మికశాఖ, ఉపాధికల్పనశాఖ, విద్యాశాఖ, మైనారిటీ సంక్షేమం, స్త్రీ, శిశు సంక్షేమం, సెర్ప్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, ఫాప్సి, జవహర్ నాలెడ్జ్ సెంటర్ వంటి ఏజన్సీల సమన్వయంతో కసరత్తు ప్రారంభించింది. అంతేకాక ఈ పథకం క్రింద ప్రస్తుతము ఉన్న 128 వృత్తి విద్యాశిక్షణాకేంద్రాలే కాక 500 కేంద్రాలు అదనంగా ఏర్పాటు చేస్తామని వారు తెలియజేశారు.

ఈ పథకంకింద శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పొందగోరే వారు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ "రాజీవ్ యువకిరణాలు" పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ : **ryk.cgg.gov.in** కు లాగిన్ అయి అప్లికేషన్ ఫారంలో పూర్తి వివరాలు నమోదు చేయాలి. రేషన్ కార్డు నెంబరు తప్పనిసరి. అభ్యర్థులు ఆసక్తిని, అర్హతను బట్టి శిక్షణ పొంది, వివిధ రంగాలలో అనగా ఐ.టి, నిర్మాణరంగం, మాన్యుఫాక్చరింగ్, టెక్స్‌టైల్స్, సర్వీస్ సెక్టార్స్, ఫార్మాస్యూటికల్స్, హాస్పిటాలిటీ, టూరిజం మొదలగు రంగాలలో ఉద్యోగాలు పొందవచ్చు. ముఖ్యమంత్రి మానస పుత్రికగా అభివర్ణిస్తున్న ఈ పథకం వల్ల యువత భవిష్యత్ దేదీప్యమానంగా ప్రకాశించి, వారి కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తుందని ఆశిద్దాం.





**బొల్లినేని శ్రీలక్ష్మి, ఫాకల్టీ, అపార్డ్**






# ఎట్టకేలకు ఎయిడ్స్‌ను అరికట్టే వాక్సీన్ తయారీలో శాస్త్రవేత్తల విజయం


**యువకుడు, ఇద్దరు పిల్లల తండ్రి శంకరయ్య పదేళ్లుగా లారీ డ్రైవర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూడు వారాల కిందట జ్వరంతో మంచం ఎక్కిన ఆయన చిక్కి శల్యమయ్యాడు. ఊళ్లో శంకరయ్యకు ఎయిడ్స్ వచ్చిందని గుస గుసలు ప్రారంభమయ్యాయి. చివరకు డాక్టర్లు కూడా అదే అనుమానం వ్యక్తం చేశారు. నిన్నమొన్నటి వరకు ఆ కుటుంబం మీద సానుభూతి చూపించిన పొరుగు వారంతా ఒక్కసారే మొఖం చాటేశారు.**

ఆ ఇంటాయన ఆరోగ్య పరిస్థితిని కనుక్కోవటానికి కూడా వారు ఆ ఇంటి పరిసరాల్లోకి రావడం మానివేశారు. శంకరయ్య పిల్లలతో ఆడుకోటానికి స్నేహితులు సైతం రావడం మానేశారు. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా తెలిసిన మనుషుల మధ్యలో ఉంటున్నా ఆ కుటుంబం కొత్తచోట ఉన్నట్లు ఏకాకిలా మారిపోయింది. అడవి మధ్యలో ఇల్లు కట్టుకున్నట్లైంది శంకరయ్య కుటుంబం పరిస్థితి.

ఇలాంటి శంకరయ్య కుటుంబాలు మన మధ్యలో, మన రాష్ట్రంలో, దేశంలో, ఆమాటకొస్తే ప్రపంచ మంతటా ఉన్నాయి. అయితే, ఇలాంటి కుటుంబాలకు ఈ ఏడాది శాస్త్రవేత్తలు ఓ శుభవార్తను అందించారు.

గడచిన రెండు మూడు దశాబ్దాలుగా ప్రపంచ ప్రజల్లో ఎయిడ్స్ మహమ్మారి సృష్టించిన భయాందోళనలు మరే జబ్బూ సృష్టించలేదంటే అతిశయోక్తి కాదు. ఈ జబ్బు వస్తే చావే శరణ్యం అన్న భావన మారుమూల గ్రామాల్లో నివసించే వారిలో సైతం ఉంది. ఈ ప్రాణాంతక జబ్బు గురించి ఇక మీదట అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాస్త్రవేత్తలు అభయం ఇస్తున్నారు.

దాదాపు రెండుమూడు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తలకు, డాక్టర్లకు సైతం ముచ్చెమటలు పట్టించిన ఈ జబ్బుపై ఎట్టకేలకు శాస్త్రవేత్తలు విజయం సాధించారు. ఇది ప్రపంచ ప్రజలంతా హర్షించాల్సిన గొప్ప విజయం. దీనితోపాటు, మన రాష్ట్ర ప్రజలు మరింత హర్షించాల్సిన విషయం ఇంకోటి ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తాజాగా సేకరించిన వివరాల ప్రకారం మన రాష్ట్రంలో ఎయిడ్స్ బారిన పడుతున్న వారిసంఖ్య సగానికి సగం పడిపోయింది. 2004లో రాష్ట్ర జనాభాలో 2 శాతం మందికి హెచ్.ఐ.వి. గానీ ఎయిడ్స్‌గానీ ఉన్నట్లు అంచనా. ప్రభుత్వ లేదా స్వచ్ఛంద సంస్థల విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా ఈ వ్యాధి పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన ఏర్పడింది. ఫలితంగా వ్యాధి వృద్ధిరేటు తగ్గి ప్రస్తుతం 0.88 శాతానికి మందికి మాత్రమే ఈ జబ్బు ఉన్నట్లు తేలింది.




ఒకే ఏడాది రెండు విజయాలను సాధించినప్పటికీ, మనం దీనిపట్ల ఆదమరిచి ఉండకూడదు. అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలి. జబ్బును గురించి మరిన్ని వివరాలను యువతీ యువకులకు నిరంతరమూ అందిస్తూనే ఉండాలి.

### ఫలించిన హెచ్.ఐ.వి. వాక్సిన్ పరిశోధనలు

ఎయిడ్స్‌పై యుద్ధం ప్రకటించిన శాస్త్రవేత్తలు ఈ ఏడాది గొప్ప విజయం సాధించారు. మనిషి శరీరంలో ఉండే రోగ నిరోధక కణాలు (యాంటీబాడీస్) వివిధమార్గాల ద్వారా శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియాను, వైరస్‌ను లోపలకి చొరపడనీయకుండా రక్షణ కవచంలా నిలబడి అడ్డుకుంటాయి. రోగ కారక బ్యాక్టీరియా / వైరస్ లోపలకి ప్రవేశించగానే వాటిపై దాడిచేసి ఈ యాంటీబాడీస్ చంపేస్తాయి. అయితే ఈ రక్షకభటుల్లాంటి యాంటీబాడీస్ కళ్ళు కప్పి తమ ఆకారాన్ని, స్వభావాన్ని మార్చుకుని మనిషి శరీరంలోకి దొంగతనంగా ప్రవేశించే లక్షణం హెచ్.ఐ.వీ. వైరస్‌కుంది. ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశించాక, ఆరోగ్యకరమైన జీవకణాలపై స్థావరం ఏర్పాటు చేసుకుంటాయి. ఎప్పటికప్పుడు రంగులు మార్చే మాయాల మరాఠీ స్వభావం ఉన్నందువల్లనే హెచ్.ఐ.వీ. వైరస్‌ను శాస్త్రవేత్తలు చాలాకాలం గుర్తించలేకపోయారు.

రెండేళ్ల కిందట మొట్టమొదటి సారిగా, స్వభావాన్ని మార్చుకుని యాంటీబాడీస్ కళ్ళు కప్పి శరీరంలోకి చొరబడే శక్తి దీనికుందని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. అప్పుడు దీని 8 రకాల వేషాలనే వారు గుర్తించారు. ఈ దిశగా పరిశోధనలు ముమ్మరం చేసి ఈ ఏడాది మరో డజను రకాల మారు వేషాలను గుర్తించారు. ఇప్పటిదాకా కనుక్కున్న 20 రకాల వేషాలను పసికట్టి నిలువరించే యాంటీబాడీస్‌ను శాస్త్రవేత్తలు రూపొందించగలిగారు. మనిషి శరీరంలోకి హెచ్.ఐ.వి. నిరోధక వాక్సీన్‌ను పంపగానే, అది జీవకణాలను ప్రేరేపించి, వివిధ రకాల యాంటీబాడీస్‌ను తయారు చేసుకునేలా చేస్తుంది. వైరస్‌కున్న



Source: NACO's Sentinel Surveillance data: ANC sites (2001, 2003)

ఒక్కో రూపాన్ని పసిగట్టి చంపివేయగల ఒక్కో రకం యాంటీబాడీస్‌ను తయారు చేయడానికి ఈ వాక్సీన్ ఉపయోగ పడుతుందన్నమాట. శాస్త్రవేత్తలు కనిపెట్టిన ఒక్క వాక్సీన్ సహకారంతో 20 రకాల వేషాలున్న వైరస్‌లను పసికట్టి, వాటి వ్యాప్తిని అరికట్టగలిగామనీ, మరో 10 శాతం వైరస్ రూపాలను కూడా త్వరలోనే గుర్తించగలుగుతామని శాస్త్రవేత్తలు ఇటీవలే ప్రకటించారు. మిగతా వాటిని కూడా గుర్తించి నూరు శాతం ప్రయోజనకారిగా ఉండే వాక్సీన్‌ను రూపొందించడానికి ఇంకో రెండేళ్ల వ్యవధి అవసరం అనివారు ప్రకటించారు. ఎయిడ్స్ పై జరుగుతున్న పరిశోధనల కోసం దాదాపు 80 దేశాలు ప్రత్యక్ష సహకారం అందిస్తుండగా, మరో వందదేశాలు పరోక్ష సహకారం అందజేస్తున్నాయి. అందువల్ల పరిశోధనా ఫలితాలు త్వరలోనే ప్రజాబాహుళ్యానికి అందుబాటులో ఉంటాయని ఆశిద్దాం.

- ప్రపంచవ్యాప్తంగా రోజుకు దాదాపు 7000 మందికి ఎయిడ్స్ వ్యాధి సోకుతోంది.
- ఎయిడ్స్ ఎక్కువగా ఉన్న మొదటి ఐదు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. మిగతావి మణిపూర్, నాగాలాండ్, కర్నాటక, మహారాష్ట్ర.
- రాష్ట్రంలోని 23 జిల్లాలకు గాను 19 జిల్లాల్లో గర్భిణీ స్త్రీలు వంద మందిలో ఒకరి కంటే ఎక్కువ మందికి హెచ్.ఐ.వి. ఉందని ప్రభుత్వం సేకరించిన గణాంకాలు తెలుపుతున్నాయి.
- కొన్ని వ్యాధి లక్షణాలను నిర్ధారించేందుకు పరీక్షా కేంద్రాల్లో అనేక మందికి చేసిన రక్తపరీక్షల్లో 15 శాతానికి పైగా ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 27 శాతం మందికి ఉన్నట్లు తేలింది.
- ప్రపంచ వ్యాప్తంగా రోజుకు దాదాపు 7000 మందికి ఎయిడ్స్ వ్యాధిసోకుతోంది.
- 2004 కంటే ముందుగా హెచ్ఐవీ చికిత్స పొందిన వారికి మందులు పనిచేయకపోతే వారికి రెండో దశ చికిత్సను జాతీయ ఎయిడ్స్ మరియు నియంత్రణ (న్యాకో) సంస్థ నుండి ఉచితంగా మరోసారి చికిత్స పొందవచ్చు. రెండో దశ చికిత్స చాలా ఖరీదైన వ్యవహారం. కాబట్టి ప్రభుత్వమే ఈ ఖర్చును భరిస్తుంది. మొదటి దశకు ఏటా 5000 రూపాయలు ఖర్చయితే, రెండో దశకు దాదాపు 35000 రూపాయలు ఖర్చవుతాయి.
- అక్షరాస్యతకూ ఎయిడ్స్‌కూ ప్రత్యక్ష సంబంధం ఉందని గణాంకాలు చెబుతున్నాయి. నిరక్షరాస్యులైన మహిళల్లో అత్యధికంగా 2.2 శాతం ఎయిడ్స్ వృద్ధిరేటు ఉండగా, ఎక్కువ చదువుకున్న (ఉన్నత చదువులు) వారిలో అతి తక్కువగా 1.4 శాతం వృద్ధిరేటు ఉన్నట్లు తేలింది.

**హెచ్ ఐ వీ అంటే ఏమిటి?**

మానవ రోగ నిరోధక శక్తి నాశక వైరస్ ద్వారా సంక్రమించే ఒక జబ్బు. ఈ వైరస్ ఒకసారి మనిషి శరీరంలో ప్రవేశిస్తే, శరీరం రోగాన్ని నిరోధించే శక్తిని కోల్పోయేటట్లు చేస్తుంది. కాలం గడిచే కొద్ది శరీరానికి సహజంగా ఉన్న పోరాట శక్తి పూర్తిగా నశించేట్లు చేసి మనిషిని నిర్వీర్యం చేస్తుంది.

**ఎయిడ్స్ అంటే ఏమిటి?**

వ్యాధి నిరోధక శక్తి దెబ్బతినడం వల్ల వ్యక్తికి వివిధ రోగాలు సోకుతాయి. వాటిని తట్టుకునే శక్తిని శరీరం కోల్పోయి రోగాన్ని ఎదుర్కొనలేని స్థితికి చేరుకుంటుంది. హెచ్.ఐ.వీ. ఉన్నతదశనే ఎయిడ్స్‌గా పిలుస్తారు.

**ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది?**

- విచ్చలవిడిగా లైంగిక చర్యల్లో పాల్గొనడం
- శుభ్రపరచని సిరంజ్, సూదులు తదితర సామాగ్రిని వాడటం
- హెచ్ ఐ వి సోకిన వ్యక్తి రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా
- గర్భస్థ శిశువులకు HIV/AIDS వ్యాధి సోకిన తల్లి నుంచి
- హెచ్ ఐ వి సోకిన వ్యక్తి వాడిన బ్లేడ్‌లు, సూదులను వాడటం ద్వారా

**ఎయిడ్స్ ఎలా వ్యాపించదు?**

- కరచాలనం చేయడం ద్వారా
- కలిసి భోజనం చేయడం ద్వారా
- ఈగలు, దోమల ద్వారా
- కలసి ప్రయాణం చేయడం ద్వారా
- శ్వాస కలవడం ద్వారా ఎయిడ్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు.

హెచ్ ఐ వి సోకిన తల్లిదండ్రులకు పుట్టబోయే పిల్లలకు హెచ్ ఐవీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఈ రోజుల్లో అటువంటి మందులు లభిస్తున్నాయి. ప్రభుత్వ నిర్వహించే పీసీసీటీసీ కేంద్రాల్లో ఉచితంగా పరీక్షల నిర్వహించి పిల్లలకు ఎయిడ్స్ రాకుండా మందులు ఇస్తారు.

**గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలు**

- గ్రామాల్లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, చదువుకున్న యువతీయువకులు ముందుకొచ్చి, ఈ జబ్బు పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలి.
- ఎయిడ్స్ కూడా మిగతా ప్రాణాంతక జబ్బుల్లో ఒకటని, దీనికి కూడా నివారణ ఉందనీ, జబ్బు రాకుండా జాగ్రత్తలు తీసుకొంటే, జబ్బు మన దరి దాపులకు కూడా రాదన్న విశ్వాసాన్ని వారికి కలుగజేయాలి.
- ఎవరిమీదైనా విచ్చలవిడిగా శృంగార కార్యకలాపాల్లో పాల్గొంటున్నారన్న అనుమానం వస్తే, వారిని గుర్తించి సమీపంలోని ఎయిడ్స్ నిర్ధారణ కేంద్రాలకు పంపి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొనేలా ప్రోత్సహించాలి.
- యువతీ యువకులు స్వచ్ఛందంగా హెచ్.ఐ.వి. ఉచిత కౌన్సిలింగ్ కేంద్రాలకు వెళ్లి సలహాలు తీసుకోవడం మంచిదన్న విషయాన్ని ప్రచారం చేయాలి.

**- కె. సాంబశివారెడ్డి**

Telugu Monthly Magazine: Sthanika Palana





## స్థానికపాలన మాసపత్రిక గత సంచికలు ఆన్‌లైన్ లభ్యం

స్థానిక పాలన మాసపత్రిక గత సంచికలు కోసం పలు విజ్ఞప్తులు అపార్డుకి అందుతున్న దృష్ట్యా, పత్రిక ప్రారంభ సంచిక 2009 ఫిబ్రవరి నుండీ తాజా సంచికల వరకూ పి.డి.ఎఫ్ ప్రతులను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచటమైనది. స్థానికపాలన గత సంచికలలోని వ్యాసాలను డౌన్‌లోడ్ చేసుకోవటానికి గాను అపార్డ్ వెబ్‌సైట్ www.apard.gov.in ను సందర్శించి వెబ్‌సైట్ పై కన్పించే స్థానికపాలన ఐకాన్ ను క్లిక్ చేసినట్లయితే సంవత్సరాల వారీగా గత సంచికలు వీక్షించవచ్చు. పాఠకులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

**- ఎడిటర్**

# వాటర్ షెడ్ మార్గదర్శకాలు ఇవే




**వాటర్‌షెడ్ అంటే నీటి పరివాహక ప్రాంతం. పడిన వర్షపు నీరు చిన్న చిన్న వాగులు, వంకలతో ఎత్తయిన ప్రాంతాల నుండి పల్లానికి ప్రవహిస్తూ ఒకే మార్గం ద్వారా బయటికి వెళ్లే ప్రాంతాన్ని అంతా కలిపి వాటర్‌షెడ్ ప్రాంతం అంటారు.**

వర్షం వచ్చినప్పుడు ఎత్తు ప్రదేశం నుండి వర్షపు నీరు వంకల ద్వారా చిన్న వాగుల ద్వారా ప్రవహించి ఒక చోట చేరుతుంది లేదా ఒకే మార్గం ద్వారా ప్రవహించి ఒకచోట చేరుతుంది లేదా ఒకే మార్గం ద్వారా ప్రవహించి బయటకు పోతుంది. నీరు ఎక్కడెక్కడి నుండి మొదలై ఒక కుంట/చెరువులోకి చేరుతుందో, ఆ ప్రాంతాన్నంతా కలిపి 'వాటర్ షెడ్ ప్రాంతం' అంటారు. వాటర్‌షెడ్ చాలా చిన్నగా (కొన్ని ఎకరాలు) ఉండవచ్చు. లేదా చాలా పెద్దగా (వేల ఎకరాలు) ఉండవచ్చు.

### వాటర్‌షెడ్ పథకం ఉద్దేశాలు

- పరివాహక ప్రాంతంలో ఎక్కడ పడిన వర్షపునీటిని అక్కడే ఇంకింపజేసి భూమిలో తేమ నిల్వశాతం పెంచి తద్వారా ఉత్పాదక శక్తిని పెంచటం.
- సహజ వనరులైన భూమి, నీరు, వృక్షసంపద సమర్థవంతంగా ఉపయోగించుకొని దాని వలన క్షామ ప్రతికూల ప్రభావాన్ని తగ్గించటం, తదుపరి పర్యావరణ క్షీణతను అదుపు చేయటం.
- నీటి పరివాహక ప్రాంతంపైన ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆధారపడిన గ్రామ ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరచటం.
- గ్రామంలో పర్యావరణ సమతుల్యత పునస్థాపనను ప్రోత్సహించటం.
- భూమి లేని నిరుపేదలకు సుస్థిరమైన జీవనోపాధులు కల్పించటం.
- వినియోగదారుల బృందం నీటి పరివాహక ప్రాంతంలో కల్పించబడిన





Sthanika_BW_Dec11.indd 12 29/11/11 12:50 PM

ఆస్తులను పోషించటం, తదుపరి అభివృద్ధి చేయటం, వాటిని సమర్థవంతంగా వినియోగించే బాధ్యతను స్వీకరించటం.

- పొదుపు చేయటం, ఇతర ఆదాయం పెంచే పనులు చేపట్టేందుకు సమాజాన్ని అనేక స్వయం సహాయక బృందాలుగా సంఘటితపరచి, ఆర్థిక వనరులను స్వయం పోషణకు అనుగుణంగా అభివృద్ధి చేయటం.
- స్త్రీల ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మెరుగుపరచటంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.
- భూ, జల వనరులను అభివృద్ధి పరచటం వల్ల ఒనగూడిన లాభాలను, అందుమూలంగా వచ్చిన ఉత్పత్తిని సమానంగా పంపిణీ చేయటం.
- ఆదాయం పెంచే అవకాశాలను పెంపొందించి మానవ వనరుల అభివృద్ధికై వాటిని ఉపయోగించటం.
- వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయ యోగ్యం గాని భూములలోని వంకలు వాగుల నివారణ, అభివృద్ధి కోసం తయారు చేసిన ప్రణాళికలో పొందుపరచిన వివిధ పనులకు లబ్ధిదారులు తమ వంతు విరాళాలను ఇచ్చి, చురుగ్గా పాల్గొని వాటిని పూర్తి చేయటం.



- ప్రజలను చైతన్యపరచి వాటర్‌షెడ్ పథకంలో భాగస్వాములను చేసేందుకు సామర్థ్య పెంపుదల కోసం శిక్షణలను, సందర్శనలను ఏర్పాటు చేయటం.
- స్థానిక, సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సాహం.
- వ్యవసాయం, పశుపోషణలలో వినూత్న పద్ధతుల ద్వారా ఉత్పాదకత పెంపుదల కోసం చిన్న, సన్నకారు రైతులను ఎంపిక చేసి, వారితో ప్రణాళికలను తయారు చేయించి, రుణం మంజూరు చేయటం.

## సమీకృత వాటర్‌షెడ్ నిర్వహణా కార్యక్రమం (ఐ.డబ్లు.ఎం.పి)

దేశ భౌగోళిక విస్తీర్ణమైన 32.9 కోట్ల హెక్టార్లలో 14.6 కోట్ల హెక్టార్లు క్షీణతకు గురయ్యింది. 8.5 కోట్ల హెక్టార్లు భూమి వర్షాధారం కింద సాగులో ఉంది. వ్యక్తిగత పట్టా ఉన్నదే కాకుండా, పంచాయితీరాజ్, రెవెన్యూ అటవీశాఖల కింద ఉన్న క్షీణతకు గురయిన భూమి కూడా ఇందులో ఉన్నది.

నికర సాగు విస్తీర్ణమైన 14.2 కోట్ల హెక్టార్ల భూమిలో 8.5 కోట్ల హెక్టార్లు ఉన్న వర్షాధార ప్రాంతాలు గతంలో విస్మరింపబడ్డాయి. ఈ ప్రాంతాలలో ఉత్పాదకత, ఆదాయ అవకాశాలు ఎన్నో దాగి ఉన్నాయి.

వర్షాధార ప్రాంతాలను తరచి చూస్తే ఒక విషాద దృశ్యం ఆవిష్కృతం అవుతుంది. పేదరికం, నీటి కొరత, భూగర్భజల మట్టాలు వేగంగా అంతరించి పోవటం; గాలిద్వారా, నీటి ద్వారా నేల కోత జరుగుతూ భూమి క్షీణతకు గురికావటం, వర్షాపాతాన్ని చాలా తక్కువ సామర్థ్యంలో వినియోగించుకోవటం, అధిక జనాభా వత్తిడి, పశుగ్రాస కొరత తీవ్రంగా ఉండటం, పశుజీవాల ఉత్పాదకత చాలా తక్కువగా ఉండటం, నీటి వినియోగ సామర్థ్యంలో అవసరమైనంత పెట్టుబడులు పెట్టకపోవడం, ఆధారపడదగిన లాభసాటి అయిన మార్కెట్ అవకాశాలు లేకపోవడం, మౌలిక సదుపాయాలు తగినంతగా లేకపోవడం వంటివి మన ముందున్న ముఖ్యమైన సమస్యలు.

వీటిని పరిష్కరించే విధంగా కార్యక్రమాన్ని మరింత ప్రజల భాగస్వామ్యంతో మరింత సుస్థిరంగా, మరింత సమానత్వ ప్రాతిపదికన అమలు చేసే ఉద్దేశ్యంతో గతంలో చేసిన దానికంటే భిన్నంగా శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఐ.డబ్ల్యు.యం.పిని చేపట్టడానికి కావలసిన మార్గదర్శకాలను 2008 సంవత్సరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసింది. ఈ ఐ.డబ్ల్యు.యం.పి ద్వారా సహజ వనరుల యాజమాన్యాన్ని పరిరక్షించడం, పునరుద్ధరీకరణ, భూమి ఉత్పాదకతను సంరక్షించడం, భూమి లేని నిరుపేదలకు చేపల పెంపకం, పాడి పరిశ్రమ, పాల ఉత్పత్తుల వంటి వాటి ద్వారా ఉపాధి కల్పించి సుస్థిర జీవనోపాధులను కల్పించడం.

*ఐ.డబ్ల్యు.యం.పి. లోని కీలక అంశాలు*

**1. రాష్ట్రాలకు అధికారాల వికేంద్రీకరణ :** ఈ మార్గదర్శక సూత్రాలలో పేర్కొన్న విస్తీర్ణం, సూచికలకు లోబడి వాటర్‌షెడ్ పథకాలను అమలు చేసే అధికారాలు, అమలును పర్యవేక్షించే అధికారాలు ఇప్పుడు రాష్ట్రాలకు ఉంటాయి.

**2. ప్రత్యేక సంస్థలు :** వాటర్ షెడ్ కార్యక్రమాల యాజమాన్యానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పలు రంగాల నిపుణుల బృందంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ సంస్థలు ఉంటాయి.

**3. ప్రత్యేక సంస్థలకు ఆర్థిక సహాయం :** వాటర్‌షెడ్ పథకాల యాజమాన్యంలో 'ప్రొఫెషనలిజం' ఉండేలా చూసేందుకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలోని సంస్థలను బలోపేతం చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందజేస్తారు.

**4. కార్యక్రమాల కాల వ్యవధి :** ఈ విధానంలో వాటర్‌షెడ్ పథకాల పరిధి విస్తరించడమే కాకుండా దీని నుంచి మరెన్నో ఆశిస్తున్నందువల్ల ప్రాజెక్టు కాలవ్యవధిని 4 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల వరకు పెంచారు. తయారీ దశ, పనులదశ, కన్సాలిడేషన్ దశ అనే మూడు విభిన్న దశలలో పనులు చేపడతారు.

**5. జీవనోపాధుల దృక్పథం :** సంరక్షణ చర్యలతోపాటు ఉత్పాదకత పెంపుదల, జీవనోపాధులకు ప్రాధాన్యమిస్తారు. వనరుల సంరక్షణ, పునరుద్ధరణ జరిగేలా చూస్తూ స్థానిక జీవనోపాధులను ప్రోత్సహించే వ్యవసాయ, అనుబంధ పనులను పెంపొందించేలా వనరుల అభివృద్ధి వినియోగానికి ప్రణాళికలు చేస్తారు. పశుపాలన, చేపల పెంపకాలను కీలక అంశాలుగా ఒక పద్ధతి ప్రకారం సమగ్రపరచి పాడిపరిశ్రమ, పాల ఉత్పత్తుల మార్కెటింగ్‌ని



Sthanika_BW_Dec11.indd 13 29/11/11 12:50 PM

కూడా ఈ కొత్త విధానం ప్రోత్సహిస్తుంది. వర్షాధార ప్రాంతాలలో ప్రజలకు పశు వనరులు ప్రధాన ఆదాయ మార్గాలు అవుతాయి. వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాలతో సమన్వయం చేసినపుడు సమగ్ర పశుపాలన పనులు వర్షాధార ప్రాంత ప్రజలకు మెరుగైన, సుస్థిర జీవనోపాధులను కల్పించడానికి ఇవి దోహదం చేస్తాయి.

**6. క్లస్టర్ విధానం :** కొత్త విధానంలో మైక్రో వాటర్‌షెడ్ల క్లస్టర్లతో కూడిన 1000-5000 హెక్టార్ల (జియో హైడ్రోలాజికల్) యూనిట్లను చేపడతారు.

**7. శాస్త్రీయ ప్రణాళికలు :** ప్రణాళికల తయారీ, పర్యవేక్షణ, కార్యక్రమాన్ని అంచనా వేయటంలో సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని, రిమోట్ సెన్సింగ్ ఇన్‌పుట్స్‌నీ వాడుకోవటానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసి ఉంటుంది.

**8. సామర్థ్యం పెంపుదల :** వాటర్‌షెడ్ కార్యక్రమం అమలుతో సంబంధం ఉన్న పాత్రదారులు, సిబ్బందికి యుద్ధ ప్రాతిపదికన శిక్షణ, సామర్థ్యం పెంపుదల చేపడతారు. దీనికి ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసి పూర్తి సమర్థతతో, వృత్తిపరమైన నైపుణ్యంతో అమలు చేస్తారు.

**9. పలు అంచెల విధానం :** వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాలను అమలు చేయటంలో ఎత్తు నుంచి పల్లానికి (రిడ్జ్ టు వ్యాలీ) పలు అంచెల వరుస క్రమ విధానాన్ని అనుసరించాలి. అన్నింటికంటే ఎత్తులోఉండే ప్రాంతాలు లేదా అడవుల నుంచి నీటి వనరులు ఆరంభమౌతాయి. అట్టి ప్రాంతాన్ని గుర్తించిన తరువాత ముందుగా సాధ్యమైన చోట ఎగువ పరీవాహక ప్రాంతాలలో అడవులు, కొండ ప్రాంతాన్ని పరిశీలించాలి. పర్యావరణం, అటవీ మంత్రిత్వశాఖ, లేదా రాష్ట్ర అటవీ కార్యక్రమాలు, లేదా ఇతర వనరుల మద్దతుతో ఈ ప్రాంతంలో అవసరమైన పనులన్నీ చేపట్టడంతో వాటర్‌షెడ్లో అత్యంత క్లిష్టమైన భాగం పూర్తవుతుంది. అడవులు క్షీణతకు, కోతకు గురికాకుండా ఉండటానికి అటవీశాఖ చెక్ డ్యాములు, సమతల (కాంటూరు) కట్టలు వంటి నిర్మాణాలను నిర్వహిస్తోంది. ఇవి వాస్తవంగా తిరిగి కింది ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తాయి. కాబట్టి ప్రధానంగా కొండలు, గుట్టలు, అడవులు ఉండే ఎగువ ప్రాంతంలో పనులను అమలు చేసే బాధ్యత ప్రధానంగా అటవీ శాఖలోనూ, సంయుక్త అటవీ యాజమాన్య సంఘాల (జె.ఎఫ్.ఎం. కమీటీల)లోనూ ఉంటుంది.

రెండవ అంచె మధ్య అంచె. ఇందులో వ్యవసాయ భూములకు ఎగువన ఉండి, భూములు వాలుగా ఉంటాయి. ఈ మధ్య వాలు ప్రాంతాలలో ట్రీట్‌మెంట్, పంటల విధానం, ఉద్యానవనాలు, వ్యవసాయ వనాలు వంటి వాటన్నింటికీ గల అవకాశాలను పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారాలకు వాటర్‌షెడ్ యాజమాన్యం పూనుకుంటుంది.

మూడవ అంచె అయిన మైదాన, సమతల ప్రాంతాలలో ఎక్కువగా రైతులు పనిచేస్తూ ఉంటారు. ఈ భాగంలో శ్రమ ప్రధానమైన పనులను పెద్ద ఎత్తున చేపడతారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్), వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి (బి.ఆర్.జి.ఎఫ్) వంటి ఉపాధి కల్పన కార్యక్రమాలతో వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రక్రియలను సమన్వయ పరుస్తారు.

**10. దేశంలోని అన్ని వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాలు:** ప్రణాళిక తయారీ, డిజైన్, యాజమాన్యం, అమలుకు ఈ మార్గదర్శక సూత్రాలు, దీంట్లో మార్పులు, చేర్పులకు ఉన్న అవకాశాలు ఒక సాధికార చట్రాన్ని అందిస్తాయి.

ఈ ఉమ్మడి మార్గదర్శక సూత్రాలకనుగుణంగా కొత్త వాటర్‌షెడ్ పథకాల అమలు ఏప్రిల్ 1, 2008 నుంచి మొదలైయింది.

**మైక్రో వాటర్‌షెడ్ పథకానికి వివిధ పద్దుల క్రింద బడ్జెట్ కేటాయింపు**

| క్రమ సం. | బడ్జెట్ పద్దు | బడ్జెట్‌లో శాతం | బడ్జెట్‌లో మొత్తం (లక్షలు) |
|---|---|---|---|
| 1 | పరిపాలన ఖర్చు | 10 | 6.00 |
| 2 | పర్యవేక్షణ | 1 | 0.60 |
| 3 | మూల్యాంకనం | 1 | 0.60 |
| | **తయారీ దశ** | | |
| 4 | ఎంట్రీ పాయింట్ కార్యక్రమం | 4 | 2.40 |
| 5 | వ్యవస్థాగత నిర్మాణం, సామర్థ్యం పెంపుదల | 5 | 3.00 |
| 6 | వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్) | 1 | 0.60 |
| | **వాటర్‌షెడ్ పనుల దశ** | | |
| 7 | భూసార పరిరక్షణ, వర్షపునీటి సంరక్షణ చెట్ల పెంపకం మొదలగు వాటర్‌షెడ్ పనులు | 50 | 30.00 |
| 8 | ఆస్తులు లేని వ్యక్తులకు జీవనోపాధి కార్యక్రమాలు | 10 | 6.00 |
| 9 | ఉత్పత్తి వ్యవస్థలు, చిన్న వ్యాపారాలు | 13 | 7.80 |
| 10 | కన్సాలిడేషన్ దశ | 5 | 3.00 |
| | **మొత్తం** | **100** | **60.00** |

## వాటర్‌షెడ్ అమలు దశలు

వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాల ప్రధాన కార్యక్రమాలు ఎ) తయారీ, బి) పనుల గుర్తింపు, సి) కన్సాలిడేషన్, ఉపసంహరణ దశలలో ఉంటాయి.


**తయారీ దశ :** ఈ దశ ఉద్దేశ్యం భాగస్వామ్య విధానాన్ని అవలంబించడానికి అనువైన విధానాలను రూపొందించడం, స్థానిక సంస్థల (డబ్ల్యు.సి, ఎస్.హెచ్.జి., యుజి) సాధికారీకరణ. ఈ దశలో టెక్నికల్ అసిస్టెంట్ల, బృందం ఫెసిలిటేటింగ్ పాత్ర పోషిస్తుంది.

ఈ దశలోని ప్రధాన కార్యక్రమాలు

* వాటర్‌షెడ్ అభివృద్ధి బృందం (డబ్ల్యు.డి.టి) పట్ల నమ్మకం కలిగించటానికి, గ్రామ ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవటానికి 'ఎంట్రీ పాయింట్' కార్యక్రమాలను చేపట్టడం, ఎంట్రీ పాయింట్ కార్యక్రమాలుగా మిగిలిన వాటితో పాటు ఈ క్రింది పనులను చేపట్టవచ్చు.
* స్థానిక ప్రజల అత్యవసర అవసరాల ఆధారంగా చేపట్టే పనులు ఉదాహరణకు ఉమ్మడి ప్రకృతి వనరుల పునరుద్ధరణ, త్రాగునీరు, స్థానిక ఇంధన అవకాశాలను అభివృద్ధి పరచటం, భూగర్భ జల వనరులను పెంపొందించటం మొదలైనవి.
* అంతకుముందు పెట్టిన ప్రభుత్వ నిధులు, సాంప్రదాయ నీటి నిల్వ నిర్మాణాల నుంచి సుస్థిర ప్రయోజనాలు పొందటానికి ప్రస్తుతం ఉన్న ఉమ్మడి వనరులు, నిర్మాణాల (ఉదాహరణకు గ్రామ చెరువులు) మరమ్మత్తులు, పునరుద్ధరణ, మెరుగుపరచడం వంటి పనులు చేపట్టవచ్చు.
* ప్రస్తుత వ్యవసాయ విధానాలలో ఉత్పాదకత పెంపుదల కార్యక్రమాలు కూడా ప్రజల సమీకరణకు, మంచి సంబంధాలు నెలకొల్పటానికి దోహదపడతాయి.


Sthanika_BW_Dec11.indd 14 29/11/11 12:50 PM

## సంస్థాగత ఏర్పాట్లు




- వాటర్‌షెడ్ అభివృద్ధి బృందం (డబ్ల్యు.డి.టి) పట్ల నమ్మకం కలిగించటానికి, గ్రామ ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరుచుకోవటానికి 'ఎంట్రీపాయింట్' కార్యక్రమాలను చేపట్టడం, ఎంట్రీ పాయింట్ కార్యక్రమాలుగా మిగిలిన వాటితో పాటు ఈ క్రింది పనులను చేపట్టవచ్చు.
- అనువైన పరిస్థితులు కల్పించడం, అవగాహన/ చైతన్యం కల్పించటం, పెద్ద ఎత్తున ఐ.ఇ.సి కార్యక్రమాలు చేపట్టడం, ప్రజలు పాల్గొనేలా భాగస్వామ్య కార్యక్రమాలు చేపట్టాలి.
- వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్) తయారీకి అవసరమైన బేస్‌లైన్ సర్వేలు, స్థల ఎంపిక, లబ్ధిదారుల ఎంపిక, మహిళల పరిస్థితి, ప్రాధమ్యాలను పూర్తిగా ప్రతిబింబించేలా స్త్రీ, పురుషులకు సంబంధించిన గణాంకాలను నేరుగా సేకరించడానికి అన్ని ప్రయత్నాలు చెయ్యాలి.
- భూగర్భ జలాలను పునరుద్ధరించటానికి, నీటిని నిల్వ చేయటానికి, భూగర్భ జలాలను సుస్థిరంగా వినియోగించుకోవటానికి అవకాశాలు గల ప్రాంతాలను గుర్తించటానికి వాటర్‌షెడ్ ప్రాంతంలో భూ-నీటి వనరుల సర్వే.
- సాంకేతిక మద్దతు సంస్థల నెట్‌వర్క్‌ని నిర్మించడం.
- డి.పి.ఆర్ తయారు చేయడం, దీంట్లో చేపట్టవలసిన పనుల ఎంపిక, స్థల ఎంపిక, లబ్ధిదారుల ఎంపిక, అన్ని పనుల డిజైన్, ఖర్చు అంచనాలు తయారు చేయడం ఉంటాయి. మహిళలు, దళితులు, ఆదివాసీలు, భూమిలేని వారి భావనలు, ప్రయోజనాలు డి.పి.ఆర్.లో తగినంతగా ప్రతిబింబించేలా చూడాలి.
- సమానత, సుస్థిరత సూత్రాల ఆధారంగా భాగస్వామ్య పద్ధతిలో వినియోగదారుల బృంద సభ్యులు వనరుల (ఉపరితల జలాలు, భూగర్భ జలాలు, ఉమ్మడి/ అటవీ భూముల ఫలసాయం) వినియోగానికి సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవటం.
- ప్రగతి, ప్రక్రియల భాగస్వామ్య పర్యవేక్షణ
- ***డి.పి.ఆర్. తయారీ :*** జిల్లా స్థాయిలో డి.పి.ఆర్ తయారీ చాలా కీలక ప్రక్రియ. గుర్తించిన ప్రాజెక్టు ప్రాంతానికి సంబంధించిన డబ్ల్యు.డి.టి.



Sthanika_BW_Dec11.indd 15 29/11/11 12:50 PM



దీనిని ఫెసిలిటేట్ చెయ్యాలి. వనరుల పటం, గ్రామ నక్షా రూపాలలో సాంకేతిక సహాయాన్ని స్థానికంగా అందుబాటులో ఉంచాలి. ప్రారంభ దశలోనే డి.పి.ఆర్.కి సంబంధించిన మొత్తం గణాంకాలను పద్ధతి ప్రకారం సేకరించాలి.

### వాటర్ షెడ్ పనుల దశ

**డి.పి.ఆర్.ని అమలు చేసే ఈ దశలోని కొన్ని ముఖ్యమైన పనులు**

- *ఎత్తు ప్రాంతాలలో చేపట్టే పనులు :* పరీవాహక ప్రాంత ఆరోగ్యాన్ని పునరుద్ధరించే / తిరిగి సమకూర్చే అన్ని పనులు ఉపరితలంపై ప్రవహించి పోయే వాన నీటి మొత్తాన్ని వేగాన్ని తగ్గించటం, అటవీ, ఉమ్మడి భూములలో పచ్చదనాన్ని పునరుద్ధరించటం, చెట్లు నాటడం, స్టాగర్డ్ కందకాలు, కాంటూరు, గ్రేడెడ్ గట్లు, బెంచ్ టెర్రేసింగ్ వంటివి ఇందులో ఉంటాయి.
- మట్టికట్టలు, బ్రష్ ఉడ్ కట్టలు, గల్లీ ప్లగ్గులు, రాతి కట్టలు, గాబియన్లు, భూగర్భ ఆనకట్టలు వంటి వృక్ష, ఇంజనీరింగ్ నిర్మాణాలతో కూడుకున్న వాగులలో చేపట్టే పనులు.
- తక్కువ ఖర్చుతో ఫారం పాండు గుంతలు, వాలా గట్లు, చెక్ డ్యాములు, ఊటకుంటలు, బావులు/బోరుబావుల ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, ఇతర చర్యలు వంటి వాటి ద్వారా నీటి నిల్వ నిర్మాణాలను అభివృద్ధి పరచటం.
- పశుగ్రాసం, వంట చెరకు, కలప, ఉద్యానవన రకాలతో నర్సరీ పెంచటం, సాధ్యమైనంతవరకు స్థానిక రకాలకు ప్రాధాన్యతనివ్వాలి.
- ఎక్కడి మట్టిని, నీటిని అక్కడే సంరక్షించటం, చెట్లతో బలోపేతం చేసిన క్షేత్ర గట్లు, కాంటూర్, గ్రేడెడ్ గట్లు వంటి వర్షపు నీటి యాజమాన్య పనులు, కొండప్రాంతాలలో బెంచ్ టెర్రేసింగ్ వంటి భూమి అభివృద్ధి పనులు.
- కొత్తపంటలు/ రకాలు, నీటిని పొదుపు చేసే బిందు సేద్యం వంటి పద్ధతులు, సృజనాత్మక యాజమాన్య పద్ధతులు వంటి వాటికి పంటల ప్రదర్శనలు, సాధ్యమైనంతవరకు స్థానిక జన్యువనరుల ఆధారిత రకాలను ప్రోత్సహించాలి.
- పశుగ్రాస అభివృద్ధి, పట్టు పరిశ్రమ, తేనెటీగల పెంపకం, పెరటిలో కోళ్ళ పెంపకం, సన్నజీవాలు, ఇతర పశువులు, ఇతర సూక్ష్మ వ్యాపారాలు.
- పశు సంపదకు వైద్య సేవలు, పశు సంపదను పెంపొందించటానికి ఇతర చర్యలు.
- గ్రామ చెరువులు/ కుంటలు, ఫారం పాండ్స్ వంటి వాటిల్లో చేపల పెంపకం
- ఇంధన సంరక్షణ చర్యలు, జీవ ఇంధన చెట్లు నాటడం, సాంప్రదాయేతర ఇందన పొదుపు పరికరాలు వంటి వాటిని వ్యాపింపచేయటం, ప్రోత్సహించటం

### కన్సాలిడేషన్, ఉప సంహరణ దశ

**రెండవ దశలో రూపొందించిన ఆర్థిక ప్రణాళికలను, బలోపేతం చేసిన వనరులను పునాదిగా చేసుకొని ఈ దశలో ప్రకృతి వనరుల ఆధారిత, సుస్థిర జీవనోపాదులను సృష్టించాలి. ఉత్పాదకత స్థాయిని పెంపొందించుకోవాలి. ఈ దశలోని ముఖ్యమైన పనులు.**

- వివిధ పనులను పూర్తి చేయటం
- చేపట్టిన ప్రతి పనికి సంబంధించి ప్రస్తుత పరిస్థితి వివరిస్తూ ప్రాజెక్టు పూర్తి చేసి నివేదికను తయారు చేయడం.
- భవిష్యత్తు వినియోగం కోసం విజయవంతమైన అనుభవాలతో పాటు నేర్చుకున్న పాఠాలను నమోదు చేయటం.
- ప్రాజెక్టు తరువాతి కాలంలో కొత్త ఎజెండా అంశాలను ముందుకు తీసుకెళ్ళటానికి ప్రజా ఆధారిత సంఘాల సామర్థ్యం పెంపుదలను చేపట్టడం.
- (అభివృద్ధి పరచిన) ప్రకృతి వనరుల సుస్థిర యాజమాన్యం.
- ప్రాజెక్టు క్రింద చేపట్టిన వివిధ పనుల సుస్థిరతను అభివృద్ధి పరచటం.
- ఉమ్మడి ఆస్తులు / వనరులపై (సి.పి.ఆర్) ఫలసాయపు హక్కుల ను కేటాయించటం.
- సి.పి.ఆర్.ల నుంచి వినియోగపు రుసుమును వసూలు చేయటం.
- సి.పి.ఆర్.ల సంరక్షణ మరమ్మత్తు నిర్వహణ.
- అభివృద్ధి పరచిన ప్రకృతి వనరుల సుస్థిర వినియోగం.
- పై అంశాలలో (పాలనా సంస్థగా) గ్రామ పంచాయితీ/ సంబంధిత సంస్థలను భాగస్వాములను చేయటం

**వ్యవసాయ ఉత్పత్తి విధానాలు / వ్యవసాయేతర జీవనోపాధులలో విజయవంతమైన అనుభవాలను పెద్ద ఎత్తున చేపట్టడం**

- పై అంశాలకు సంబంధించి విజయవంతమైన అనుభవాలను ప్రాజెక్టు రివాల్వింగ్‌నిధి ద్వారా, బయటి సంస్థల రుణ, సాంకేతిక మద్దతు ద్వారా పెద్ద ఎత్తున చేపట్టడం.
- వ్యవసాయ ప్రాసెసింగ్, ఉత్పత్తులకు మార్కెటింగ్ ఏర్పాట్లు, ఇదే విధంగా వ్యవసాయేతర, అసంఘటిత రంగ వ్యాపారాలను ప్రోత్సహించటం.
- పురుగు మందులు లేని పురుగుల యాజమాన్యం, వ్యవసాయ సాగు ఖర్చు తగ్గించుటోటానికి, సేంద్రియ ఉత్పాదకాలు, విత్తన క్షేత్రాలు, లాభసాటి ధర లభించేలా దూరపు మార్కెట్లతో అనుసంధానానికి రైతులను ప్రోత్సహించాలి.

**ప్రాజెక్టు యాజమాన్య సంబంధిత అంశాలు**

- కన్సాలిడేషన్ దశలో భాగస్వామ్య ప్రణాళిక తయారీ, అమలు, పర్యవేక్షణ కార్యక్రమాలను కొనసాగించటం.
- ఆశించిన ఫలితాల ఆధారంగా ప్రాజెక్టు ముగిసిన తరువాత మూల్యాంకనాన్ని చేపట్టడం.

*(ఈ వ్యాసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలననుసరించి రూపొందించబడింది)*



Sthanika_BW_Dec11.indd 16 29/11/11 12:50 PM

# కల్తీని గుర్తించడం ఎలా?

**మధ్యప్రదేశ్ 'కేసరిపప్పు' ఉత్పత్తి బాగా పెరగడంతో దానిని సెనగపప్పు, కందిపప్పులలో మిశ్రమం చేసి ఆంధ్రా, కర్ణాటక, తమిళనాడులకు ఎగుమతి చెయ్యడం ప్రారంభించారు. ఈ కల్తీ కారణంగా కాళ్లకు సంబంధించిన పక్షవాతం వస్తున్న విషయం గుర్తించారు.**

వనస్పతి తయారీలో జంతువుల కొవ్వు కల్తీ చేస్తున్నట్లు పెద్ద ప్రచారం మొదలయింది. అయితే ఇది వదంతి మాత్రమే అని తేల్చిచెప్పారు. వినియోగదారులను ఆకర్షించేందుకు వ్యాపారస్తులు కాయగూరలు, పప్పుదినుసులు, పానీయాలు ఇతర తీపి పదార్థాలలో హానికల్గించే రంగులు కలుపుతున్నారని ఆరోపణలు కూడా వున్నాయి.

కల్తీ సారాయి తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్న సంగతి తరుచూ దినపత్రికలలో దర్శనం అవుతోంది. ఫలితంగా ప్రజలు అయోమయస్థితిలో పడుతున్నారు. అసలు సరుకు - కల్తీ సరుకుల మధ్య తేడా తెలియక ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ కల్తీభూతం సమాజానికి పెద్ద సవాల్‌గా తయారయింది.

### రంగుల కల్తీ

ఆహార పదార్థాలు అందమైన ప్యాకింగ్‌లో ఉంచితే వినియోగదారులను సులువుగా ఆకర్షిస్తాయి. ఐస్‌క్రీమ్‌లు, మిఠాయిలు, పాన్ మసాలా ఒకటేమిటి నోట్లో వేసుకునేది ఏదైనా సరే! ఆకర్షణ తొలి అంశం. రుచి తరువాత మాట.

ఆహార పదార్థాలకు రంగులు వేసి అమ్మడం వల్ల వ్యాపారస్తుడికి లాభం రావచ్చు కాని వినియోగదారుల ఆరోగ్యం దారుణంగా దెబ్బతింటుంది. కొన్ని రకాల రంగులు క్యాన్సర్ కారకాలు అవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

తేయాకు, మద్యం, జ్వరాలు, పాన్‌మసాలా వంటి పదార్థాలలో రకరకాల రంగులు కలుపుతారు. వీటిలో ఎక్కువ రంగులు ప్రమాదకరం. పైగా కొంత మంది వాడిపారేసిన తేయాకుకు రంగువేసి తాజా తేయాకుగా కూడా అమ్ముతారట.

ఐస్‌క్రీమ్‌లు, పళ్లరసాలు తదితర పదార్థాలతో పాటు అపాయకరమైన రంగులు కొనుగోలు చేసి వాడకందార్లు ఆరగిస్తున్నారు. సర్వసామాన్యంగా ఉపయోగించే రంగుల ప్రభావం కాలేయం, పేగులు, జఠర గ్రంథి, మూత్రకోశం మొదలైన అవయవాలపై ఉంటుంది.

ఆహార పదార్థాలకు రంగులు వేసే విధానాన్ని నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రంగుల కారణంగా మనిషి ఆరోగ్యం దెబ్బతినడం జరుగుతోంది.

### కల్తీని గుర్తించటం ఎలా?

- ఆహార పదార్థాలలో కల్తీని చిన్న చిన్న పరీక్షలు చేసి కనుగొనవచ్చు దీనివల్ల కల్తీ బారిన పడకుండా ఎవరికి వారే జాగ్రత్త పడవచ్చు.
- పాలు చిక్కగా కన్పించేందుకు అందులో పిండి కలిపి కల్తీ చేస్తారు. ఒక చిన్న గ్లాసులో పాలు తీసుకుని రెండు అయోడిన్ చుక్కలు వేస్తే పిండి కలిపిన పాలు నీలంగా మారుతాయి. మంచిపాలు కాఫీ రంగుకి వస్తాయి.
- టీ పొడిపై తెల్లటి బ్లాటింగా కాగితాన్ని తేమ చేసి ఉంచాలి. కల్తీ టీ పొడి అయితే ఈ కాగితంపై పసుపు, ఎరుపు, నారింజ రంగు మచ్చలు ఏర్పడుతాయి. మంచి టీ పొడి అయితే మచ్చలు ఏర్పడవు
- కాఫీ పొడిలో చింతపిక్కల పొడి కల్తీ చేస్తూ ఉంటారు. తేమ బ్లాటింగ్ కాగితాన్ని కొద్ది కాఫీ పొడి పై పరచి దానిమీద కొన్ని చుక్కల పొటాషియం హైడ్రోక్లోరైడ్‌ను వేస్తే దాని చుట్టూ గోధుమ రంగు ఏర్పడుతుంది. కల్తీ కాని కాఫీ పొడికి ఇలా ఏర్పడదు.
- వంట నూనెల్లో ప్రాణాపాయం కల్గించే ఆర్గిమోన్ నూనె వంట నూనెలను కలుపుతారు. నూనెపై కొన్ని చుక్కల హైడ్రోక్లోరిక్లామం వేసి బాగా కలపాలి. తరువాత ఫెర్రిక్ ఆమ్లం కలిపితే లేత ఎరుపు రంగు వస్తే అది కల్తీ నూనె అని గ్రహించాలి.

### మరికొన్ని పదార్థాలు

- కారం, ధనియాల పొడులలో రంపపు పొట్టు, మెత్తటి తౌడు కల్తీ చేస్తూ ఉంటారు. వీటిని కొద్ది నీటిలో వేస్తే తౌడు, రంపపు పొట్టు నీటిలో పైకి లేస్తాయి.
- మిరప పొడిలో ఇసుక ధూళి, ఇటుకలపొడి కల్తీగా కలుపుతారు. క్లోరోఫామ్‌ను మిరపపొడికి కలిపితే కల్తీ పదార్థాలు అడుగునకు చేరతాయి.
- గోధుమ పిండిలో చాక్‌పొడిని కల్తీ చేస్తూ ఉంటారు. గోధుమ పిండిపై గాఢ హైడ్రోక్లోరిక్లామం వేస్తే కల్తీ ఉంటే బుస బుస పొంగువస్తుంది.
- కంది పప్పులో కేసరిపప్పు కలుపుతారు. ఇటువంటి కందిపప్పుకు సజలహైడ్రోక్లోరికామ్లం కలిపి వేడిచేస్తే ఎరుపు రంగు వస్తుంది.
- కంది పప్పుకు మిఠాయి రంగు వేస్తే దీనికి గాఢహైడ్రోక్లోరిక్లామం కలిపితే ఊదారంగు వస్తుంది. నీరు కలిపినా ఊదారంగు మారదు.
- కారం, మసాలా పొడులలో కూడా కృత్రిమ రంగులు కలుపుతారు. కొద్దిగా పొడిని తీసుకుని ఈథర్‌లో కడిగి సల్ఫ్యూరిక్లామం వేస్తే ఎరుపు రంగు వస్తుంది. ఇదే కల్తీకి నిదర్శనం. నీరు కలిపినా ఎరుపు రంగు మారకపోతే కృత్రిమ రంగు గాఢత ఎక్కువగా ఉందని తెలుసుకోవాలి.
- ధనియాల పొడిలో గుర్రపులద్దె, పేడ కల్తీగా కలుపుతారు. నీటిలో ధనియాల పొడివేస్తే గుర్రపులద్దె, పేడ పైకి తేలుతాయి.
- మిరియాలలో బొప్పాయి గింజలు కల్తీగా కలుపుతారు. ఇందులో నీరుపోస్తే మిరియాలు కిందకి, బొప్పాయి గింజలు పైకి నీటిలో వేరుపడతాయి.

*- సి.వి.సర్వేశ్వర శర్మ*



Sthanika_BW_Dec11.indd 28 29/11/11 12:50 PM



# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులతో అభివృద్ధి పథంలో గంగాధర గ్రామం

**కరీంనగర్ జిల్లాకు 25 కి.మీ దూరంలో జగిత్యాల మార్గంలో గంగాధర గ్రామం ఉంది. గంగాధర గ్రామంలో మొత్తం జనాభా 3328 ఉంది.**

మండల పరిషత్ కార్యాలయానికి పి. డబ్ల్యు డి. మార్గంలో నిరుపయోగమైన ప్రభుత్వభూమి ఉంది. ఈ భూమి వివాదాస్పదంగా మారి, పలు సమస్యలు ఏర్పడ్డాయి. ఈ సమస్యల పరిష్కారానికి 2005 - 2006 సంవత్సరంలో మాజీ అధ్యక్షులు పడితపల్లి కిషన్ ప్రజల భాగస్వామ్యంతో, అప్పటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్. వినోద్‌తో కలిసి ప్రభుత్వ భూమిని ప్రజోపయోగానికి, శ్రేయస్సుకి చక్కటి ప్రణాళికకు రూపకల్పన చేసి సామూహిక దుకాణాల సముదాయాలను (3 బ్లాకులు) ఏర్పాటు చేశారు.

ఈ సామూహిక దుకాణాల సముదాయాల ద్వారా 21 మందికి జీవనోపాధి కల్పించి, వారి అభివృద్ధికి కృషి చేశారు. మండల ప్రజా పరిషత్‌కు ప్రతినెల రూ. 15,050/- ఆదాయం జమచేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పతున్నారు. వివాదాస్పద ప్రభుత్వ భూమిని 23 గ్రామాల ప్రజలకు ఉపయోగకర మైనదిగా చేశారు.

ఈ భూమికి అనుబంధంగా సబ్ రిజిష్టర్ కార్యాలయం, ఎం.ఆర్.ఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రి, ఐ.కె.పి, మరియు డి.ఆర్.ఏ మండల సమాఖ్య కార్యాలయం, శనివారము అంగడి (సంత) ఉండడంతో దుకాణాల సముదాయంలోని అన్ని షాపుల సేవలు వినియోగించుకుంటున్నారు.

దుకాణాల సముదాయంలో బ్లాక్ 1లో దుకాణం 1లో శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ నిర్వహిస్తున్నారు. దుకాణం 2లో బేకరి,పాస్ట్ ఫుడ్ సెంటర్‌ను నిర్వహిస్తూ, నిరుద్యోగి అయిన జి. లక్ష్మణ్ ఉపాధి పొందుతున్నాడు. దుకాణం 3 లో సితార ఫొటో స్టూడియోను, దస్తాలు & దస్తావేజుల లేఖకునిగా స్వర్గం సత్తయ్య నిర్వహిస్తూ పల్లెల నుండి వచ్చే ప్రజలకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు తయారు చేస్తున్నారు. దుకాణం 4లో జిరాక్స్, బుక్‌షాపును యన్.రవి నడుపుతూ ఉపాధి

పొందుతున్నాడు. దుకాణం 5లో గౌతమి టెంట్ హౌజ్‌ను యం. మహేష్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాడు. దుకాణం 6లో టీ, టిఫిన్ సెంటర్‌ను వికలాంగుడైన ఆర్.శంకర్ నడిపిస్తూ, ఉపాధి పొందుతున్నాడు దుకాణం 7లో సైకిల్ స్టాండ్, రిపేర్ సెంటర్‌ను నడిపిస్తూ, యం. నర్సయ్య ఉపాధి పొందుతున్నాడు.

దుకాణం సముదాయం II లో అంజని ఫొటో స్టుడియో వారు అన్ని ప్రభుత్వ పథకాలు,. శుభకార్యాల ఫొటోలు తీసి, ఉపాధి పొందుతున్నారు. దుకాణం 2లో కిరాణా, జనరల్ స్టోర్‌ను యస్.టి.డి. సెంటర్‌ను ఏర్పాటు చేసి ఏ. దేవయ్య ప్రజలకు అవసరమైన సమాచార సేవలు అందించడం జరుగుతున్నది.

దుకాణం 3లో మంగలి షాప్ ద్వారా యం. జలెందర్ క్షౌర సేవలు అందింస్తున్నారు, దుకాణం 4లో కూల్‌డ్రింక్స్ షాప్‌ను, జనరల్ స్టోర్‌ను జి. యాదయ్య నిర్వహిస్తున్నాడు. దుకాణం 5లో అరుణ జిరాక్స్ సెంటర్‌ను అరుణ నడిపిస్తున్నారు. ఇంటర్ చదువు కొని, రాజీవ్ యువశక్తి ద్వారా యస్.బి.హెచ్, బ్యాంక్ నుండి రూ. 50,000.00 పొంది వీటిని ప్రారంభించి, రూ. 1,50,000 మేరకు ఆమె ఆర్థిక పురోభివృద్ధి సాధించారు. దుకాణం 6ను ఇందిరమ్మ, హౌజింగ్ సిబ్బంది కార్యాలయంగా వినియోగిస్తున్నారు. దుకాణం 7 తపాల కార్యాలయంగా ఉపయోగపడుతోంది.

దుకాణం సముదాయం IIIలో దుకాణం 1లో దస్తాలు, దస్తావేజులు తయారు చేసి తోట్ర నర్సయ్య ఉపాధి పొందుతున్నారు. దుకాణం 2,3లను ఇందిరమ్మ ఇళ్ల ఆఫీసుగా, సిమెంట్ నిల్వ గోదాములుగా వినియోగిస్తున్నారు. దుకాణాలు 4,5లను ఫర్టిలైజర్ కో - ఆపరేటివ్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారు. దుకాణం 6,7లలో మారుతి టైలర్స్ షాపు నడుపుతూ ఏ.రాజేష్ ఉపాధి పొందుతున్నారు.

మేం ఏమి చేయగలము? మాకేం అధికారాలు వున్నాయి? నిధులు కేటాయింపు లేవి? అని చాల మంది ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తారు. కాని గంగాధర మండలంలో ప్రజల అవసరాలు గుర్తించి, ప్రజల భాగ్యస్వామ్యంతో చక్కటి ప్రణాళికతో 21 మందికి జీవనోపాధిని కల్పించారు.

**దుకాణాల సముదాయానికి వెచ్చించిన నిధుల వివరాల పట్టిక**

| బ్లాక్ నెంబర్ | బి.ఆర్.జి.ఎఫ్ నిధులు (రూ.లక్షలలో) | మండల సీనరేజి (రూ.లక్షలలో) | అదనపు నిధులు (రూ.లక్షలలో) | మొత్తం నిధులు (రూ.లక్షలలో) |
|---|---|---|---|---|
| I | 2.50 | 10.00 | 3.50 | 16.00 |
| II | 1.80 | 10.00 | 3.50 | 15.30 |
| III | 2.50 | 10.00 | 3.50 | 16.00 |
| మండల సినరేజి | 0.70 | | | 00.70 |
| మొత్తం | 7.50 | 30.00 | 10.50 | 48.00 |

మొదట 30.00 లక్షల రూపాయల మండల సీనరేజి నిధులతో టెండర్ ద్వారా దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేయగా, నిధుల కొరతతో నిర్మాణం అసంపూర్తిగా మిగిలి, ఆగిపోయింది. దానికి 2007 - 2008లో బి.ఆర్.జి. ఎఫ్ నిధులు వినియోగించి దుకాణాల సముదాయాన్ని ప్రజల ఉపయోగంలోకి తీసుకువచ్చారు.

ప్రతి గ్రామ పంచాయితీ ఒక రిపబ్లిక్‌గా వ్యవహరిస్తూ, తనకు కావలసిన అవసరాలను తనంతట తాను తీర్చుకొంటూ, సాధ్యం కాని వాటి కోసం మాత్రమే ఇతరుల మీద ఆధారపడే విధంగా పంచాయితీలను బలోపేతం చేయాలనేది మహాత్మాగాంధీ దృక్పథం. ఈ సదాశయాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి, అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచినదే గంగాధర గ్రామం.

**- కోట సురేందర్**

**జిల్లా శిక్షణ మేనేజర్, జిల్లా ప్రజా పరిషత్ కరీంనగర్.**

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

నేటి బాలలే రేపటి పౌరులంటూ
చక్కటి సూక్తులు వల్లించే మనం
ఆ బాలల భవిష్యత్తుకోసం
నేటిమొక్కలే రేపటి మానులనే మాటనే మరచిపోతున్నాం.
మొక్కలు నాటండి  చెట్లను పెంచండి అని అంటూనే
కలియుగ భస్మాసురుల్లా కళ్లు మూసుకుని
కాంక్రీటు వనాలను పెంచేస్తున్నాం,
ఒకప్రక్క నినాదాలు చేస్తూనే -
మరోప్రక్క నిద్రమత్తులో జోగుతున్నట్టు నటిస్తున్నాం.
మనము-మన ఆరోగ్యం అనే ఆశలపై నీళ్ళు జల్లుతూ
కొందరి స్వార్థానికి అందరి స్వాస్థ్యాన్ని బలితీసుకొంటున్నాం.
ఓజోన్‌పొరకు పడి పెరిగిపోతున్న చిల్లు
భవిష్యత్తులో రోగాలకు మనం చెల్లించాల్సిన భారీ బిల్లు
అని గుర్తించలేకపోతున్నాం.
ఇప్పటికే సమయం మించిపోయినా-
కనీసం చేతులు కాలాక అయినా ఆకులు పట్టుకుని
కొనఊపిరితోవున్న కాస్తంత పర్యావరణాన్నయినా
పట్టుదలతో పరిరక్షించుకుందాం.
మన వారసులకైనా మంచి వాతావరణాన్నందించి
ముందుముందు వాళ్ళు మనల్ని శాపనార్థాలతో
తిట్టిపోయకుండా గట్టి భవిష్యత్తును అందిద్దాం.

**డా॥ వి. రాజేంద్రప్రసాద్,**
**రీజనల్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శ్యామలానగర్, రాజమండ్రి-533 103.**

# ప్రతిపనిలో పారదర్శకత - బుదానియా గ్రామం



## గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యంగా ముందుకు సాగుతున్న గ్రామ పంచాయతీ



**ఇప్పటి వరకు పెద్దగా ప్రాధాన్యం లేని రాజస్థాన్‌లోని ఒక కుగ్రామం అది. ఇక నుంచి ఆ గ్రామం మనకు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం అవ్వబోతోంది. ఆ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి చిన్న విషయం ఆన్‌లైన్ ద్వారా ప్రపంచానికి చూపేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. బుదానియా గ్రామ పంచాయతీలో జరిగే ప్రతి పనిలో పారదర్శకత తీసుకురావడం కోసమే ఈ చర్యలు ప్రారంభించినట్లు ఆ గ్రామ పంచాయతీ అధికారులు చెబుతున్నారు.**

ఈ విధంగా ఒక గ్రామం 24 గంటల పాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో వుండటం ఇదే ప్రథమం. అంతే గాకుండా ప్రపంచ రికార్డు కూడా అవుతుందని వారు భావిస్తున్నారు. ఈ చిన్న గ్రామంలో పాఠశాల, ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయం, బస్ స్టాండులతో పాటు అన్ని మార్గాలతో సహా ఎక్కడ ఏమి జరుగుతుందో ప్రపంచంలోని ఎక్కడ నుంచైనా, ఎప్పుడైనా వెబ్‌సైట్ నుంచి వీక్షించే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా బుదానియా గ్రామ పంచాయతీ సర్పంచ్ రణధీర్ సింగ్ (30) మాట్లాడుతూ, ఈ విధంగా 8 వేల మంది జనాభా కలిగి, ఆన్‌లైన్‌లో వచ్చిన ప్రథమ గ్రామం ఇదేనని, ఈ గ్రామం పేరును గిన్నీస్ బుక్‌లో నమోదు చేయించడమే తన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది పంచాయితీలో జరిగిన వివిధ పనులతో పాటు పంచాయితీ సమావేశాలకు సంబంధించి మినిట్స్‌బుక్‌తో సహా మొత్తం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే విధంగా సింగ్ చర్యలు తీసుకున్నారు.

గ్రామాన్ని ఆన్‌లైన్ చేయుటంలో భాగంగా మొదటి దశలో రాత్రులు కూడా స్పష్టంగా కనిపించే విధంగా 22 అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేయటం ఈ నెలాఖరికి పూర్తి అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గ్రామంలోని పంచాయితీ కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ఆయుర్వేద ఆసుపత్రి, అంగన్‌వాడీ సెంటర్, మినీ బ్యాంకులు కనిపించే విధంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతందని సింగ్ తెలిపారు. ఇక రెండవ దశలో దగ్గరలోని గ్రామాలకు వెళ్ళే రోడ్లు, బస్ స్టాండ్, ఇతర ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.

ఈ మధ్య కాలంలో ఈ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిందని, ఈ దొంగలను పట్టుకోవడంలో పోలీసులు కూడా విఫలం అవుతుండటంతో సి.సి. టి.వి.లను ఏర్పాటు చేయుటం వల్ల దొంగతనాలను నివారించవచ్చని కూడా సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధమైన చర్యల వల్ల ప్రభుత్వ అధికారుల పని తీరును ప్రత్యక్షంగా జిల్లాలోని సీనియర్ అధికారులు తెలుసుకోవడానికి సహాయ పడుతుందని, గ్రామంలో జరిగే ప్రభుత్వ పనులను అధికారులు నేరుగా పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ గ్రామ పంచాయితీని ఆదర్శంగా తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయితీలు కూడా ఆన్‌లైన్‌లో తమ గ్రామ పంచాయితీ సమాచారాన్ని ఉంచినట్లయితే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుంది.

**ఏ.వి. సురేష్ కుమార్,**
జిల్లా శిక్షణా మేనేజర్, జిల్లా ప్రజా పరిషత్ - కడప

# లాభాలనిచ్చే కూరగాయల పెంపకం

## — పేదరికం నుండి బయటపడిన వారాల చంద్రారెడ్డి —



**వ్యవసాయంలో మెలుకువలు తెలుసుకొని నూతన వ్యవసాయ పద్ధతులను మరియు ఆధునిక వ్యవసాయ పరికరాలను వాడి వ్యవసాయంలో అద్భుతాలు సాధించవచ్చు. తద్వారా పేదరికాన్ని పారద్రోలవచ్చు అంటాడు ములుగు(మం) కొట్యాల గ్రామానికి చెందిన 60 సం॥ల వారాల చంద్రారెడ్డి.**

ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన మధ్యతరగతికి చెందిన సామాన్య రైతు. ఆయన మాటల్లోనే ఆయన సాధించిన విజయం గురించి తెలుసుకుందాం. "మేము పేరుకి ఉన్నత కులానికి చెందిన వారమైనా, తినటానికి తిండిలేక కట్టుకోవటానికి బట్టలు లేక, పిల్లలను సాంఘిక సంక్షేమ హాస్టలులో చేర్పించి చదివించాను. మాకు భూమి ఉండి కూడా నీరు చాలక పురాతన పద్ధతులను అవలంబించటం వలన వ్యవసాయమంటే విసుగొచ్చింది. అదే తరుణంలో మా గ్రామంలో వాటర్‌షెడ్ అమలు పరచటానికి ఎంపిక కాబడటం, నా భార్య స్వయంసహాయక సంఘంలో, నేను వినియోగదారుల సంఘంలో చేరటము జరిగింది."

"వాటర్‌షెడ్ అమలులో భాగంగా వినియోగదారుల సంఘం సభ్యుల శిక్షణ నిమిత్తం మమ్ములను జహీరాబాద్‌లోని కృషి విజ్ఞాన కేంద్రానికి, అన్నా సాగర్ గ్రామానికి తీసుకెళ్ళి అక్కడ మాకు వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ముఖ్యంగా నీటి యాజమాన్యం, నీటి తేమ, భూసారపరిరక్షణ పద్ధతులు, డ్రిప్ విధానాన్ని ఉపయోగించి తక్కువ నీటితో ఎలా అధిక దిగుబడులను పొందవచ్చు, ఈ డ్రిప్ విధానం బిందుసేద్య పరికరాలను పొందగోరు వారు ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను కూలంకుషంగా వివరించటం జరిగింది.

శిక్షణ నుండి వచ్చిన వెంటనే మా గ్రామాలలో వాటర్‌షెడ్ కార్యక్రమం అమలు పరుస్తున్న స్వచ్ఛంద సంస్థ అధికారులను కలిసి, నా భూమి ప్రక్కగా పెద్దవాగు పోతుంది. దానికి అడ్డంగా చెక్ డ్యాం కట్టాలి, నేను డ్రిప్ వ్యవస్థను పెట్టుకొని, నాకున్న కొద్ది నీటితో కూరగాయలు పెట్టాలనుకుంటున్నాను. దీనికి మీ సహకారం కావాలని అర్జీ పెట్టినాను. వారు వాటర్‌షెడ్ కమిటీతో చర్చించి నా భూమి దగ్గర చెక్ డ్యామ్ కట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. తరువాత మండల వ్యవసాయ అధికారిని కలిసి డ్రిప్ వ్యవస్థ గురించి అడిగితే, వారు 60% రైతు కడితే, మిగిలిన 40% మేము సబ్సిడీగా ఇస్తాము అని చెప్పినారు. దానికి కావలసిన డబ్బులు కొంత మా బంధువుల, దగ్గర మరికొంత వాటర్‌షెడ్ సంచిత నిధి నుండి తీసుకొని డ్రిప్‌ని అమర్చుకున్నాము. అప్పటి వరకు ఉన్న మా బోరులో 2-3 అంగుళాల నీళ్ళు వచ్చే బోరు నుండి ఏ పంటా సరిగా పండేది కాదు.

ఈ డ్రిప్‌ని అమర్చిన తరువాత వ్యవసాయ అధికారులను సంప్రదించి ఈ భూమికి అనువైన పంట ఏదో చెప్పాలని, ఏ పంట పండిస్తే నేను లాభాలను గడించవచ్చో కూడా తెలియచేయాలని అని అడిగాను. అప్పుడు వారు హైదారాబాద్ సిటీ మీ ఊరు దగ్గరగా ఉంది కాబట్టి, కూరగాయలను పండించమని సలహా ఇచ్చారు. వారి సలహా మేరకు కాలానుగుణంగా వంగ, టమోట, బీర, దోస, సొర, బెండలను రెండు ఎకరాలలో పండించసాగాను.

ఇప్పుడు టమోటా, వంగ వేశాను. వీటి నుండి రోజుకి రూ. 5000 - 6000 దాకా వస్తున్నాయి. అంటే టమోటా, వంగలు రోజుకి 1200 నుండి 1500 కిలోలు కోస్తున్నాను. కిలో టమోటా రూ 5 - 6/- మధ్య పోతుంది. వంగలయితే రూ. 4 - 5/- మధ్య పోతుంది. ఇలా 1200 నుండి 1500 కిలోల దిగుబడి మొదటి 30 రోజులు వస్తాయి. రాను రాను దిగుబడి తగ్గుతుంది. ఈ లోపు వేరే మడి తయారు చేసుకొని వాటిని తీసి వేరే కూరగాయలు పెడతాను. దీనితో నా అప్పులను తీర్చుకోగలిగాను. నా బిడ్డలు ఇద్దరూ పోలీసు ఉద్యోగంలో చేరారు.

చెక్ డామ్ కట్టడం వలన బోరులో నీటి సామర్థ్యం పెరిగింది 4 - 5 అంగుళాలు నీళ్ళు నిరాటంకంగా రావటం వలన ఇంక రెండు ఎకరాలలో (కోపర్ గడ్డి) పెంచుతున్నారు. ఈ గడ్డి చదరపు అడుగు రూ. 5 - 6 రూ॥ లను మధ్యవర్తులకు అమ్ముతున్నారు ఇప్పుడు దీని విలువ షుమారు 3 లక్షలు ఉంటుంది.

నా కూరగాయలు బోయినపల్లి మార్కెట్‌ని శాసిస్తున్నవి. ఎందుకంటే నా కూరగాయల నాణ్యత ముఖ్యంగా ఈ బిందు సేద్యం విధానం ద్వారా పండించటం వలన కాయ పరిమాణం బాగా పెరుగుతుంది. భూమి అంతా తడవదు కాబట్టి కాయలపై మచ్చలు లేకపోవటం వలన నా కూరగాయలు కొనటానికి మధ్య దళారులు నా గంపలు మార్కెట్‌కి వచ్చే వరకు ఎదురు చూస్తుంటారు.

దీనిని చూసి నా చిన్న కొడుకు వెంకటరెడ్డి పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయంలో నాకు తోడుగా ఉంటానంటున్నాడు. ఈ వృద్ధ తల్లిదండ్రులకు తోడు ఉంటానంటే అంత కంటే సంతోషం ఏముంది చెప్పండి అంటాడు చంద్రారెడ్డి.

**- వినుమూక రమేష్, ఆర్.డి.ఎ., హైదరాబాద్**



# పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవ శోభ



**శ్రీ**ద్ధ సత్త్వ మయుడూ, పరమపద నివాసుడూ అయిన శ్రీ వేంకటా చలపతి వైశిష్ట్యం పరమోత్కృష్టమయినది. పర, వ్యూహ, విభవ, అంత ర్యామి అర్చావతారం అనే పంచ స్వరూపాలలో అర్చావతార స్వరూపానికి సాక్ష్యంగా వెలసిన దివ్యక్షేత్రమే తిరుమల వేంకటాచల ప్రామాణ్యాన్ని, ఋగ్వేదం ఈ విధంగా నిరూపిస్తోంది.

*'అరాయి! కాణే! వికటే గిరిం గఛ్ఛ సదాన్వే*
*శిరి బిటస్య సత్త్వభియ: తేభిష్ట్వా చాతయామపి'*

ఓ పేదవాడా ! గుడ్డివాడా! వేంకటాచలానికి వెళ్ళు. లక్ష్మీ పీఠమైన వేంకటేశుని దివ్య కళ్యాణ గుణాలు మీ పాపాలను దహిస్తాయి. అందుకే-

*'సర్వపాపాని వేం ప్రాహు: కటస్తద్దాహ ఉచ్యతే*
*సర్వ పాపాపహరిత్వాత్ వేంకటాద్రి రితిస్మృత:'*

పాపాలను 'వేం' అంటారు. ఆ పాపాలను ధ్వంసం చేసే పవిత్ర స్థలం వేంకటాచలమైతే పవిత్ర మూర్తి వేంకటపతి.

*'వకారోమృ బీజంతు కటమైశ్వర్య ముచ్యతే*
*అమృతైశ్వర్య సంఘత్వాత్ వేంకటాద్రి రితిస్మృత:'*

వకారం అమృతం బీజం 'కట' శబ్దం ఐశ్వర్య బోధకం. అమృతత్వమూ, ఐశ్వర్యప్రాప్తి వేంకటాద్రి వల్ల లభిస్తున్నాయి. అందుకే నమ్మాళ్వార్లు 'తిరువాయి మొళి'లో వేంకటాద్రిని 'వేం కడజ్ఞళ్' అని కీర్తించారు. 'కడజ్ఞళ్' అంటే సర్వపాపాలు. వేం అంటే నశించటం. సర్వపాప విధ్వంసకమైనదీ వేంకటాద్రి. సర్వజన హితం కోసమే స్వామి ప్రతియుగంలోనూ అవతరిస్తూ వస్తున్నాడు.

*'కృతేవరద రాజస్తు త్రేతాయం రంగనాయక:*
*ద్వాపరేచ జగన్నాథ: కలే వేంకట నాయక:'*

కృతయుగంలో వరద రాజస్వామిగా, త్రేతాయుగంలో రంగనాయకుడిగా ద్వాపరంలో జగన్నాథుడిగా, కలియుగంలో వేంకట నాయకుడిగా లోకకళ్యాణం కోసమే అవతరించిన స్వామి శ్రీమన్నారాయణుడు. లక్ష్మీ పద్మావతీ సమేతుడై వేంకటాచలంపై కొలువు తీరి అశేష ప్రజానీకాన్నీ తన దివ్యకారుణ్య దృక్కులతో పరిపాలిస్తున్న అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన స్వామికి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించటం పరిపాటి.

కొలువు తీరి ఉన్న అలమేలుమంగ దీనికి మూలం. అలరుమెల్ మంగై. అలరు అంటే పువ్వు. పువ్వుపై ఉండేది అని అర్థం. 'పద్మాసనస్థిత' అన్నమాట. ఈ తల్లి కొలువైన క్షేత్రానికే 'అలిమేలు మంగాపురం' అని పేరు. ఆకాశ రాజు కుమార్తె అయిన పద్మావతిని శ్రీనివాసుడు



Sthanika_BW_Dec11.indd 10 29/11/11 12:50 PM

వకుళాసుతుడై పరిణయమాడాడు. లక్ష్మీ పద్మావతుల వాగ్వివాదంతో కలతచెంది శిలగా మారిపోయాడు. అప్పుడు పశ్చాత్తాపంతో లక్ష్మీ శ్రీనివాసుడి హృదయానికి తిరిగి చేరుకుంది.

పద్మావతి దిగువ తిరుపతిలో అలమేలు మంగాపురంలో కొలువై ఉంది. అందువల్ల శ్రీనివాసుడు రోజూ తిరుమల నుండి ఏకాంత సేవను ముగించుకొని పద్మావతి చెంతకు వస్తాడట. అప్పుడు అమ్మవారు భక్తుల మొరలను స్వామికి విన్నవిస్తుందట. అందువల్ల తిరుమలలో స్వామిని దర్శించుకొన్న భక్తులు తప్పకుండా పద్మావతి అమ్మవారిని దర్శించు కోవాలని చెప్తారు. వైష్ణవ సంప్రదాయంలో అసలు అయ్యవారి కంటే ముందు అమ్మవారినే సేవించాలని చెప్తారు. అందుకే-

'మము బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి' అని రామదాసు తన కష్టాన్ని అమ్మవారికే విన్నవించుకున్నాడు. శ్రీ గుణరత్న కోసం-

*"యత్ భ్రూభంగా: ప్రమాణం స్థిరచర రచనా తారతమ్యే మురారే:*
*వేదాంత: తత్త్వచింతా మురభి ధురసి యత్ పాద చిహ్నైస్తరంతి*
*భోగో పోద్ఘాత కేళీ చులుకిత భగవత్ వైశ్వరూప్యానుభవా*
*సానశ్రీ రాస్పణీతాం అమృతలహరి ధీర్ఘంఘనీయై రపాంగై:'*

అంటోంది.

లక్ష్మీదేవి కనుబొమ్మల కదలికలచే విష్ణుమూర్తి సృష్టిని శాసిస్తోందట. అందుకే అమ్మవారికింతటి ప్రాధాన్యం. శరణాగతిని పురుషకారంతో చేయాలి. పురు(అధికం) సనోతి(ఇచ్చేవాడు) ఇతి పురుష: దీనికి దోహదం చేసే క్రియ పురుషకారం. ఇది అమ్మవారి లక్షణం. భగవంతుడికీ, భక్తుడికీ మధ్య సంధానకర్త-అమ్మే. భగవంతుడికి ప్రియురాలు, ఉపభోగ్యురాలు, ఇటు సకలజనుల పాలిట దయామయి. అందుకే అమ్మవారిది ఘటకశక్తి. 'శ్రీ' అంటే 'లక్ష్మీదేవి' అని సాధరణార్థం. కానీ-

**1. శ్రీయతే ఇతిశ్రీ:** జీవులచే ఆశ్రయింపబడేది. **2. శ్రీయతి ఇతిశ్రీ:** పరమాత్మను ఎల్లప్పుడూ ఆశ్రయించి ఉండేది. **3. శృణోతి ఇతిశ్రీ:** జీవులు తమ కష్టాలను మొరపెడితే చక్కగా వింటుంది. **4. శ్రావయతి ఇతిశ్రీ:** పరమాత్మకు జీవులవేదనలను వినిపించేలా చేస్తుంది. **5. శృణాతి ఇతిశ్రీ:** చేతనుల పాపాలను సంహరిస్తుంది. **6. శ్రీకాతి ఇతిశ్రీ:** పుణ్యాన్ని పరిపక్వం చేస్తుంది. అందుకే మనం ఇలా అమ్మవారిని సేవిస్తాం.

*'శ్రీశ శ్రియా ఘటికయా త్వదుపాయభావే ప్రాప్యే*
*త్వయి స్వయ ము పేయతయా స్ఫురంత్యా*
*స్యాం కింకరో వృషిగిరీశ నజాతు మయ్యామ్'*

## బ్రహ్మోత్సవాలు

అమ్మవారు ఆవిర్భవించిన మాసం కార్తీక మాసం. అందువల్ల వీటికి కార్తీక బ్రహ్మోత్సవాలు అని వ్యవహారం. పద్మావతి అమ్మవారు వెలసిన తిరుచానూరు (అలమేలు మంగాపురం) తిరుపతికి 5 కి.మీ దూరంలో ఉంది. శ్రీవారి పట్టపుదేవి అయిన పద్మావతి వెలసిన దివ్యక్షేత్రమది.

క్రీ.శ. 830 కాలం నాటి తిరుమలలోని శాసనం తిరుచానూరు కథను వివరిస్తోంది. వ్యాసమహర్షి పుత్రుడు శుకమహర్షి ఇక్కడే ఆశ్రమం నిర్మించుకొని నివసించేవాడు. ఆ కాలంలో ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా పరిఢవిల్లింది. శుకమహర్షి నివసించిన శ్రీశుకనూరు తిరుచానూరుగా ప్రసిద్ధి పొందింది.

## అమ్మవారి అవతరణ

పద్మనాభుని పట్టపురాణి పద్మముఖి అయిన పద్మావతిదేవి తిరుచానూరులో ఉన్న 'పద్మ సరోవరం' అనే పవిత్ర పుష్కరిణిలో కార్తీకమాసంలో శుద్ధ పంచమి రోజున ఆవిర్భవించింది. అందుకే ఈమెకు 'అలర్మేల్‌మంగై' అని వ్యవహారం.

## బ్రహ్మోత్సవ వైభవం

తిరుమలలో వేంకటేశ్వరుడికి ఉత్సవాలు నిర్వహించిన బ్రహ్మగారి తిరుచానూరులో అమ్మవారికీ ఉత్సవాలను నిర్వహిస్తుండటం వల్ల వీటికీ బ్రహోత్సవాలనే పేరు ఏర్పడింది. శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు కన్యామాసంలో వైఖానస ఆగమ ప్రకారం జరుగుతాయి. అమ్మవారి ఉత్సవాలు కార్తీకమాసంలో పాంచరాత్రాగమం ప్రకారం జరుగుతాయి. పద్మావతికి జరిగే ఈ ఉత్సవాలు స్వామికీ అత్యంత ఇష్టమైనవి. అందుకే ఈ ఉత్సవాలలో పాల్గొన్న వారికీ, అక్కడ ఉన్న పుష్కరిణిలో స్నానం చేసిన వారికీ సకల శుభాలు కలుగుతాయని వరం ప్రస్తావించారు. ఈ ఉత్సవాలు 9 రోజులు జరుగుతాయి.

అంకురార్పణం, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ధ్వజారోహణం నాడు సకల దేవతలనూ ఆహ్వానించటం గజపటాన్ని ఎగురవేయటం చేస్తారు. అమ్మవారిని రోజుకొక్క వాహనంపై ఊరేగిస్తారు. శేషవాహనం, హనుమంతవాహనం, గరుడవాహనం మొదలైన వాహనాల పైనా, లక్ష్మీ అలంకరణ, శ్రీరాముని అలంకరణ, శ్రీవారి అలంకరణ మొదలైన అలంకారాలలోనూ అమ్మవారు భక్తులకు కనువిందు చేస్తారు. ఈ ఉత్సవాలలో రథోత్సవం ఎంతో ప్రశస్తమైనది. ఆ రోజు రాత్రి గరుడవాహన సేవ జరుగుతుంది. ఈ సేవకు తిరుమల నుంచి శ్రీవారి పాదాలు తిరుచానూరుకు చేరుకుంటాయి. వీటిని ధరించి అమ్మవారు గరుడ వాహనంపై వైభవోపేతంగా ఊరేగుతారు.

ఈ బ్రహోత్సవాలలో మరో విశేషం ఉంది. అదే పంచమీతీర్థం. పద్మావతి అమ్మవారి జన్మతిథి పంచమి. ఉత్తరాషాఢ నక్షత్రం శుక్లపక్షం కార్తీకమాసం. అదే కార్తీక మాసంలో పంచమి తిథి నాడు పంచమితీర్థం పేరుతో అవభృదస్నానం జరుగుతుంది. అమ్మవారి జన్మతిథి నాడు తిరుమలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రీనివాసుడు తన ప్రియురాలైన పద్మావతికి తులసి, పసుపు, సారె, అన్న ప్రసాదాలు పంపుతాడు. వాటిని ఛత్రచామరాలతో ఆలయ మర్యాదల ప్రకారం వైభవోపేతంగా మేళతాళాల నడుమ ఊరేగించి తిరుచానూరుకు చేరుస్తారు.

అమ్మవారు తిరుచానూరులో చక్కగా ముస్తాబై బంగారు పల్లకీలో ఊరేగి ప్రత్యేకంగా చూర్ణాభిషేకాలు నిర్వర్తించుకొని పద్మ సరోవర మంటపం చేరుకుంటుంది. శ్రీనివాసుడు పంపిన సారెను, సుదర్శన చక్రాన్నీ కూడా పుష్కరిణికి చేరుస్తారు. స్నపన మంటపంలో ఉన్న పద్మావతీ దేవికీ, సుదర్శన స్వామికీ సంప్రదాయబద్ధంగా తిరుమంజనం చేస్తారు. ఈ పంచమి తీర్థ మహోత్సవానికి తిరుపతి చుట్టుపక్కల నుంచీ, దేశం నాలుగుమూలల నుంచీ జనం అసంఖ్యాకంగా వస్తారు. సుదర్శన స్వామితో పాటు భక్తులు ఆ తీర్థంలో చక్రస్నానం చేస్తారు. ముత్తయిదువలు పసుపు దారాలు ధరించి స్నానాలు చేస్తారు. అయ్యవారి అనుగ్రహంతో అమ్మవారికి అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాలు మహిమోపేతమైనవి. పుణ్యప్రదమైనవి.

*- డా॥ అద్దంకి శ్రీనివాస్*



Sthanika_BW_Dec11.indd 11 29/11/11 12:50 PM



# ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల హాజరు శాతం

**- అసర్ 2010 నివేదిక**



**పునాది దెబ్బతిన్న ఇల్లు ఏవిధంగా నిలబడదో, ప్రాథమిక విద్య పటిష్టంగా లేని వ్యవస్థ కూడా రాణించదు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పడిపోవడాన్ని పరిశీలిస్తే, మన వ్యవస్థ భవితవ్యంపై ఆందోళన వ్యక్తం కాకమానదు. మనరాష్ట్రంలో విద్యార్థుల హాజరు శాతం పడిపోయింది. రికార్డుల్లో మాత్రమే విద్యార్థుల పేర్లుండి బడికి వెళ్ళే పిల్లల సంఖ్య తగ్గిపోతూ వస్తోంది. దేశవ్యాప్తంగా ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వే నివేదిక 'అసర్ - 2010' (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) ఈ వివరాలను వెల్లడించింది. అందులోని వివరాలిలావున్నాయి. దేశంలోని మొత్తం 13 వేల పాఠశాలలను ఈ సంస్థ సందర్శించి ఈ నివేదికను రూపొందించింది.**

ఆంధ్రప్రదేశ్‌లోని 639, గ్రామాలకు వెళ్ళి 20, 522 మంది విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పరిశీలించినట్లు ప్రథమ్ సంస్థ పేర్కొంది. 2007లో ఒకటి నుంచి 8 తరగతుల్లో 75 శాతానికి పైగా విద్యార్థులు హాజరైన స్కూళ్ళు 62.7 శాతం ఉండగా, 2009 లో 61.9 శాతానికి పడిపోయింది. ఇక 2010లో ఇది 49.4 శాతానికి పడిపోయింది. ఒకటి నుంచి 5 తరగతుల్లో కూడా ఇదే పరిస్థితి. 2007లో 75 శాతానికి పైగా విద్యార్థులు హాజరైన స్కూళ్ళు 58 శాతం ఉండగా, 2010 నాటికి 50 శాతానికి పడిపోయింది.. అంటే ఇది ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం! దీనికి తోడు సర్కారు స్కూళ్లలో మొత్తం విద్యార్థుల సగటు హాజరు శాతం పడిపోయింది. 2007లో విద్యార్థుల సగటు హాజరు 77.4 శాతం ఉండగా, 2010లో 72.6 శాతానికి పడిపోయింది. అంతేకాదు, టీచర్ల హాజరుశాతం కూడా పడిపోతున్నది. విద్యాహక్కు చట్టం అమలు నేపథ్యంలో చట్టం నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రంలోని సర్కారీ స్కూళ్లలో ఫర్నిచర్, సరిపడ టీచర్లు, తరగతి గదులు, మరుగుదొడ్ల సదుపాయాలు లేవని నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలోని సర్కారు స్కూళ్లలో పరిస్థితి ఈ విధంగా ఉంది.

- ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల్లో 85 శాతం మంది మాత్రమే తెలుగులో అక్షరాలను చదువుతున్నారు.
- ఒకటి నుంచి తొమ్మిది నెంబర్లను గుర్తిస్తున్న వారు 88.5 శాతం మంది.
- మూడు నుంచి ఐదో తరగతిలో ఉన్న 69.8 శాతం మంది చిన్నారులు ఒకటో తరగతి పాఠ్యపుస్తకంలోని వివరాలను చదవ గలుగుతున్నారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి చదువుతూ భాగహారాలు చేయని విద్యార్థుల శాతం 65.
- బడి బయట ఉన్న బాలికల (11-14- సంవత్సరాల మధ్య) శాతం 6.6
- 15 నుంచి 16 సంవత్సరాల వయస్సున్న బాలికల్లో 20.2% మంది బడికి వెళ్ళడం లేదు.
- 2010లో 41 శాతం మంది బాలురు ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. ప్రైవేటులో చేరే బాలికలల శాతం 31.
- 3-4 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో 29% మంది ప్రీ స్కూలుకు గానీ, అంగన్‌వాడీకి గానీ వెళ్ళడం లేదు. 2009కి ది 21%గా ఉంది.
- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ ట్యూషన్లకు వెళ్తున్నవారు 18.3 శాతం
- తరగతి గదుల కొరత కారణంగా రెండో తరగతి పిల్లలు ఇతర తరగతులతో (ప్రభుత్వ పాఠశాలలు) కలసి కూర్చునేవారు 2010లో 62.9%.
- కరీంనగర్ జిల్లాలో బడి బయట ఉన్న పిల్లల శాతం 0.5 మాత్రమే!
- అధికంగా కర్నూలులో 8.6శాతం, విజయనగరంలో 7.2 శాతం బడికి వెళ్ళడం లేదు.
- ఉపాధ్యాయుల హాజరు ప్రాథమిక పాఠశాలల్లో 83%, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 82.7%
- పిల్లల హాజరు శాతం 72.4
- మధ్యాహ్న భోజనం అందుతున్న విద్యార్థుల శాతం 99.1

### దేశంలో పరిస్థితి

- 2005లో పాఠశాల వెలుపల ఉన్న విద్యార్థుల శాతం 11.2
- 2009 నాటికి పాఠశాలకు వెళ్ళని విద్యార్థుల శాతం 6.8
- 2010 నాటికి ఈ శాతం 3.5 శాతం
- పాఠశాలల్లో చేరిన వారిలో ఒకటి, రెండు తరగతులు చదివే పిల్లల్లో అక్షరాలను గుర్తించేవారి సంఖ్య ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా రాజస్థాన్‌లలో ఎక్కువగా కనిపించింది.
- జాతీయస్థాయిలో 53.4 శాతం మంది ఐదో తరగతి ఉన్న విద్యార్థులే రెండో తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలగుతున్నారు. ■

మన భారతదేశం విభిన్న శీతోష్ణస్థితులకి నిలయం. మన దేశంలో ప్రధానంగా 3 రకాలైన కాలాలను మనం గుర్తించాం. అవి వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలం. ఈ వివిధ రకాలైన కాలాలలో మన శరీరం వాతావరణ పరిస్థితులకు (అంటే ఉష్ణోగ్రత, తేమ) అనుగుణంగా చిన్న చిన్న మార్పులు జరుగుతుంటాయి. వాతావరణ మార్పుల వలన కొంత మందిలో వివిధ రకాలైన వ్యాధులు వస్తాయి. శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రత, ఎక్కువ చలి వలన వచ్చే వ్యాధులు, చర్మ సమస్యల గురించి తెలుసుకొందాం. అటువంటి సమస్యలని మనకు అందుబాటులో ఉన్న ఆయుర్వేద విజ్ఞానం ఉపయోగించి ఎటువంటి దుష్పరిణామాలు లేకుండా నయం చేసుకొనే చికిత్సా విధానం గురించి తెలుసుకోవటం ఎంతైనా అవసరం.



**గోరింట, మైదాకు చెట్టు:** దీనిశాస్త్రీయనామం - లాసనియా ఇనర్మిస్. ఈ మొక్క లైథ్రేసి కుటుంబానికి చెందినది. దీని ఆకులు చికిత్సకు ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** 100 గ్రాముల ఆకులను మెత్తగా నూరి, తల కుదుళ్ళకు బాగా పట్టించి, ఒక గంటసేపు అలాగే ఉంచుకొని తర్వాత గోరువెచ్చని

# శీతాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు - ఆయుర్వేద చికిత్సా విధానం

శీతాకాలం మనం తరచూ ఎదుర్కొనే చిన్న చిన్న సమస్యలైనటువంటి తలచుండ్రు, జలుబు, జ్వరం, చర్మం పొడిబారడం లాంటి సమస్యలు, వాటి లక్షణాలు - ఆయుర్వేద చికిత్స విధానం గూర్చి ప్రస్తుతం తెలుసుకుందాం.

## తలచుండ్రు

***వ్యాధి లక్షణాలు:*** తల వెంట్రుకలకు కావలసిన నూనె పదార్థాలు తలలో ఉన్న గ్రంథులు స్రవించనప్పుడు తలచర్మం పొడి బారుతుంది. దీనివలన తలలో చర్మం చిట్లిపోయి, మృత కణాలు తెల్లటి చుండ్రురూపంలో వెంట్రుకల మధ్యలో కనబడతాయి. దీనివల్లే దురద, వెంట్రుకలు ఊడిపోవటం జరుగుతుంది.



**గజ్జాకు, కోడి మురుసు:** ఈ మొక్క శాస్త్రీయనామం- పెటలిడియం బార్లీరియాయిడిస్. ఇది అకాంథేసి కుటుంబానికి చెందింది. ఈ మొక్క రాతినేల, రాళ్ళ మధ్యలో దొరుకుతుంది. దీని ఆకులు ఉపయోగపడతాయి. ఇవి నునుపైన నూగుని కలిగి ఉండి మెత్తగా ఉంటాయి.

**చికిత్సా విధానం-** గుప్పెడు పచ్చగా ఉన్న ఆకులని తీసుకొని, పసుపు చేర్చి మెత్తగా నూరి, వెంట్రుకల కుదుళ్ళకు పట్టించి 10 నిమిషాల తర్వాత, గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. ఇలా వారానికి ఒక్కసారి చొప్పున 2 నెలలు చేస్తే చుండ్రు పోయి, వెంట్రుకలు రాలడం తగ్గిపోతుంది.

కొద్దిమందికి ఈ ఆకుల వల్ల దురద వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మొదట కొద్ది మొత్తంలో వాడి చూసి సమస్య రానట్లయితే ఉపయోగించవచ్చు.

ఆముదాన్ని తల వెంట్రుకలకు పట్టించి, ఒక గంట తర్వాత వేడి నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గిపోయి, వెంట్రుకలు నిగనిగలాడతాయి.

దీనివలన వెంట్రుకలు కొద్దిగా ఎరుపు రంగులోకి మారతాయి. ఇలా ఇష్టం లేనివారు వేరే చికిత్సను ఉపయోగించవచ్చు.


**మందార :** ఈ మొక్క శాస్త్రీయనామం- హైబిస్కస్ రోజాసైనెన్సిస్. ఇది మాల్వేసి కుటుంబానికి చెందినది. ఈ మొక్కలో ఆకులు, పూలు ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** మందార ఆకులను కోడిగుడ్డుసొనతో కలిపి మెత్తగా నూరి తలకు పట్టించాలి. అర్ధగంట తర్వాత తలస్నానం చేస్తే చుండ్రు నుండి తక్షణ విముక్తి కలుగుతుంది.

మందార పూలను 150 గ్రాములు తీసుకొని, అరలీటరు కొబ్బరి నూనెలో వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత బట్టతో వడిబోసి, ఆ నూనెను నెలరోజుల పాటు తల వెంట్రుకల కుదుళ్ళకు పట్టించినట్లయితే చుండ్రు పూర్తిగా తగ్గిపోయి, వెంట్రుకలు చక్కగా దట్టంగా పెరుగుతాయి.

## జలుబు

***వ్యాధి లక్షణాలు*** - ఇది ఎక్కువగా వైరస్ వలన వస్తుంది. తుమ్మినప్పుడు, చీదినప్పుడు ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది. ముక్కు నుండి నీరు లేక పచ్చటి ద్రవం కారుతుంటుంది. తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కూడా ఉంటాయి.



**బండారు :** దీని శాస్త్రీయనామం - అడినా కార్డిఫోలియ. ఇది రూబియేసి కుటుంబానికి చెందినది. ఈ మొక్క ఎక్కువగా



Sthanika_BW_Dec11.indd 26 29/11/11 12:50 PM

అడవిలో పెరుగుతుంది. దీని ఆకులు పెద్దవిగా, హృదయాకారంలో ఉంటాయి. ఈ చెట్టు బెరడు ఉపయోగపడుతుంది.

**చికిత్సా విధానం:** 200 గ్రాముల పచ్చి బెరడు తీసుకొని, దీనిని 1 లీటరు నీటిలో వేసి బాగా వేడిచేయాలి. ఆవిరి బాగా వస్తున్నప్పుడు ఈ ఆవిరిని ముక్కుతో పీలిస్తే వెంటనే జలుబు, తలనొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. దీని ఆవిరి పీల్చేటపుడు కళ్ళకు తగలనీయకూడదు.

**మారేడు, బిల్వం:** దీని శాస్త్రీయనామం- ఏగిల్ మార్మిలాస్. ఇది రూటేసి కుటుంబానికి చెందినది. ఈ చెట్టు వేర్లు, ఆకులు ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** వేర్లను ఒక గుప్పెడు తీసుకొని, ఆకులను బాగా దంచి 1 లీటర్ నీటిలో మరిగించాలి. నిండా దుప్పటి కప్పుకొని ఈ ఆవిరిని బాగా పీలిస్తే జలుబు, తలనొప్పి త్వరగా తగ్గిపోతుంది.

**కారునెమ్మ, అడవినిమ్మ, ఎర్రమునుకుడు :** దీని శాస్త్రీయనామం-



అటలాంటియా మోనోఫిల్లా. ఇది రూటేసి కుటుంబానికి చెందినది. ఇది ఎక్కువగా అడవులలో పెరుగుతుంది. దీనిలో పూలు, కాయలు ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** గుప్పెడు పూలు, కాపచ్చి కాయలు రసం తీసుకొని 1 లీటర్ నీటిలో వేసి బాగా మరిగించి, ఆవిరిని పీల్చితే జలుబు త్వరగా తగ్గుతుంది.

**బలుసు, బలిసి:** దీని శాస్త్రీయ నామం- కాంథియం పర్విఫొరమ్. ఇది రూబియేసి కుటుంబానికి చెందినది. ఇది అన్ని రకాల అడవులలో, బీడు, బంజరు భూములలో పెరుగుతుంది. దీని కాయలు ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** జలుబు చేసి ముక్కు నుండి ద్రవాలు ఎక్కువగా కారుతున్నప్పుడు పండిన కాయలను 3-4 తిన్నట్లయితే జలుబు



త్వరగా తగ్గిపోతుంది. రోజులో ఒకసారి ఉదయం కానీ, సాయంత్రం కానీ తినవచ్చును.

## జ్వరం

**చందనం, శ్రీగంధము:** దీని శాస్త్రీయనామం -సాంటలం ఆల్బం. ఇది సాంటలేసి కుటుంబానికి చెందినది. ఇది ఎక్కువగా అడవులలో పెరుగుతుంది. బాగా ముదిరి చేవదేలిన కాండం సుగంధభరితంగా ఉంటుంది. వాణిజ్యరీత్యా ఈ కలప ఎంతో విలువైనది. ఈ చెట్టు బెరడు ఉపయోగపడుతుంది.

**తిప్పతీగ:** దీని శాస్త్రీయనామం- టీ నోస్పొరా కార్డిఫోలియ. ఇది మెనిస్పర్మేసి కుటుంబానికి చెందినది. ఇది ఎక్కువ అడవులలో, బంజరు భూములలో పెరిగే తీగమొక్క.



ఫలాలు పండిన తర్వాత ఎరుపు రంగులో గుత్తులుగా ఉండి ఆకర్షణీయంగా ఉంటాయి. ఆకులు హృదయకారంలో ఉంటాయి. దీనిలో వేర్లు, కాండం ఉపయోగపడతాయి.

**చికిత్సా విధానం:** గంధం చెట్టు బెరడు 100 గ్రాములు, తిప్పతీగె వేర్లు 50 గ్రాములు తీసుకొని 1 లీటర్ నీటిలో వేసి బాగా మరిగించాలి. ఆ నీరు దాదాపుగా పావు భాగం అయ్యేంత వరకు వేడిచేసి దించాలి. చల్లారిన తర్వాత ఈ కషాయాన్ని రోజుకు 1/2 గ్లాసు చొప్పున 6 రోజులు తీసుకుంటే జ్వరం ( విషజ్వరమైనా) తగ్గుతుంది. ఈ సమయంలో వంకాయ, గోంగూర, మాంసాహారం తినకూడదు.

## చర్మం పగలడం

- కొబ్బరినూనె గానీ, బాదం నూనె లేదా ఆలివ్ నూనె కానీ, లేదా ఈ మూడింటిని కలిపి, మన శరీరానికి స్నానానికి ముందు పది నిమిషాల సేపు మర్దన చేయాలి.
- కేవలం గోరు వెచ్చటి నీటితోనే స్నానం చేయాలి. స్నానానికి కాగేనీటిలో 'యూకలిప్టస్ చెట్టు' ఆకులను వేసి మరిగించి ఆ నీటితో స్నానం చేస్తే మంచిది.
- మొఖం మీద ప్యాక్‌లు ఈ కాలంలో పూయరాదు. అయితే, నూనె రాసిన మొఖం మీద ప్యాక్ వేయడం వల్ల చలికి చర్మం పగలకుండా, కోమలంగా ఉంటుంది.
- పుదీనా ఆకుల పొడి, కీరదోస రసం, లవంగం నూనె, ముల్తానా మట్టి, 2-3 చుక్కల రోజ్ వాటర్ కలిపి ముఖం, చేతులకు రాసుకొని 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. దీనితో చర్మం చాలా నిగారింపు వస్తుంది. పగలకుండా ఉంటుంది.

*- డా॥ మడిపల్లి నాగమణి*
*ఆయుర్వేద వైద్య నిపుణులు*



Sthanika_BW_Dec11.indd 27 29/11/11 12:50 PM



### విద్యాభివృద్ధిలో అధికారం

- మండల విద్యా కమిటీ చైర్మన్ హోదాలో పాఠశాల విద్యా కమిటీల పనితీరును సమీక్షించి తగు మార్గదర్శకత్వం వహించాలి.
- మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి.
- సాక్షర భారత్ కార్యక్రమంలో మండల లోక్ శిక్షా సమితి చైర్మన్‌గా మండల ప్రజా పరిషత్ నిర్వహించవలసిన బాధ్యతను చేపట్టాలి.

# మండల ప్రజాపరిషత్ ప్రత్యేకాధికారి విధులు - బాధ్యతలు

**ప్రస్తుతం రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ సంస్థల పాలకవర్గ పదవీకాలం పూర్తవడంతో వారిస్థానంలో వివిధ శాఖల అధికారులు ప్రత్యేకాధికారులుగా జి.ఓ.యం.ఎస్.నెం. 187 పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ (ఎలక్షన్స్ మరియు రూల్స్), తేది : 21.07.2011 ద్వారా నియమింపబడ్డారు.**

మండల ప్రజాపరిషత్ పరిపాలనా వ్యవహారాలను సక్రమంగా నిర్వహించడానికి ప్రత్యేకాధికారి నాయకత్వం వహిస్తారు. తమ కర్తవ్యాలను నిర్వర్తించడానికి వారికి ఈ అధికారాలు ఉన్నాయి.

### పరిపాలనా నియంత్రణ అధికారం

- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మొత్తం సిబ్బందిపై ప్రభుత్వ నిబంధనల మేరకు పరిపాలనా నియంత్రణాధికారం కలిగి ఉంటారు.
- మండల ప్రజాపరిషత్ రికార్డులన్నింటిని పరిశీలించవచ్చును.
- జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు పంపే ముఖ్యమైన ప్రతిపాదనలు ప్రత్యేకాధికారి ఆమోదంతో పంపాలి.
- సమీక్షా సమావేశాలకు అధ్యక్షత వహించి వివిధ కార్యకలాపాలను నిర్వహించే అధికారాన్ని కలిగి ఉంటారు.

### అత్యవసర పరిస్థితుల్లో అధికారం

- అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేకాధికారి యం.పి.డి.ఓ.తో సంప్రదించి ప్రజల సేవ లేక భద్రతకు సంబంధించిన ఏ నిర్మాణ పనినైననూ లేక అట్టి ఏ కార్యమునైనను చేయవలసినదిగా ఆదేశించవచ్చు.
- అయితే ప్రభుత్వం ఇచ్చిన ఏదేని ఉత్తరువును ఉల్లంఘించే ఏ నిర్మాణపు పనినైనను చేయవలసినదని లేక ఏ కార్యమునైనను చేయవలసినదని ఆదేశించరాదు.

### అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారం

- మండల ప్రజా పరిషత్ నిధులు, ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను తనిఖీ చేసి, అమలును సమీక్షించ వచ్చును.
- మండల పరిషత్ సాధారణ నిధుల నుండి రూ. 3 లక్షల నుండి 5 లక్షల అంచనా విలువకలిగిన పనులకు పరిపాలనా ఆమోదాన్ని ఇవ్వటం.
- మండల పరిషత్‌కు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్‌ను సమీక్షించి, ఆడిట్ సమాధానాలను పరిశీలించి ఆమోదించటం.
- మండల స్థాయిలో జరిగే బ్యాంకర్సు కన్సల్టేటివ్ కమిటీలో పాల్గొని బడుగువర్గాలకు మరింత రుణ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకొనవచ్చు.
- ల్యాండ్ అసైన్‌మెంట్ కమిటీ నందు మెంబరు హోదాలో భూమి పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించవచ్చు.
- మండల ఆహార సలహా కమిటీ సభ్యుని హోదాలో ప్రజా పంపిణీ వ్యవస్థను సమీక్షించవచ్చు.
- ప్రభుత్వం మండల పరిషత్‌కు బదిలీ చేసిన వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ శాఖల అంశాలకు సంబంధించిన అధికారులను సమావేశ పరచి, వారి కార్యక్రమాలను, ప్రగతిని తరచు సమీక్షించవచ్చు.
- సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను, అంగన్‌వాడీ కేంద్రాలను, మహిళా మండళ్ళను సందర్శించి తగు సూచనలు చేయవచ్చు.
- ఉపాధి కల్పనా కార్యక్రమాలలో నిబంధనల మేరకు కనీస వేతనాల అమలును సమీక్షించవచ్చు.
- లబ్ధిదారుల ఎంపికలో ముఖ్య పాత్ర వహించటం.
- గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారుల పనితీరును పర్యవేక్షించటం.
- అంతేగాక, సమయానుసారంగా జిల్లా కలెక్టర్ అప్పగించే బాధ్యతలను నిర్వర్తించటం.

**- బొల్లినేని శ్రీలక్ష్మి**
ఫ్యాకల్టీ మెంబర్, సిడిపిఓ.ఎ, ఎమ్ఆర్, అపార్డ్





# అపార్డ్ కీ కాప్ బలోపేతానికి 'ఇంటెల్' సంస్థ సహకారం

**ప్రజలలో సాధికారత పెంపొందింప చేయటానికి భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సాయంతో అపార్డు అమలు చేస్తున్న 'కీ కాప్' కార్యక్రమంలో భాగస్వామ్యులవటానికి అంతర్జాతీయ కంప్యూటర్ చిప్ తయారీసంస్థ ఇంటెల్ ముందుకు వచ్చింది.**

**వార్తల్లో 'అపార్డ్'**

ఈ మేరకు నవంబర్ 15, 2011 న ఇంటెల్ సంస్థతో అపార్డు ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం మేరకు కీ కాప్ కార్యక్రమ సమగ్ర సమాచారాన్ని నిక్షిప్తం చేయటానికి, సమాచార నిర్వహణను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించటానికి 'ఇంటెల్' సంస్థ 100 ల్యాప్‌టాప్‌లను అపార్డుకి అందచేస్తుంది. ఈ ఒప్పంద పత్రంపై అపార్డు కమీషనరు శ్రీ కె. చంద్రమౌళి, ఐ.ఏ.ఎస్, ఇంటల్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్, దక్షిణాసియా దేశాలలోని "ఇంటెల్ ఎహెడ్" కార్యక్రమ అధిపతి శ్రీ తాడిగడప శ్రీనివాస్‌లు సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా ఇంటెల్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కోసం అపార్డు చేసే కృషిని అపార్డ్ వెబ్‌సైట్ ద్వారా తెల్సుకుని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులవుదామని 'ఇంటెల్' సంస్థ భావించిందని, భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా యువత, ముఖ్యంగా మహిళలు ముందుకు రావటం ముదావహమని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చేసే మంచిపనుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు కంప్యూటరీ కరించేందుకు 'ఇంటెల్' ఇచ్చే కంప్యూటర్లు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ల్యాప్‌టాప్‌లకు ఇంటర్‌నెట్ సౌకర్యం పొందగలిగితే నేడు గ్రామాలలో కూడా నాణ్యమైన విద్యను పొందటానికి అవకాశముందని శ్రీనివాస్ అన్నారు.

ఇంటెల్ విద్య, వైద్య సేవల విభాగానికి చెందిన అతుల్ బెంగేరి మాట్లాడుతూ, అపార్డు కీ కాప్ కార్యక్రమానికి 'ఇంటెల్' సంస్థ అందచేసే సహాయం 'ఉడతాభక్తి'గా చేసే సహాయమని అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ద్విగుణీకృతం చేసేందుకు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లో యు.ఎన్.ఉమెన్ ప్రాజెక్ట్ అమలుకు ప్రణాళిక

**మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందిం చటం ద్వారా మరింత మెరుగైన పరిపాలనను అందించవచ్చనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఒక క్రొత్త కార్యక్రమాన్ని చేపట్టిన విషయం అందరికీ సుపరిచితమే.**

అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రాజెక్టు క్రింద ఎంపికచేయబడిన పైలట్ జిల్లాలైనటువంటి మహబూబ్‌నగర్, శ్రీకాకుళం మరియు విజయనగం జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు అవసరమైన ప్రణాళికను తయారుచేసే నిమిత్తం నవంబర్ 2-3 తేదీలలో అపార్డు నందు జిల్లా ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులతో ఒక వర్క్‌షాపు నిర్వహించబడినది.

ఈ వర్క్‌షాపునకు యు.ఎన్.ఉమెన్ తరపున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు చూస్తున్నటువంటి శ్రీ జాన్ బరోగ్యారీ, శ్రీరామారావు, డిప్యూటీ కమీషనర్, పంచాయతీరాజ్ మరియు శ్రీ బెల్, జాతీయస్థాయి పర్యవేక్షకులు (బి.ఆర్.జి.ఎఫ్. నిధులు) వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

వర్క్‌షాపు ముందుగా జిల్లా ప్రాజెక్టు అధికారుల ప్రెజెంటేషన్స్‌తో ప్రారంభమైంది. ఈ ప్రెజెంటేషన్స్‌లో వారు జిల్లాల మౌలిక స్వరూపం తాలూకు విషయాలను, కార్యక్రమం అమలుకు వారు ఎంచుకున్న విధానాలు, ఇతర అంశాలను వివరించడం జరిగింది.

తదుపరి యు.ఎన్. ఉమెన్ తరపున హాజరైనటువంటి శ్రీ జాన్ వారి సందేశాన్నిస్తూ, ఈ కార్యక్రమం మహిళలకు, తద్వారా పిల్లలకు ఎంతో ఉపయోగమైనదని, ఇందుకు సంబంధించిన నిధులు 30% జిల్లాలకు, 30% అపార్డుకు కేటాయించబడతాయని తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి సంబంధించినంత వరకు అట్టడుగు స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో చేసిన కృషిని అభినందిస్తూ, ఇటువంటి కృషిని తాను ఇంతవరకు ఎక్కడా చూడలేదని తెలియజేసారు.

శ్రీ రామారావు, డిప్యూటీ కమీషనర్, పంచాయతీరాజ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్ళడానికి ఒక ప్రణాళిక తయారు చేయవలసిన అవసరం ఎంతైనా వుందని, ఈ వర్క్‌షాపులో తయారుచేయబోయే ప్రణాళికను రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీకి సమర్పించవలసివుందని తెలియజేసారు.

తరువాత అపార్డు కమీషనర్ శ్రీ కె.చంద్రమౌళి తన విలువైన సందేశాన్నిస్తూ, ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం తప్పనిసరి అని తెలియజేస్తూ, శ్రీలంక వంటి దేశాలలోని మహిళలు, తాము మహిళలుగా పుట్టడమే ఒక పెద్ద ఆటంకంగా భావిస్తారని, అటువంటి స్థితి నుండి వారిని బయటకు తీసుకురావడానికి సమాజపరంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుందని తెలియజేసారు.



ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు అపార్డులోని నిపుణుల బృందం ఆధ్వర్యంలో తయారు చేయబడిన "సమభాగం" అనే లోగోను ఆవిష్కరించారు. "ఈ సమాజంలో సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో మాకూ సమాన భాగం కావాలి అని మహిళలు ఎలుగెత్తి చాటటాన్ని" ఈ లోగో తెలియజేస్తుంది.

ఈ లోగోలో వున్న వృత్తం భూమిని, మహిళ ముఖం సగభాగం అన్నింటా మాకు సమభాగం అనే అంశాలను తెలియజేస్తాయి. మరో విధంగా చెప్పాలంటే తరతరాల నుండి పితృస్వామ్య వ్యవస్థ ద్వారా అన్ని రంగాలలోనూ ఆధిపత్యం చెలాయిస్తున్న పురుషులకు సమానంగా మహిళలను కూడా ఆ స్థాయికి తీసుకురావటం, ఒక విధంగా స్త్రీ, పురుష సమానత్వానికి ఈ లోగో ప్రతీక.

## సమభాగం




**ఈ చిహ్నంలోని వృత్తాకారం మన భూగ్రహాన్ని సూచిస్తుంది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించని పితృస్వామ్య వ్యవస్థ ప్రధానంగా కల్గిన సమకాలీన ప్రపంచానికి గుర్తుగా ఈ వృత్తాకారం నిలుస్తుంది.**

వృత్తంలో పొందుపర్చిన మహిళల ముఖ భాగం ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో న్యాయబద్ధంగా తనకు దక్కవలసిన సమభాగాన్ని తనకు అందచేయాలని ప్రశ్నించే దృఢచిత్తం గల్గిన మహిళను ప్రతిబింబిస్తుంది.

ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలకు కూడా స్థానం కల్పించాలని నినదించే పరిణితి చెందిన మహిళని ఈ చిహ్నం స్థూలంగా ప్రతిబింబిస్తుంది.

లోగో ఆవిష్కరణ అనంతరం ఈ కార్యక్రమాన్ని త్వరిత గతిని ముందుకు తీసుకువెళ్ళడానికి అవసరమైన చక్కని ప్రణాళికను తయారు చేయడం ద్వారా మార్గం సుగమం అవుతుందని, ఈ కార్యక్రమానికి భారత్ నిర్మాణ్ వాలంటీర్ల తరహాలోనే "మహిళా సాధికారత వాలంటీర్ల" ను తయారు చేసినట్లైతే మరింత బాగుంటుందని తెలియజేసారు.

తరువాత ఆంధ్రప్రదేశ్‌లో యు.ఎన్.ఉమెన్ కార్యక్రమ అమలుకు రెండు దశల ప్రణాళికను తయారుచేయడం జరిగింది. గ్రామాలలో వార్డు/మహిళ/గ్రామసభల ద్వారా మహిళలో అవగాహన పెంపొందించేందుకుగాను గుర్తించబడిన మోటివేటర్లకు రెండు దఫాలుగా (శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు రెండింటికీ కలిపి 151 మంది) డిశంబర్, ఏప్రిల్ నెలల్లో అపార్డు నందు శిక్షణ యిచ్చుటకు నిర్ణయించబడినది. రీడింగ్ మెటీరియల్, మాడ్యూలు తయారీ బాధ్యతను సి.డి.పి.&ఎ స్వీకరించింది. శిక్షణానంతరం ఈ మోటివేటర్లు 6 నెలలపాటు గ్రామాలలో వార్డు/మహిళాసభలను నిర్వహించటం ద్వారా మహిళల్లో రాజకీయ చైతన్యం పెంపొందించి, వారు గ్రామసభలకు కూడా హాజరయ్యేలా చేయవలసివుంటుంది.

వీరితోపాటుగా "మహిళా సాధికారత వాలంటీర్ల"కు కూడా శిక్షణ నివ్వడం ద్వారా వారు గ్రామాలలో ముఖ్యంగా మహిళల సమస్యల పట్ల స్పందించి, కలసికట్టుగా తమ సమస్యలను పరిష్కరించు కొనేందుకు సహకరించాలని ఈ వర్క్‌షాపు నందు నిర్ణయించడం జరిగింది.

అంతేకాకుండా ఈ క్యాక్రమంలో ప్రస్తుతమున్న మహిళా ప్రజా ప్రతినిధులతో పాటు, రాబోయే ఎన్నికలలో పాల్గొనదలచిన మహిళలను కూడా భాగస్వాములను చేయుటకు నిర్ణయించబడినది. ■







# ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమంపై జాతీయ సమ్మేళనం

**గ్రామీణ ప్రజలను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్ది వారిలో ఐకమత్యాన్ని పెంపొందించటానికి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు దేశ వ్యాప్తంగా అమోఘమయిన, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త సంచాలకులు శ్రీ నితేన్ చంద్ర , ఐ.ఏ.ఎస్ అన్నారు. భారత్ నిర్మాణ్ వాలంటీర్ల వ్యవస్థను పటిష్టపరిచి, గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని శ్రీ నితేన్ చంద్ర అన్నారు. అసాధ్యమనుకున్న పనులను నేడు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు సుసాధ్యం చేసి చూపుతున్నారని అన్నారు.**

నవంబర్ 9 మరియు 10వ తేదీలలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో వివిధ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థల అధిపతులు, అధ్యాపకులతో జరిగిన జాతీయ సమ్మేళనంలో పాల్గొన్న శ్రీ నితేన్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వచ్చే 2012 మార్చినాటికి లక్షమంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లను తయారు చేయనున్నట్లు తెలియచేసారు. వామ పక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలలో ప్రతిజిల్లాకు 1000 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లను రూపొందించి ఆయా ప్రాంతాలలో కూడా అభివృద్ధిని వేగవంతం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ ఆలోచిస్తోందన్నారు. భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చేసే అద్భుతమైన కార్యక్రమాలను ప్లానింగ్ కమీషన్ కూడా గుర్తించినదని అన్నారు. వామపక్ష తీవ్రవాదం ప్రబలంగా ఉన్న ప్రాంతాలలో బి.ఎన్.వి. సేవలను వినియోగించుకొని ఆ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే



నిర్ణయాన్ని ప్లానింగ్ కమీషన్ తీసుకొన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన రాష్ట్రం నుండి పాల్గొన్న భారత్ నిర్మాణ్ వాలంటీర్ శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ, ఈ ల్యాబ్ టు ల్యాండ్ కీ క్యాప్ కార్యక్రమం గ్రామాలలో స్వచ్ఛంద సేవను ప్రేరేపించే విధంగా ఉన్నదని, దీనివల్ల ఎవరి గ్రామాన్ని వారు అభివృద్ధి చేసుకోవాలన్న భావన గ్రామ ప్రజలలో బలీయంగా నాటుకుంటోందని అన్నారు. స్వచ్ఛందంగా పనిచేయటానికి ఎటువంటి పదవులు అవసరం లేదని, ప్రజల కోసం పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని అన్నారు.

ఇతరుల కోసం పనిచేయటం ఆత్మ సంతృప్తినిస్తుందని, భారత్ నిర్మాణ్ వాలంటీర్ల స్వచ్ఛంద సేవతో గ్రామంలో పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార వినియోగం వంటి అంశాలలో ప్రజలలో దృక్పథాలలో గణనీయమైన మార్పు వస్తోందని శ్రీమతి కృష్ణవేణి తెలియచేసారు. అంతకుముందు రాష్ట్రంలో ల్యాబ్ టు ల్యాండ్  అమలు తీరుపై అపార్డు సి.ఎన్.ఆర్.ఎం. సెంటర్ హెడ్ హెచ్. కూర్మారావు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సభికులకు వివరించారు. మొత్తం 25 రాష్ట్రాల ప్రతినిధులు ఈ





కార్యక్రమంలో పాల్గొని ఆయా రాష్ట్రాలలో ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమం అమలు గూర్చి వివరించారు. 79 గ్రామాలలో 1800 పై చిలుకు  భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు శిక్షణ అందచేసి, దేశంలోనే అగ్రగామిగా నిలిచిన అపార్డుకు పలువురి ప్రశంసలు లభించాయి.

సమ్మేళనం రెండవరోజు కార్యక్రమంలో భాగంగా ప్రతినిధుల బృందం అస్సాం రాష్ట్రంలోని గుమోరియా సమితిలోని గుమోరియా గ్రామంలో ఏర్పాటు చేసిన భారత్ నిర్మాణ్‌వాలంటీర్ల సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థల అధిపతులు, అధ్యాపకులు, భారత్ నిర్మాణ్ వాలంటీర్లు తమ అనుభవాలను అస్సాం బి.ఎన్.విలతో పంచుకున్నారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న బి.ఎన్.వి. శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ, షెడ్యూల్డు కులానికి చెందిన తాను 2006-11 మధ్య గ్రామ సర్పంచ్‌గా పనిచేశానని, గ్రామసర్పంచ్‌గా పనిచేసే కాలంలో గ్రామస్తులను ఏకతాటిపై నడిపించటానికి, ప్రజలను సమీకరించటానికి చాలా శ్రమించాల్సి వచ్చిందని చెప్పారు. అయితే ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమం వల్ల తన గ్రామంలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు సేవలు అందుబాటులోకి రావటం సామాజిక సమీకరణ సులభమయ్యిందని అన్నారు. ఆగస్టు 2011తో తన పదవీ కాలం ముగిసిన తరువాత తాను కూడా భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా నమోదు కావటం జరిగిందని అన్నారు.

ఈ సందర్భంగా అపార్డు కమీషనర్ శ్రీ కె. చంద్రమౌళి మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా చీదేడు గ్రామంలో నాటిన ల్యాబ్ టు ల్యాండ్ బీజాలు నేడు వటవృక్షమై, ఆ ఛాయలో రాష్ట్రంలోని 79 ఈ గ్రామాలు అభివృద్ధిలో కొంగ్రొత్త పాఠాలు నేర్చుకుంటున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు దేశవ్యాప్తంగా పలువురి మన్ననలను పొందుతున్నాయన్నారు. చీదేడ్ గ్రామంలో కీక్యాప్ ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమం అమలులో నిర్మాణాత్మక పాత్రను పోషించిన భారత్ నిర్మాణ్ వాలంటీర్ వెంకటేష్‌ను సభకు పరిచయం చేశారు. భాషా సమస్య వల్ల వెంకటేష్ మాట్లాడలేకపోయినప్పటికీ, వెంకటేష్ చేసిన కృషిని అపార్డు కమిషనరు సభికులకు వివరించారు.

గ్రామంలో వైరిపక్షాలుగా ఉన్న 4 రాజకీయ పార్టీలను ఏకతాటిపై తెచ్చిన చీదేడ్ బి.ఎన్.వి.ల విజయగాథను అపార్డు కమీషనర్ సభికులకు వివరించారు.

కీకాప్ ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమంపై అపార్డు ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్‌ను శ్రీ నితేన్‌చంద్ర ఈ సందర్భంగా విడుదల చేసి, అంత మంచి బ్రోచర్‌ను రూపొందించినందుకు అపార్డ్‌ను అభినందించారు. మరల వచ్చే సమ్మేళనాన్ని జనవరిలో పూణేలో నిర్వహించాలని నిర్ణయించారు. ■



# ఇ - పంచాయితీ పోర్టల్‌పై పంచాయితీరాజ్ సిబ్బందికి శిక్షణ



**పంచాయితీరాజ్ సంస్థలలో పౌర సేవలను సులభతరం చేయటానికి, వేగవంతంగా అందచేయటానికి ఉద్దేశించిన ఇ - పంచాయితీ పోర్టల్‌పై పంచాయితీరాజ్ శాఖ సిబ్బంది, నేషనల్ ఇన్ఫర్మేటిక్సు సెంటర్ జిల్లా ఇన్ఫర్మేటిక్సు అధికారులకు శిక్షణా కార్యక్రమాలను అపార్డులో నిర్వహించారు. ది. 8-11-2011 నుండి 10-11-2011 మరియు 21-11-2011 నుండి 23-11-2011 వరకు రెండు బ్యాచ్‌లలో ఈ శిక్షణా కార్యక్రములను పంచాయితీరాజ్ కమీషనర్ వారి కార్యాలయం పర్యవేక్షణలో నిర్వహించారు.**

నేషనల్ పంచాయితీ పోర్టల్ నిర్వహణ, ఇ - పంచాయితీ పోర్టల్ నిర్వహణావిధానం, పంచాయితీ భౌతిక సమాచార నిర్వహణ, ప్రియాసాఫ్ట్, ప్లాన్‌ప్లస్ సాఫ్ట్‌వేర్, తదితర అంశాలపై ఎన్ఐసి నిపుణులు శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అవగాహన కలుగచేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అపార్డ్ కమీషనర్ శ్రీ కె. చంద్రమౌళి మాట్లాడుతూ, కంప్యూటర్ల వినియోగం వల్ల సేవలలో పారదర్శకత పెరగటమే కాక జవాబు దారీ తనం కూడా పెరుగుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంచాయితీరాజ్ సంస్థలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలలో కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి. ఆర్. జి.ఎఫ్ కన్సల్టెంటు డి. రామకృష్ణ మాట్లాడుతూ, బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాలో ప్రణాళికా రూపకల్పన "ప్లాన్ ప్లస్" కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీ రామారావు, ఛీఫ్ అకౌంట్సు అధికారి కె. రాజశేఖరరావు, అపార్డు సి.జి.పి. కేంద్ర అధిపతి ప్రొ. సూర్యనారాయణ రెడ్డి, ఎన్.ఐ.సి నుండి స్వాతి, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమ ఏర్పాట్లను అపార్డు ఐ.టి.ఇ.జి సెంటర్ హెడ్ కుమార్ నిర్వహించారు. ■








# బడుగు, బలహీనవర్గాలు, దళితులు అభ్యున్నతికి ఎనలేని సేవ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## రచ్చబండ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి మాణిక్య వరప్రసాద్

**కృష్ణాజిల్లా పామర్రులో మండలంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బడుగు ప్రజల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రాజీవ్ యువకిరణాలు, ఇందిర జలప్రభ, ఇందిరా క్రాంతి పథం, స్త్రీ నిధి, వృద్ధాప్య, వికలాంగ వితంతు పింఛనులు, 1 రూపాయకే కిలో బియ్యం, ఇందిరమ్మ పథకం క్రింద నివాస గృహాలు అర్హులందరికీ అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడా అమలు కావటం లేదని అన్నారు. అనంతరం పామర్రు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పామర్రు మండలంలోని జుఝువరం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ, ఎలకుర్రు గ్రామంలో వికలాంగుల సంక్షేమ కోసం కెబిడి ట్రస్టు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.**

వివరాల్లోకి వెళితే, దళితుల అభ్యున్నతికి అంతకిభావంతో తుదిశ్వాస వరకు పాటుబడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. పామర్రు మండలంలోని జఝువరం దళితవాడలో ఏర్పాటు ఏసిన జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ది. 7-11-2011 సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల్లో మనోధైర్యం కల్పించిన మహానుభావుని జీవిత చరిత్రను దేశ నలుదిశలా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఇంకా అట్టడుగు స్థాయిలో ఉన్న దళితులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అమలు చేస్తున్న రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.


మానసిక వికలాంగ విద్యార్థుల అభివృద్ధి కోసం కేడీబీ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ రావు కొనియాడారు. మండలంలోని ఎలకుర్రు గ్రామంలో ట్రస్టు నిర్వహిస్తున్న మానసిక వికలాంగ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు నాడు దేశం కోసం ఎనలేని సేవ చేశారని, అదే స్ఫూర్తితో ఆయన వారసుడు, జాస్పర్ ఇండస్ట్రీస్ ఈడీ బాడిగ సుమంత్ తరపున మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ ట్రస్టు నిర్వహణ కోసం మంత్రి చేతుల మీదుగా లక్ష విరాళాన్ని నాగేశ్వరరావుకు అందజేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, పామర్రు ఏఎంసీ చైర్మన్ ఎం వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



నల్గొండ జిల్లా అనాజీపూర్ గ్రామంలో ప్రజలను చైతన్యపరుస్తున్న బి.ఎన్.వి.లు



ప్రజలను చైతన్యపర్చటానికి ర్యాలీ తీస్తున్న
పశ్చిమ గోదావరి జిల్లా పెద తాడేపల్లి బి.ఎన్.వి.లు





పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన
చిత్తూరు జిల్లా పాండురంగ పల్లె బి.ఎన్.వి.లు



హాస్టలు విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన
కల్పిస్తున్న కృష్ణాజిల్లా, ఈడ్పుగల్లు బి.ఎన్.వి.లు

Stha_DecSpread.indd 2 29/11/11 9:37 AM




చిత్తూరు జిల్లా కొటాల గ్రామంలో వైద్య శిబిర నిర్వహణలో తోడ్పాటు



కీ క్యాప్ కార్యక్రమం గురించి తెల్సుకుంటున్న
అఖిల భారత ఎన్.సి.సి. వాలంటీర్లు





విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంచుతున్న
ఆదిలాబాద్ జిల్లా బి.ఎన్.వి.లు

Stha_DecSpread.indd 3 29/11/11 9:37 AM








## అశీష్ కుమార్, దీపా కర్మాకర్ పేర్లు ఎప్పుడైనా విన్నారా?

# జిమ్నాస్టిక్స్

వినలేదు కదూ. అవును. వారి పేర్లు మీడియా వారి దృష్టిలో ఇంతరవకు పడలేదు. కాదు. మీడియా వారి దృష్టిలో పడేంతటి అదృష్టం వారికి ఇంకా కలగలేదు అనడం సబబు. జిమ్నాస్టిక్స్ విన్యాసాల్లో అద్భుతంగా ప్రతిభ ప్రదర్శిస్తున్న ఈ యువ క్రీడాకారులు నిజంగా భావి భారత జిమ్నాస్టిక్స్ తారలు అంటే ఆశ్చర్యపడనక్కరలేదు. ఇతర క్రీడల్లో ముఖ్యంగా క్రికెట్, టెన్నిస్ రంగాల్లో అయితే వారి గురించి ఈ పాటికి దేశవ్యాప్తంగా వాళ్ల పేర్లు మారుమోగిపోయేవి. బ్యాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్, జ్వాలా గుత్తా, టెన్నిస్ క్రీడలో సానియా మీర్జా, సోమ్‌దేవ్ ఎంతటి పేరు సంపాదించారో, అంతటి పేరు ప్రఖ్యాతులను భవిష్యత్తులో అశీష్, దీపా సొంతం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.











# లో కొత్త తారలు !



జిమ్నాస్టిక్స్ రంగంలో ప్రస్తుతం, చైనా, జపాన్, అమెరికా, రష్యా, ఇతర తూర్పు యూరోప్ దేశాలు అగ్రస్థానంలో ఉండగా మన దేశం, అట్టడుగున ఉంది. అయితే, గత ఏడాది న్యూఢిల్లీలో జరిగిన పదవ కామన్‌వెల్త్ గేమ్స్‌లో అశీష్ రెండు మెడల్స్ సాధించి (వాల్ట్ ఈవెంట్‌లో రజితం, ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో కాంస్యం) అందరినీ ఆశ్చర్యంలో ముంచివేశాడు. అంతర్జాతీయ స్థాయిలో జిమ్నాస్టిక్స్‌లో ఒక భారతీయుడు ఈ మాత్రం సత్తా చూపిన సందర్భం ఇంతవరకు లేదు. చాలా మంది నమ్మలేదు. కొంతమంది ఇదేదో అనూహ్యంగా దక్కిన విజయం అన్నారు. వారి ఆలోచన సరికాదని కొద్ది నెలల తరువాత చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో మరోసారి కాంస్యం గెలుచుకుని అశీష్ నిరూపించాడు.

జిమ్నాస్టిక్స్‌లో మన వాళ్ల ఎవరూ ఆశించడానికి కూడా సాహసం చేయని రంగంలో రైల్వే అధికారిగా పనిచేస్తున్న అశీష్ కృషి చేశాడు. ఫలితం సాధించాడు. తన విజయం గురించి మాట్లాడుతూ, 'మన దేశంలో ప్రతిభకు కొదవ లేదు. కష్టపడేందుకు ఎవరూ వెనుకాడడం లేదు. కాని వారికి తగినంత ప్రోత్సాహం లేదు. సరైన పరికరాలు లేవు. అంతర్జాతీయ వేదికలపై పాల్గొనేందుకు అవకాశాలు లభించడం లేదు. అదే పెద్ద ప్రతిబంధకంగా తయారైంది.' అని సమాధానమిచ్చారు. అంతే కాదు, 'అవకాశం ఇచ్చి చూడండి. సత్తా చూపిస్తాం' అంటూ సవాలు విసిరారు. సమర్థుడైన కోచ్ లేని పరిస్థితుల్లో రాణించడం చాలా కష్టం. అశీష్ అదృష్టం బాగుంది.



ద్రోణాచార్య స్థాయిలోని వ్లాడిమిర్ చెర్కోవ్ దగ్గర శిక్షణ పొందగలిగాడు. చెర్కోవ్ అమెరికాలో నివసిస్తున్న రష్యా క్రీడాకారుడు. గత ఏడాదే ఆయన భారతీయులకు శిక్షకుడుగా నియమితులయ్యారు. శిక్షణలో భాగంగా చెర్కోవ్ నిర్వహించిన సుదీర్ఘమైన శిబిరం అశీష్‌కు ఎంతగానో ఉపయోగపడింది. అశీష్ చైనా పోటీలకు బయలుదేరే సమయానికి అశీష్ విషయంలో ఎలాంటి అంచనాలు లేవు. అతడిపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఒకరకంగా ఇది అశీష్ సహజమైన తీరులో తన ప్రతిభను ప్రదర్శించగలిగాడు. కాంస్యం సాధించగలిగాడు. విదేశీ కోచ్‌ల వల్ల ప్రయోజనం ఉంటుందని అశీష్ విశ్వసిస్తున్నాడు. అందుకు కారణం - వారు అనుసరించే ప్రణాళిక, ఉపయోగించే సాంకేతిక పరికరాలు మెరుగైనవి కావడమే.

చిన్నతనంలోనే చెట్లు ఎక్కడం, ఎత్తైన ప్రాంతాల నుంచి ఎగిరి దూకడం వంటి విన్యాసాలు చేస్తున్న అశీష్‌ను గమనించని అతడి సోదరుడు రవికుమార్ అతనిలోని క్రీడాభిమానాన్ని గుర్తించాడు. అలహాబాద్ సమీపంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో చేర్పించాడు. కోచ్ డి. కె. రాథోర్ ప్రాథమిక శిక్షణ, తల్లి ప్రోత్సాహం, అశీష్ కృషి కలిసి ఎన్నో విజయాలు

# నడియా ... చిచ్చరపిడుగు !




జిమ్నాస్టిక్ క్రీడాకారుల గురించి చెబుతున్నప్పుడు ... నడియా కమెన్సీ పేరు తప్పక చెప్పుకోవాలి. రుమేనియాకు చెందిన ఈ బాలిక 1976 మాంట్రియల్ ఒలింపిక్స్‌లో సాధించిన ఘనకార్యం ఆ రోజు వరకు పురుషులు కాని, స్త్రీలు కాని ఎవరూ సాధించలేదు. అంతటి ఘనకార్యం ఆమె సాధించి ఇతరులకు మార్గదర్శకం అయింది. అప్పటికి ఆమె వయసు కేవలం 14 ఏళ్లు. సాధించిన పతకాలు మూడు స్వర్ణాలు.

అందుకుగాను వేదికపై ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ స్కోర్ బోర్డులో మరే క్రీడాకారుడికి ఇవ్వని రీతిలో 10 మార్కులు స్కోరు చూపింది. క్రీడా పరిభాషలో దీన్ని 'పర్‌ఫెక్ట్ టెన్' అంటారు. అప్పట్లో ఇంతటి స్కోరు లభించడం మానవమాత్రులకు సాధ్యం కాదనే భావన ఉండేది. ఆనాటికి ఈ బోర్డుపై పది స్కోరు చూపించే అవకాశమే ఉండేది కాదు. - 1:00 - అని చూపించేది. నడియా తరువాత మరెందరో ఈ స్కోరు సాధించారు. అందువల్ల ఇప్పుడు బోర్డుపై పది స్కోరు కనిపిస్తోంది. అనంతరం మాస్కో ఒలింపిక్స్‌లో (1980) రెండు స్వర్ణాలు గెలుచుకోవడంతో, 2000 సంవత్సరపు లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అకాడమీ ఎంపిక చేసిన శతాబ్దపు అథ్లెట్స్‌లో నడియా పేరుకు చోటు దక్కింది.

ఏడేళ్ల వయస్సులో కోచ్ బేలా కరోలీ దృష్టిని నడియా ఆకర్షించింది. ఆమె మంచి శిక్షణనిచ్చింది. దాంతో నడియా రుమేనియాలో ఎన్నో విజయాలు సాధించింది. 13 ఏళ్ల వయస్సులో ఉండగా నడియాను నార్వేలో జరిగిన యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో ప్రవేశపెట్టింది. పాల్గొన్న అన్ని పోటీల్లోను స్వర్ణం చేజిక్కించుకుంది. ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో మాత్రం రజితం దక్కింది. మాంట్రియల్ పోటీలకు ముందే న్యూయార్క్‌లోను, జపాన్‌లోను నడియా 'పర్‌ఫెక్ట్ టెన్' రికార్డులు సాధించింది.

1981లో నడియా జిమ్నాస్టిక్ ఫీల్డ్ నుంచి రిటైర్ అయింది. ఆ



సాధించిపెట్టాయి. ఈ క్రమంలోనే రాథోర్‌కు ద్రోణాచార్య నత్కారం అభించింది. ఈ విషయాలను అశీష్ స్వయంగా చైనా నుండి తిరిగి వచ్చిన తరువాత స్వయంగా చెప్పాడు.

2006లో సూరత్‌లో జరిగిన అసియా క్రీడల్లో అశీష్ కాంస్యం సాధించాడు. అప్పటివరకు మరెవరూ ఈ ఘనత సాధిచలేదు. ఆ పోటీల్లో 20 దేశాల ప్రతినిధులతో పోటీ పడి అశీష్ ఈ విజయం చేజిక్కించుకున్నాడు. ఆతరువాత, 2008, 2009, 2010 సంవత్సరాల్లో వరుసగా ఆల్ రౌండ్ ఇండివిడ్యుయల్ చాంపియన్‌షిప్ రూపంలో మూడు సార్లూ గోల్డ్ మెడల్స్ సాధించి హ్యాట్‌ట్రిక్ సాధించాడు.

ఇప్పుడు అతడి దృష్టి వచ్చే ఏడాది లండన్‌లో జరిగే ఒలింపిక్స్ పోటీలపై కేంద్రీకృతమైంది. ఈలోగా, టోక్యో (జపాన్) లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. లండన్‌లోను, బెల్జియంలోను కఠోర శిక్షణ పొందుతున్నాడు. శిక్షణ కారణంగా తనకు అభించిన అర్జున అవార్డు స్వీకారానికి కూడా హాజరుకాలేకపోయాడు. స్పిరిట్ ఆఫ్ స్పోర్టింగ్ అవార్డు ఎంపికలో ఇరవై ఏళ్ల అశీష్‌ను స్పోర్ట్స్‌మాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎన్నుకోవడం అశీష్ ప్రతిభకు నిదర్శనం.


ఇక దీపా కర్మాకర్ గురించి ... టీన్ ఏజ్ గర్ల్ ఈశాన్య రాష్ట్రాలకు చెందిన బాలిక. దేశంలోనే బెస్ట్ ఉమన్ జిమ్నాస్ట్‌గా ఎంపికైంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ దులాల్ కర్మాకర్ ఈ బాలిక తండ్రి. స్వయంగా ఆయన శిక్షణలో పూర్తి నైపుణ్యం సొంతం చేసుకుంది. కామన్‌వెల్త్, ఆసియా గేమ్స్, వరల్డ్ చాంపియన్‌షిప్, వరల్డ్ కప్ పోటీల్లో క్రమం తప్పకుండా పాల్గొన్న కారణంగానే ఆమె ఈ గుర్తింపు పొందింది. 2010లో తమిళనాడులో జరిగిన నేషనల్ సీనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగు స్వర్ణాలు, ఒక రజితం సాధించింది. అశీష్ తరహాలోనే లండన్‌లో జరగనున్న ఒలింపిక్స్‌పై దీపా దృష్టి సారించి, తర్ఫీదు పొందుతోంది. సరైన పరికరాలను అందిస్తే చైనా, జపాన్ బాలికలందరి పైనా విజయం సాధించగలననే ధీమాతో ఉన్న దీప, తనను ముందుకు నడిపిస్తున్న స్ఫూర్తి శిక్షకుడు బిశ్వేశ్వర్ నంది అని వినయంగా చెబుతోంది.

ఈ చిన్నారులు మన దేశ పతాకాన్ని ఆకాశంలో విహరింప జేయాలని ఆశిస్తూ ఆశీస్సులిద్దాం.

**- దాసు కేశవరావు**
**(అనువాదం: రామశేషు)**








సమయంలోనే ఆమె అమెరికా పర్యటనకు వెళ్లింది. అప్పటికే ఆమెకు శిక్షణ ఇచ్చిన కరోలీ, మరి కొందరు అమెరికా జట్టులో చేరిపోయారు. ఈ కారణాల వల్ల నడియమాపై రుమేనియా పాలకుల నిఘా తీవ్రమైంది. 1984 లాస్‌ఏంజిలిస్ ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతినిచ్చినా, ఆమె కదలికలపై నిరంతర నిఘా ఉండేది. అయితే రుమేనియా నియంత నికోలీ సెసెక్యూ పదవీచ్యుతికి దారి తీసిన 1989 నవంబర్ విప్లవానికి కొద్ది వారాల ముందు నడియా కూడా అమెరికా పక్షంలో చేరిపోయారు. అమెరికా పౌరసత్వం లభించింది. 1996లో అమెరికాకు చెందిన బార్ట్ కార్నర్‌ను రుమేనియాలోనే నడియా ఘనంగా వివాహం చేసుకుంది. 2000 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించేందుకు నడియాకు ఆహ్వానం అందింది. 1984 లోను, 2004లోను ఆమెకు ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ కమిటీ నుంచి ఒలింపిక్ ఆర్డర్ అవార్డు ప్రదానం చేసింది. ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నడియాకు స్థానం ఇచ్చారు. ప్రస్తుతం నడియా అమెరికాలో రుమేనియా గౌరవ కాన్సుల్ జనరల్‌గా వ్యవహరిస్తున్నారు.

# ఇది అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరం

## 2011



అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరాన్ని (International Year of Volunteers) వరుసగా జరుపుకుంటూ రావడం, 2011 నాటికి సరిగ్గా పది సంవత్సరాలు (ఐవైవీ+10) పూర్తవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛంద స్ఫూర్తిని మరింత ఎక్కువగా జ్వలింపజేసే కార్యక్రమంలో భాగస్వాములను చేయడమే ఐవైవీ+10 ముఖ్యోద్దేశం. 2001లో ప్రారంభమైన అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరం సాధించిన విజయాలను సంఘటితం చేసి మరింత ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేయడమే ఐవైవీ+10 ప్రధాన లక్ష్యం.

ఈ ఏడాది నిర్వహించనున్న అంతర్జాతీయ వాలంటీర్ల దశమ వార్షికోత్సవం సందర్భంగా... స్వచ్ఛంద కార్యకర్తలకు గుర్తింపు కావాలంటూ... ఐక్యరాజ్యసమితి వాలంటీర్ల కార్యక్రమం (యూఎన్వీ), ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా అంతర్జాతీయ వాలంటీర్ సంస్థలు ముక్తకంఠంతో కోరనున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి రెండు సర్వసభ్య సమావేశాలను కేవలం వాలంటీరిజానికే కేటాయించనున్నారు. ఇదే సమయంలో ప్రపంచంలో వాలంటీరిజంపై తొట్టతొలి నివేదికను విడుదల చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛంద కార్యకర్తల ఆధారంగా పనిచేసే సంస్థలు.... వాలంటీరిజం ప్రారంభకాల్లోని వైవిధ్యాన్ని గుర్తించడాన్ని, ప్రోత్సహించడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేయడం మాత్రమే కాకుండా తమ సేవలకు గుర్తింపు పొందిన అన్ని వయసులు, భిన్న నేపథ్యాలు కలిగిన వాలంటీర్లు రానున్న సంవత్సరంలో కూడా ఇదే విధమైన స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునివ్వాల్సి ఉంటుంది. ఈ వార్షికోత్సవానికి సంబంధించిన ఉత్సవాలు, కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించనున్నారు.

### నేపథ్యం

2001ని అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరం లేదా 'ఐవైవీ'గా ప్రకటించారు. స్వచ్ఛంద సేవలకు గుర్తింపు, నదుపాయాలు, నెట్‌వర్కింగ్, ప్రోత్సాహం అందించడం, (1997 ఐక్యరాజ్య సమితి






సాధారణ సభ తీర్మానం ఎ/ఆర్ఇఎస్/52/17) విస్తరించడమే దీని ముఖ్యోద్దేశం. 2001 చివరి నాటికి ఏర్పడిన 123 జాతీయ కమిటీలకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, వారి మద్దతుదార్లకు, ఇదే సమయంలో వాలంటీరిజం ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలపాలి. క్రమానుగతంగా తమకు అందిన నివేదికల ఆధారంగా ఐక్యరాజ్యసమితి సాధారణ సభ.... అంతర్జాతీయ వాలంటీర్ల సంవత్సరం పదో వార్షికోత్సవాన్ని (ఐవైవీ+10) 2011లో నిర్వహించాలంటూ (ఏ/ఆర్ఇఎస్/63/153) ప్రకటించడానికి దారితీసింది. ఐక్యరాజ్యసమితి స్వచ్ఛంద కార్యకర్తల కార్యక్రమాన్ని (యూఎన్వీ), ఐవైవీ+10లో అతి ముఖ్యమైనదిగా గుర్తించడం జరిగింది.

## ఐవైవీ+10 ముఖ్య లక్ష్యాలు

మనలో సాధారణంగా కనిపించే మానవత్వ వ్యక్తీకరణగా స్వచ్ఛంద సేవను పరిగణిస్తూ ఐవైవీ+10 వార్షికోత్సవాలను నిర్వహించనున్నారు. అంతేకాకుండా వీటిని నిర్వహించడానికి...

- పరస్పర గౌరవం, అవగాహన, పరస్పర నమ్మకం, సంఘీభావం, ఇచ్చిపుచ్చుకోవడం వంటి వాటిని ప్రోత్సహించడం.
- స్వచ్ఛంద కార్యకర్తలకు... విస్తృత ప్రాతిపదికన సమాజానికి ప్రయోజనకరంగా ఉండటం.
- మానవ హక్కులు, మానవాభివృద్ధికి దోహద పడటం.
- మిలీనియం అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి వీలుగా లక్షలాది మంది ప్రజల్లోని ఆత్మవిశ్వాసం, అనుకూల శక్తి, సృజనాత్మక శక్తులను వినియోగించడం.
- వాలంటీరింగ్ విధానాలు, మద్దతుగా చేపట్టే చట్టాలు, ఇతర మౌలిక సదుపాయాల్లో పౌరుల భాగస్వామ్యానికి అనువైన వాతావరణం కల్పించడం.



**ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం :** అంతర్జాతీయ భాగస్వాములు, ఐక్యరాజ్య సమితి సంస్థలు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వాలు, ఇతర సంస్థలు చేపట్టే ఉత్సవాలు, కార్యకలాపాల ఆధారంగా ఐవైవీ+10 గ్లోబల్ ఎజెండాను రూపొందిస్తారు. 2009 అక్టోబర్‌లో యూఎన్వీ ఏర్పాటు చేసిన భాగస్వాముల సంప్రదింపుల సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరించాల్సిన ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో 40 వరకు అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే వివిధ రకాల ఈవెంట్లకు యూఎన్వీ పూర్తి మద్దతిస్తుంది. వాటిల్లో కొన్ని:

- 2011 మధ్యలో వాలంటీరిజం, ఎండీజీలపై ప్రపంచవ్యాప్త సదస్సు నిర్వహణ.
- 2011 డిసెంబర్‌లో నిర్వహించే రెండు ఐక్యరాజ్యసమితి సదస్సులను కేవలం ఐవైవీ+ 10కు మాత్రమే కేటాయింపు.
- మొట్టమొదటి సారిగా 2011 ప్రపంచ వాలంటీరిజం నివేదిక ను రూపొందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం.
- 2011 డిసెంబర్ నెలలో "ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద కార్యకర్తలకు" సంబంధించిన మల్టీమీడియా ఫొటో ప్రదర్శన.

**డా॥ వి. శివశంకరప్రసాద్,**
ఫాకల్టీ, అపార్డ్



ఏ దేశ ప్రగతి అయినా, ఆ దేశంలోని మానవ వనరుల అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఈ అభివృద్ధికి బీజం సరైయిన సమయంలో వెయ్యకపోతే తరువాత చేసే ప్రయత్నాలు తగిన ఫలితాలు ఇయ్యవు. ప్రతి ప్రయత్నానికీ ప్రేరణ అవసరం. ఆ ప్రేరణే మనిషి వికాసానికి తోడ్పడుతుంది. మొదటి ఆరు సంవత్సరాల కాలం పిల్లల

# పిల్లల ప్రవర్తనపై పెరిగే వాతావరణ ప్రభావం

**జీవితంలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అందుకే తల్లిదండ్రులు పిల్లలను సరియైన వాతావరణంలో పెంచాలి. అంతే కాకుండా 3 నుండి 6 సం. వయస్సు పిల్లల శారీరక, ప్రజ్ఞా, సాంఘిక, ఉద్వేగాభివృద్ధులు చాలా త్వరితగతిన అభివృద్ధి చెందుతాయి.**

ఈ దశలో ఉన్నంత పెరుగుదల, వికాసం ఏ వయస్సులోను వుండదు. శాస్త్రజ్ఞుల ప్రకారం 50% తెలివితేటలు పిల్లలలో 5 సం. లోపు అభివృద్ధి చెందుతాయి. ఏదైనా అంశాన్ని చేయడం ద్వారా బాగా తెలుసుకోగల్గుతారు. అర్థం చేసుకొన్న తర్వాతే భాష ద్వారా, కదలికల ద్వారా వ్యక్తపరుస్తారు. తద్వారా విషయాన్ని గురించి ప్రత్యక్ష అనుభవాలను గుర్తుచేసుకోవడం వలన జ్ఞాపకశక్తి పెంపొందుతుంది. వారి సామర్థ్యానికి తగ్గట్టుగా స్వతహాగా కార్యక్రమాలు చేసుకోవడానికి వీలవుతుంది. కనుక తల్లిదండ్రులు పిల్లలను సరియైన వాతావరణంలో పెంచుతూ, మంచి, చెడుల విచక్షణను అందిస్తూ, సంఘం కట్టుబాట్ల ను అర్థం చేసుకొని తదనుగుణంగా ప్రవర్తించేటట్లు సహాయపడాలి.

పిల్లలకు చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు మంచి అలవాట్లను నేర్పించాలి. లేత మొక్కను వంచగలంగాని ముదిరిన మొక్కను వంచలేము. సరియైన ప్రవర్తన నేర్పకపోతే పెద్దయ్యాక నేర్పించటం చాలా కష్టం. పిల్లల ప్రవర్తన వారు పెరిగే వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది. సమూహంలో మనుష్యులతో మెలగటం, పెద్దవారిని గౌరవించటం, తప్పొఒప్పులు తెలుసుకోవటం, అలాగే దౌర్జన్యంగా వ్యవహరించటం, సిగ్గుపడటం మొదలగునవన్నీ కూడా పెరిగిన వాతావరణంపై ఆధారపడి ఉంటాయి.

**దొరతిహోల్జ్ (DorthyHoltz) మానసిక శాస్త్రవేత్త, పిల్లలు పెరిగే వాతావరణం, పిల్లల ప్రవర్తన గురించి ఈ క్రింది విధంగా వివరించారు. అది ఏమనగా :**

- విమర్శలతో పెరిగే పిల్లలు ఎలా ఖండించాలో నేర్చుకుంటారు.
- కక్ష, అన్యాయలతో పెరిగే పిల్లలు... సిగ్గుగా ఉండడం నేర్చుకుంటారు.
- అవమానంతో, దిగులుగా పెరిగే పిల్లలు... తప్పు చేస్తున్నట్లు భావించడం నేర్చుకుంటారు.
- ప్రోత్సాహంతో పెరిగే పిల్లలు... ధృఢ విశ్వాసాన్ని అలవరచుకుంటారు.
- ఓపికతో పెరిగే పిల్లలు.... సహనంగా ఉండడం నేర్చుకుంటారు.
- పొగడ్తలతో పెరిగే పిల్లలు.... మెచ్చుకోవడం నేర్చుకుంటారు.
- నిష్పక్షపాతం, నిజాయితీతో పెరిగే పిల్లలు.... న్యాయంగా ఉండటం అలవరచుకుంటారు.
- ఆమోదంతో, సహాయంతో పెరిగే పిల్లలు.... తనను తాను ఇష్టపడడం నేర్చుకుంటారు.
- భద్రతతో పెరిగే పిల్లలు.... నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచుకుంటారు.
- స్నేహంతో, అంగీకారంతో పెరిగే పిల్లలు.... ప్రపంచంలో ప్రేమను వెతుక్కోవడం నేర్చుకుంటారు.

కనుక పిల్లలను స్నేహపూర్వకంగా, అంగీకారంతో, భద్రతతో, ఆమోదంతో, నిష్పక్షపాతంతో, నిజాయితీతో, ప్రోత్సాహంతో, ఓపికతో పెంచిన ఎడల పిల్లలలో మంచి ప్రవర్తన ఏర్పడుతుంది. అంతేకాక సమాజంలో మంచి పౌరులుగా మెలిగే అవకాశం ఉంటుంది.

**పిల్లలు మంచి ప్రవర్తనను అలవరచు కోవడానికి కొన్ని సలహాలు**

- పిల్లలు తప్పుచేసినప్పుడు వారిని తల్లిదండ్రులకు దూరంగా నిలబెట్టాలి. ఈ పద్ధతి వలన చాలామంది పిల్లలలో మార్పు కనిపిస్తుంది.
- పిల్లలు ఏదైనా మంచి పని చేసినపుడు కొప్పడటం, వారి తప్పును వారికి తెలియచెప్పటం చేయాలి.
- పిల్లలు ఏదైనా తప్పుచేస్తే తల్లిదండ్రులు వారిని శిక్షించే కన్నా మాట్లాడకుండా ఉంటే మంచిది.
- పిల్లలు ఏదైనా మంచి పని చేసినపుడు మెచ్చుకోవటం, లేదా చిన్న చిన్న బహుమతులు ఇవ్వటం చేయాలి. దీని వలన మంచి ప్రవర్తనను మళ్ళీ మళ్ళీ చేయటానికి ప్రయత్నిస్తారు.
- పిల్లలకు తల్లిదండ్రులంటే చాలా ఇష్టం. కాబట్టి ప్రేమతో వారికి మంచి చెడుల గురించి తెలియచెప్పాలి.
- తల్లిదండ్రులు అవలంబించే క్రమశిక్షణ పద్ధతి నిబద్ధత కలిగి ఉండాలి.
- వేరే పిల్లలతో మీ పిల్లలను పోల్చవద్దు, వాళ్ళలో ఉన్న ప్రత్యేకతను గుర్తించండి.
- మీ పిల్లలు మంచి లక్షణాలు నేర్చుకోవాలంటే మీరు మార్గ దర్శకులుగా ఉండాలి.
- పిల్లలను శిక్షించే ముందు వారిని ఎందుకు శిక్షిస్తున్నారో తెలియజేయండి.
- ఎక్కువ పద్ధతులను / నియమాలను పెట్టకూడదు.
- పిల్లల్లో ఉన్న మంచి లక్షణాలను ప్రోత్సహించాలి.
- పిల్లల్లో మానవత, నైతిక విలువలను పెంపొందించినట్లయితే బాధ్యత కలిగిన పౌరులుగా పెరుగుతారు.

- డా॥ నస్రీన్ బాను (సీనియర్ శాస్త్రవేత్త ),
- శ్రీమతి. కె.ఉషారాణి (రీసర్చ్ అసోసియేట్)
అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం, గృహ విజ్ఞానం (శిశు సంవర్ధనా విభాగం)



# విపత్తు నిర్వహణ చట్టం - 2005

**ఈ చట్టాన్ని విపత్తు నిర్వహణ చట్టం - 2005 గా వ్యవహరించవచ్చు. ఇది భారత దేశమంతటికీ వర్తిస్తుంది.**

**విపత్తు నిర్వహణ చట్టం - 2005 అదే ఏడాది డిసెంబర్ 23న భారత రాష్ట్రపతిచే ఆమోదించబడి, సెక్షన్-1లో 26.12.2005న ప్రచురించబడినది.**

## నిర్వచనాలు

విపత్తు అంటే, ప్రభావిత ప్రాంతంలోని జనసముదాయం తట్టుకోలేనంత పరిమాణం గలదై గణనీయమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం, విధ్వంసం, పర్యావరణ నష్టం, ప్రకృతి సంబంధమైన, మానవకృత కారణాలు, ప్రమాదాలు, నిర్లక్ష్యం వలన కలిగే ఘోర విపత్తు, దుర్ఘటన.

★ జిల్లా అథారిటీ (District Authority) అంటే సెక్షన్ - 25 లో సబ్ సెక్షన్ (1) ననుసరించి ఏర్పాటు చేయబడిన జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ.

★ జిల్లా ప్రణాళిక (District Plan) అంటే సెక్షన్-31ననుసరించి జిల్లా విపత్తు నిర్వహణకై తయారుచేయబడిన ప్రణాళిక.

★ స్థానిక అథారిటీ (Local Authority ) అనే పదంలో పంచాయితీ రాజ్ సంస్థలు, మున్సిపాల్టీలు, జిల్లా బోర్డు, కంటోన్మెంటు బోర్డు, పట్టణ ప్రణాళిక అథారిటీ లేక జిల్లా పరిషత్తు, అత్యవసర సేవలందించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టరీత్యా పౌరసేవల నియంత్రణ, నిర్వహణల నిహితం చేయబడి ఏ పేరుతోనైనా పిలువబడే ఏ ఇతర సంస్థ లేక అథారిటీయైనా చేరి ఉంటుంది.

★ జాతీయ కార్యనిర్వహణ కమిటీ ఏర్పాటు (Constitution of National Executive Committee)

**సబ్ కమిటీల ఏర్పాటు (Constitution of Sub-Committees)**

★ జాతీయ కార్యనిర్వహణ కమిటీ తను అవసరమని భావించినప్పుడు, తన విధులు సమర్థవంతంగా నిర్వర్తించటానికి, ఒకటి లేదా అంతకుమించిన సబ్ కమిటీలను ఏర్పాటు చేయవచ్చు.

★ జాతీయ కార్యనిర్వహణ కమిటీ, సబ్ సెక్షన్ (1)లో ప్రస్తావించిన సబ్ కమిటీ ఛైర్ పర్సన్‌ను తమ సభ్యులలో నుండి నియమించుకోవాలి.

**సహాయంలో కనీస ప్రమాణాలకు మార్గదర్శకాలు**
**Guidelines for Minimum Standards of Relief**

★ జాతీయ అథారిటీ, విపత్తుకు గురైన వ్యక్తులకు అందించవలసిన సహాయం

★ ఆశ్రయం, ఆహారం, త్రాగునీరు, వైద్య సంరక్షణ (మెడికల్ కవర్), పారిశుధ్యం సంబంధించి సహాయ శిబిరాల్లో అందించవలసిన కనీస అవసరాలు. (Minimum Requirements).

★ వితంతువులకు, అనాధల కోసం చేయవలసిన ప్రత్యేక ఏర్పాట్లు.

★ ప్రాణ నష్టం కారణంగా చేసే ఉదార సహాయం, ఇండ్లకు వాటిల్లిన నష్టానికి, జీవనాధారాల పునరుద్ధరణకు చేసే సహాయం.

★ అవసరమైన ఏ ఇతర సహాయమైనా.

**అప్పులు తీర్చటం వగైరాలకు సహాయం (Relief in loan repayment etc.,)**

★ జాతీయ అథారిటీ, తీవ్ర స్థాయి విపత్తు సంభవించినప్పుడు, విపత్తుకు గురియైన వ్యక్తులకు అప్పులు తీర్చటంలో సహాయమందించటానికి లేక సముచితమైన రాయితీ నిబంధనలతో కొత్త అప్పుల మంజూరీకి సిఫారసు చేయవచ్చును.

## రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ స్థాపన

(1) ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, సెక్షన్-3 నందలి సబ్‌సెక్షన్ (1) ననుసరించి ప్రకటన జారీ అయిన తరువాత వీలైనంత త్వరలో అధికార



Sthanika_BW_Dec11.indd 17 29/11/11 12:50 PM

గెజెట్‌లో ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనలో నిర్దిష్ట పరిచిన పేరుతో రాష్ట్రానికి, రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీని స్థాపించాలి.

(2) రాష్ట్ర అథారిటీ, ఛైర్‌పర్సన్, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయమైన విధంగా తొమ్మిది మందికి మించని సభ్యులను కలిగి ఉండాలి. నిబంధనలు అన్యధా ఏర్పాటు చేస్తే తప్ప రాష్ట్ర అథారిటీ ఈ క్రింది సభ్యులతో కూడి ఉంటుంది.

ఎ. పదవీరీత్యా ఛైర్‌పర్సన్‌గా ఉండే రాష్ట్ర ముఖ్యమంత్రి.

బి. ఎనిమిది మందికి మించకుండా, రాష్ట్ర అథారిటీ ఛైర్‌పర్సన్‌చే నామినేట్ చేయబడే ఇతర సభ్యులు.

సి. పదవీరీత్యా ఛైర్‌పర్సన్ అయిన రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ ఛైర్మన్.

(3) రాష్ట్ర అథారిటీ ఛైర్‌పర్సన్, సబ్ సెక్షన్ - (2) యొక్క క్లాజ్ (బి) క్రింద నామినేట్ చేయబడిన సభ్యులలో ఒకరిని రాష్ట్ర అథారిటీ వైస్ ఛైర్‌పర్సన్‌గా నామ నిర్దేశం (Designate) చేయవచ్చు.

(4) పదవీరీత్యా, రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ ఛైర్‌పర్సన్, రాష్ట్ర అథారిటీకి ప్రధాన కార్య నిర్వహణాధికారిగా ఉంటారు.

## రాష్ట్ర ప్రణాళిక

★ ప్రతి రాష్ట్రానికి విపత్తు నిర్వహణ కోసం 'రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక' అని పిలువబడవలసిన ప్రణాళిక ఒకటి ఉండాలి.

★ రాష్ట్ర ప్రణాళిక, రాష్ట్రకార్య నిర్వహణ కమిటీ చేత, జాతీయ అథారిటీ నిర్ధారించిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ యుక్తమని భావించిన విధంగా స్థానిక అథారిటీలు, జిల్లా అథారిటీలు, ప్రజా ప్రతినిధులతో సంప్రదించిన తరువాత తయారు చేయబడాలి.

### జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ ఏర్పాటు

(1) ప్రతి రాష్ట్ర ప్రభుత్వము, సెక్షన్-14 నందలి సబ్‌సెక్షన్ (1) క్రింద అధికార రాజపత్రంలో ప్రకటన ద్వారా, ప్రకటన జారీ చేసిన తరువాత వీలైనంత త్వరలో, ఆ ప్రకటనలో నిర్దిష్టపరచిన పేరు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాలి.

(2) జిల్లా అథారిటీ, ఛైర్‌పర్సన్, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా, ఏడుగురికి మించని ఇతర సభ్యులను కలిగిఉండాలి. నియమాలు అన్యధా పొందుపరచనిచో అది క్రింద వారిని కలిగిఉండాలి.

★ జిల్లా కలెక్టరు, లేక జిల్లా మేజిస్ట్రేట్ లేక డిప్యూటీ కమీషనర్-ఎవరైతేవారు-పదవీరీత్యా (Ex-Officio)

★ పదవీరీత్యా కో-ఛైర్‌పర్సన్‌గా ఉండవలసిన స్థానిక అథారిటీచే ఎన్నుకోబడిన ప్రతినిధి.

★ అయితే రాజ్యాంగపు ఆరవ షెడ్యూలులో ప్రస్తావించబడిన గిరిజన ప్రాంతాల్లో స్వయంపాలక (Autonomous) జిల్లా కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు పదవీరీత్యా కో-ఛైర్‌పర్సన్‌గా ఉంటారు.

(సి) జిల్లా అథారిటీ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

(డి) పోలీసు సూపరింటెండెంటు - పదవీరీత్యా

(ఇ) జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసరు - పదవీరీత్యా

(ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడవలసిన ఇద్దరికి మించని జిల్లా స్థాయి ఇతర అధికారులు.

(3) జిల్లా పరిషత్తు ఉన్న చోట దాని ఛైర్‌పర్సన్, జిల్లా అథారిటీ కో-ఛైర్‌పర్సన్‌గా ఉండాలి

(4) రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీతం చేసినట్టి అధికారాలు చెలాయించడానికి, విధులు నిర్వర్తించడానికి, జిల్లా అథారిటీ ప్రధానం చేసే ఇతర అధికారాలు చెలాయించడానికి, విధులు నిర్వర్తించడానికి, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు సంబంధించిన అదనపు కలెక్టరు లేక అదనపు జిల్లా మేజిస్ట్రేటు లేక అదనపు డిప్యూటీ కమీషనర్ - ఎవరైతే - హోదాకు తగ్గని అధికారిని జిల్లా అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఉండేట్లు నియమించాలి.

### జిల్లా అథారిటీ ఛైర్‌పర్సన్ అధికారాలు

★ జిల్లా అథారిటీ ఛైర్‌పర్సన్, జిల్లా అథారిటీ సమావేశాలకు అధ్యక్షత వహించడానికి అదనంగా జిల్లా అథారిటీ ప్రధానం చేసినట్టి అధికారాలను కర్తవ్యాలు నిర్వర్తించాలి.

★ జిల్లా అథారిటీ ఛైర్‌పర్సన్, అత్యవసర సమయంలో, జిల్లా అథారిటీ యొక్క అన్నీ లేక కొన్ని అధికారాలను ఉపయోగించే అధికారం కలిగి ఉంటుంది. అయితే అట్టి అధికారాన్ని ఉపయోగించటం జిల్లా అథారిటీచే కార్యానంతర ఆమోదానికి (ex-post facto ratification) లోబడి ఉంటుంది.

★ జిల్లా అథారిటీ లేక జిల్లా అథారిటీ ఛైర్‌పర్సన్ వ్రాత పూర్వకంగా, సాధారణ (General) లేక ప్రత్యేక (Special) ఉత్తర్వు ద్వారా, సబ్ సెక్షన్ (1) లేక (2)నందలి దాని లేక అతని అధికారాలు, కార్య విధులు, ఏది వర్తిస్తే అది జిల్లా అథారిటీ ముఖ్యకార్య నిర్వహణాధికారి (Chief Executive Officer of the District Authority) ఏవైనా షరతులు, పరిమితులు వున్నచో దానికి లోబడి, అది లేక అతను యుక్తమని భావించిన విధంగా ప్రదానం చేయవచ్చు.

## జిల్లా ప్రణాళిక

(1) రాష్ట్రంలో ప్రతి జిల్లాకు విపత్తు నిర్వహణకై ఒక ప్రణాళిక ఉండాలి.

(2) రాష్ట్రఅథారిటీచే ఆమోదించబడవలసిన రాష్ట్రప్రణాళిక జిల్లా అథారిటీ చేత స్థానిక అథారిటీలను సంప్రదించిన తరువాత, జాతీయ ప్రణాళిక, రాష్ట్ర ప్రణాళికలను దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలి.

ఈ సెక్షన్ ప్రతి జిల్లాకు విపత్తు నిర్వహణకు ఒక ప్రణాళిక ఉండవలసినదిగా నిర్దేశిస్తున్నది. అట్టి ప్రణాళిక స్థానిక అథారిటీలతో సంప్రదించిన మీదట జాతీయ ప్రణాళిక, రాష్ట్ర ప్రణాళికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అథారిటీచే తయారు చేయబడాలని నిబద్ధీకరించబడింది. జిల్లా ప్రణాళిక రాష్ట్ర అథారిటీచే ఆమోదించబడాలని కూడా నిబంధనలో ఉంది.

### రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు

★ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ డిపార్ట్‌మెంట్లు, రాష్ట్ర అథారిటీ, జిల్లా అథారిటీ, స్థానిక అథారిటీలు ఇతర ప్రభుత్వేతర సంస్థల కార్యకలాపాల సమన్వయం.

★ విపత్తు నిర్వహణలో జాతీయ అథారిటీ, జాతీయ కార్యనిర్వహణ కమిటీ, రాష్ట్ర అథారిటీ, రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ, జిల్లా అథారిటీలకు అందించే సహకారం, వాటికి చేసే సహాయం.

★ విపత్తు నిర్వహణలో భారత ప్రభుత్వ మినిస్ట్రీలు లేక డిపార్ట్‌మెంట్లు



Sthanika_BW_Dec11.indd 18 29/11/11 12:50 PM

కోరిన విధంగా లేక తను ఇతరత్ర సముచితమని భావించిన విధంగా వాటితో సహకరించటం, వాటికి సహాయపడటం.

* విపత్తు నివారణ, ఉపశమనం, పాటవనిర్మాణం, సంసిద్ధతా చర్యలకు రాష్ట్ర ప్రణాళిక, జిల్లా ప్రణాళికలలోని నిబంధనల ననుసరించి రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంట్లచే నిధుల కేటాయింపు.
* విపత్తు నివారణ లేక ఉపశమనచర్యలు రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంట్లు తమ అభివృద్ధి ప్రణాళికలు, ప్రాజెక్టులలో ఏకీకరణ చేయటానికి కట్టుదిట్టం చేయటం.
* వివిధ విపత్తులకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల దుర్బలతను తగ్గించే లేక ఉపశమింపజేసే చర్యలను రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో ఏకీకరణచేయటం.
* జాతీయ అథారిటీ, రాష్ట్ర అథారిటీలు విధించిన మార్గదర్శక సూత్రాల ననుసరించి రాష్ట్రంలో వివిధ డిపార్ట్‌మెంట్ల విపత్తు నిర్వహణ ప్రణాళికలు తయారు చేసేటట్లు నిశ్చయపర్చటం.
* తగినన్ని హెచ్చరిక సాధనాలు కమ్యూనిటీల స్థాయి వరకు స్థాపించటం.
* రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ డిపార్ట్‌మెంట్లు జిల్లా అథారిటీలు సరియైన సంసిద్ధత చర్యలు తీసుకొనేటట్లు జాగ్రత్త వహించటం.
* విపత్తు సమయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ డిపార్ట్‌మెంట్ల వనరులు ఎటువంటి విపత్తుకుగాని ప్రభావవంతమైన ప్రతి స్పందన, రక్షణ, సహాయానికై, జాతీయ కార్యనిర్వహణ కమిటీ లేక రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ లేక జిల్లా అథారిటీ, దేనికైతే దానికి, అందుబాటులోనుండునట్లు జాగ్రత్త వహించాలి.

ఏదైనా విపత్తు బాధితులకు పునరావాసం, పునర్నిర్మాణపు సహాయం అందించాలి.

## స్థానిక అథారిటీలు

**స్థానిక అథారిటీ కార్యవిధులు (Functions of the Local Authorities)**

జిల్లా అథారిటీ ఆదేశాలకు లోబడి ఒక స్థానిక అథారిటీ చేయ వలసిన దేమనగా -

* తన అధికారులు, ఉద్యోగులు విపత్తు నిర్వహణకు తర్ఫీదు పొందేటట్లు చూడటం.
* విపత్తు నిర్వహణకు సంబంధించిన వనరులు ఏ విపత్తు భీతావహ పరిస్థితి లేక విపత్తు సందర్భంలోనైనా వెంటనే అందుబాటులో ఉండేటట్లు చూడటం.
* దాని క్రింద లేక దాని పరిధిలోని నిర్మాణపు ప్రాజెక్టులన్నీ, జాతీయ అథారిటీ, రాష్ట్ర అథారిటీ, జిల్లా అథారిటీలు విపత్తు నిరోధానికి, ఉపశమనానికి విధించిన ప్రమాణాలు, ప్రామాణిక వివరణల ననుసరించి ఉండే విధంగా చూడటం.
* పీడిత ప్రాంతంలో సహాయక, పునరావాస, పునర్నిర్మాణ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రణాళిక, జిల్లా ప్రణాళికల ననుసరించి నిర్వర్తించటం.
* స్థానిక అథారిటీ విపత్తు నిర్వహణ పరమైన ఇతర చర్యలు తీసుకొనవచ్చు.

## జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం

విపత్తు పరిస్థితిని ఎదుర్కొనేందుకు నైపుణ్యపు ప్రతి స్పందన (Specialist Response) నిమిత్తం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని ఏర్పాటు చేయాలి. అట్టి దళం, ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి, నిర్ణీతం చేయబడిన విధంగా ఏర్పర్చబడాలి. దళ సభ్యుల సర్వీసు నిబంధనలు - క్రమశిక్షణ నిబంధనలతో సహా, నిర్ణీతం చేయ బడినట్లుండాలి.

## ఫైనాన్సు, అకౌంట్లు, ఆడిట్

**జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి**

**(National Disaster Response Fund)**

(1) కేంద్ర ప్రభుత్వం అధికార రాజ పత్రం (Official Gazette) లో ప్రకటన ద్వారా బెదిరించు విపత్తు పరిస్థితి (Disaster Threatening Situation) లేదా విపత్తు ఎదుర్కొనడానికి జాతీయ ప్రతి స్పందన నిధి అనే ఒక నిధిని ఏర్పాటు చేయవచ్చు.

* రాష్ట్ర ప్రభుత్వంతో నిధుల స్థాపన (Establishment of funds by State Government)
* రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర అథారిటీ, జిల్లా అథారిటీలు ఏర్పాటు చేస్తూ ప్రకటన జారీ అయిన వెంటనే ఈ చట్టం నిమిత్తం, ఈ క్రింది నిధులు స్థాపించాలి.
* రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (State Disaster Response Fund)
* జిల్లా విపత్తు ప్రతి స్పందన నిధి (District Disaster Response Fund)
* రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి (State Disaster Mitigation Fund)
* జిల్లా విపత్తు ఉపశమన నిధి (District Disaster Mitigation Fund)

**మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లచే నిధుల కేటాయింపు**

**(Allocation of funds by Ministries and Departments)**

* భారత ప్రభుత్వం ప్రతి మినిస్ట్రీ లేదా డిపార్ట్‌మెంట్లు దాని విపత్తు నిర్వహణ ప్రణాళికలో ప్రకటించిన కార్యకలాపాలు, కార్యక్రమాలు అమలు చేసే నిమిత్తం వార్షిక బడ్జెట్టులో నిధులు ఏర్పాటు చేయాలి.
* సబ్ సెక్షన్ (1)నందలి నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంట్లకు అవసరమైన మార్పులతో వర్తిస్తాయి.

**నేరాలు, దండనలు**

* ఆటంకపరచటం, వగైరాలకు శిక్ష
* అబద్ధపు క్లెయింకు శిక్ష
* డబ్బు లేక సామగ్రి వగైరాల దుర్వినియోగానికి శిక్ష
* అసత్య హెచ్చరికలకు శిక్ష
* ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ల నేరాలు
* విధి నిర్వహణలో అధికారి వైఫల్యం లేక ఈ చట్టంలోని నిబంధనల ఉల్లంఘనలో కుమ్మక్కు
* అభ్యర్థనకు సంబంధించి ఏ ఉత్తర్వునైనా ఉల్లంఘించినందుకు దండన
* నేరాల విచారణ

- డా॥ ఏ. నిర్మలా దేవి
ఫ్యాకల్టీ, అపార్డ్




Sthanika_BW_Dec11.indd 19 29/11/11 12:50 PM

**సాధారణ ప్రచురణకు ఎంపికైన హాస్య కథ**

# నారికేళోపాఖ్యానం

టి. ప్రకాశరావు



**నారాయణమూర్తి చేతిలోని కొబ్బరి పెంకులు చూస్తూనే ఇంతెత్తు లేచింది కామేశ్వరి.**

**"ఎన్నేళ్ళొచ్చినా మరి మీకు బుద్ధిరాదు. రోడ్డు మీద దొరికిన చెత్త ఏరుకు రావడానికి మీకు మనసెలా ఒప్పిందండీ. రాన్రానూ మీ చాదస్తంతో నాకు పిచ్చెక్కి పోతోంది" అంది.**

"నాకు లేని సిగ్గు నీకెందుకూ. నేనేం దొంగతనం చేశానా? రంకుతనం చేశానా? కొంపలో అందరికీ అన్ని సుఖాలు కావాలి. తెల్లారేసరికి వేడి వేడిగా నీళ్ళు కావాలి. ఆ గేసు పొయ్యి నిత్యాగ్ని హోత్రంలా వెలగుతూనే ఉంటుంది. సంపాదించి పెడుతున్న వాడికి తెలుస్తుంది ఆ కష్టం. ఇంట్లో ఎవ్వరికీ ఊర్జితం లేదు. నీళ్ళ పొయ్యికింద మంట పెట్టుకుని వేణ్ణీళ్ళు కాగ బెట్టుకోవడానికి ఎవళ్ళకీ ఒళ్ళు వంగదు. ఎండిపోయిన కొబ్బరి చిప్పలు, కాగితాలు అవతల పారేస్తారే తప్ప అయ్యో! అవి ఉంటే ఓ రెండు బిందెల నీళ్ళు కాచుకోవచ్చన్న ఇంగితం ఏ ఒక్కరికైనా ఉండి చస్తే గదా" అంటూ గట్టుతెగిన ఏరులా భార్యమీద, పిల్లల మీద విరుచుక పడ్డాడు మూర్తి.

"అయితే మాత్రం రోడ్డు మీద ఎవరో పారేసినవి యింటికి తెచ్చుకుంటామండీ!" అంది కామేశ్వరి.

"నేనెవరి ఆస్తీ అపహరించ లేదు. వాళ్ళు పనికి రావని ఒదిలేసిన వాటిని నేను వినియోగించుకుంటున్నాను. మూడు కొబ్బరి పెంకులు పడేస్తే మూడు బిందెల వేణ్ణీళ్ళు సిద్ధం" అన్నాడు మూర్తి.

అరిచేత్తో తల కొట్టుకుంది కామేశ్వరి.


"బారెడు పొద్దెక్కినా లైట్లార్పరు" అంటూ బెడ్‌రూం లైట్ స్విచాఫ్ చేశాడు. కొడుకు యింకా పక్క మీదే ఉన్నాడు.

''ఇరవై నాలుగ్గంటలు విష్ణు చక్రాల్లా ఫ్యాన్లు తిరుగుతూ ఉంటే మీటర్లు తిరక్కుండా ఊరుకుంటాయా? కరెంటు బిల్లు ఎక్కువొచ్చింది అంటే మరి రాదూ" అంటూ ఫేన్ ఆఫ్ చేశాడు.



Sthanika_BW_Dec11.indd 29 29/11/11 12:50 PM

పెరట్లోకి వెళ్ళి చేతిలోని కొబ్బరి పెంకులు బుట్టలో వేసి వస్తుంటే అతనికి మూడడుగుల దూరంలో 'దబ్' మంటూ పడిందొక కొబ్బరి కాయ. ఉలిక్కిపడి ఒక్క గెంతు గెంతాడు. కాస్త స్థిమిత పడ్డాక తలెత్తి పైకి చూశాడు. దేవాలయం ముందు ధ్వజస్తంబంలా నిటారుగా ఉంది కొబ్బరి చెట్టు. చెట్టు మీద యింకా ఐదారు గెలలున్నాయి. అవి పండి పోతున్నాయి. వాటిని దింపించేయాలి. లేకపోతే ఖర్మకాలి తలమీద పడితేనో? అనుకున్నాడు నారాయణ మూర్తి.



కొబ్బరి చెట్టంటే ప్రాణం. అతని చిన్నప్పుడొకసారి దొంగలు కొబ్బరి గెలలు దింపుకు పోయారట. అప్పుడు మూర్తిగారి మామ్మగారు ఇకనుండి దొంగలెవరూ చెట్టును ముట్టేందుకు వీలులేకుండా మడిపంచె కొబ్బరి చెట్టుకు చుట్ట బెట్టారట.

తెల్లారేనరికి కొబ్బరి గెలలతో పాటు మడి పంచె కూడా మాయమవడంతో "ఔరా! కలికాలం కాకపోతే మడి మైలా విచక్షణ కూడా లేకుండా పోయిందే" అంటూ బుగ్గలు నొక్కుకున్నారట మామ్మగారు.

కొబ్బరి చెట్టుకు సంబంధించిన ఏ వస్తువునూ వృధా పోనివ్వడు మూర్తి. కొబ్బరి ఈనెలతో చీపుళ్ళు, కొబ్బరి ఆకులు, మట్టలు నీళ్ళ పొయ్యిలోనికి, కొబ్బరి పచ్చడి, కూర, కొబ్బరి అంటూ తినడానికి ఇలా ఏదీ వదలకుండా వినియోగించగల దిట్ట మూర్తి. కొబ్బరికాయ కాస్త కుళ్ళు వాసన వస్తే చాలు, పెంకుతీసి తరిగి ఎండబెట్టి దానినుండి నూనెను గానుగాడించి ఆ నూనెను (కంపు కొడుతున్నాసరే) దీపారాధనకు వాడి దేవుణ్ణి కూడా దిగ్భ్రమలో ముంచేస్తాడు.

* * * * *

"కొబ్బరికాయలు దించుతామండీ"

'కొబ్బరి కాయలూ' అన్నకేక నారాయణ మూర్తి చెవిలో పడింది.



వెంటనే చేస్తున్న పూజ ఆపి "ఒసేవ్ వీధిలోకి కొబ్బరి కాయలు దించే వాడొచ్చాడు. వాణ్ణి మనింటికి రమ్మను" అంటూ పూజ ముగించే యత్నంలో పడ్డాడు.

కామేశ్వరి వీధిలోనికి వెళ్ళి "ఏయ్ కొబ్బరి కాయలబ్బీ ఇలా రమ్మీ"! అంటూ కేకేసింది.

వాడు దగ్గరకి వచ్చాడు.

"కొబ్బరి కాయలు దించడానికి ఏం తీసుకుంటావు" అడిగింది కామేశ్వరి.

"పాతిక రూపాయలు రొండు కొబ్బరికాయలు" అన్నాడు వాడు

"మరో బేరం లేదా?" అని ఆమె అంటుండగానే-

"నువ్వు లోపటికెళ్ళు" అంటూ బయట కొచ్చాడు మూర్తి.

ఆమె లోనికెళ్ళగానే -

"ఆ ఏం తీసుకుంటున్నావోయ్" అన్నాడు మూర్తి ఉపోద్ఘాతంలా.

"అమ్మగారితో సెప్పినాను కదండీ"

"ఏం చెప్పడమో ఏమో ఇలా చెట్టెక్కి ఐదు నిముషాల్లో కాయలు దించడానికి పాతిక రూపాయ లేంటోయ్. దానికేమన్నా మదుపా ఏంటి"

"ఎక్కి దించడమేనని సెడ్డ సులువుగ సెప్పేసి నారండీ. ఎంత కట్టమో తమరికి మాత్తరం తెల్దేటండీ" అన్నాడు గంటులా ముఖంపెట్టుకుని.

"తెలుసులేవోయ్. మేం ఎప్పుడూ యాత రాములు చేత దింపించుకుంటూ ఉంటాం. వాడు ఐదు అన్నా సిద్ధమే. పది అన్నా సిద్ధమే" అన్నాడు మూర్తి.

"అయితే ఆయన సేతనే దింపించుకోండి"

అంటూ లేవబోయాడు కొబ్బరి కాయలు దించే వ్యక్తి.

"ఉండవోయ్ మరీ తొందర మనిషిలా ఉన్నావు. వాడీమధ్య జబ్బు చేసి పోయాడులే. అందుకే నిన్ను బతిమాలు కోవడం. వాడైతే ఇలా చెప్పేసరికి అలా ఆంజనేయుడిలా చెట్టెక్కి అవలీలగా గెలలు దించి పారేసేవాడు".

అవతలి వ్యక్తి మౌనంగా ఉండిపోవడంతో మళ్ళీ మూర్తే అందుకున్నాడు.

"సరే ఓ పది రూపాయలు ఇస్తాను. కొబ్బరి కాయలు అడక్కు" అన్నాడు

"పది కాదు గదా పాతికిచ్చినా కొబ్బరి కాయలు యివ్వందే సెట్టుమీద సెయ్యెయ్యనండీ. అది నా రివాజు" అన్నాడు దర్జాగా.




"ఓరి నీ రివాజు బంగారం కానూ! సరే పదిహేను రూపాయలు, రివాజు కింద ఒక కొబ్బరి కాయ తీసుకో" అన్నాడు మూర్తి.

"నాతోటి యిన్ని బేరాలు లేవండీ. కాకపోతే నానిక్కడే ఉంటాను. పక్క యీదిల దించినాను. ఆల్లని కనుక్కొని యియ్యండి. మీకాడ బేరాలు సెపుతామండీ. మీరిచ్చిన పాతికతో మావేటీ మేడలు కట్టించీమండీ" అన్నాడు.

"అయితే మొత్తానికి నువ్వన్నదే మాటా ఏంటి పదిహేను రూపాయలతో పాటు నువ్వు అడిగిన రెండూ కొబ్బరి కాయలు ఇస్తాను" అన్నాడు మూర్తి.


"నాకు కిట్టదండీ" లేచి పోయాడు వాడు.

"ఆఖరి మాట ఇరవై తీసుకో"

మూర్తి మాటలు విననట్టే బయటకు నడిచాడు వాడు. మూర్తికి కోపం వచ్చింది. గొణుక్కుంటూ పెరట్లోకి వెళ్ళాడు. పొయ్యి మీద నీటి కుండ పగిలి పోయింది. పెరడంతా తడితడిగా ఉంది. వాడితో బేరమాడుతున్నప్పుడు గాబోలు కాయ సరాసరి నీటి కుండ మీదే పడ్డట్టుంది అనుకున్నాడు. నిట్టూర్చాడు మూర్తి .

'నిక్షేపంలాటి నీటికుండ బద్దలై పోయింది. మళ్ళీ పదిహేనే పెట్టాలా? ఇరవైయ్యే పెట్టాలా? ఖర్మపోనీ రాగి బిందె పెడదామంటే నిక్షేపంలాటి బిందె రూపురేఖా లేకుండా పోతుంది. ఏదో ఒకటి చేసి కాయలు దించెయ్యక పోతే ఇబ్బందే. ఆ కాయలు వంట పంచ మీద పడితే పెంకులు చితికి పోవడం ఖాయం. మళ్ళీ పెంకులు నేయించు కోవాలంటే అర్థకి పద్దా తీసుకుంటారు అనుకుంటూ' ఇంట్లోకి వచ్చాడు.

* * * * *





సాయంత్రం చెట్టు ముందు నిల్చుని దీర్ఘాలోచనలో పడ్డాడు మూర్తి. ఒక కొబ్బరి మట్ట వంట పంచమీద పడనే పడింది. మూర్తి పక్క నుండి పిట్ట గోడ మీది కెక్కి కొబ్బరి మట్ట అందుకుని కిందికి విసిరేశాడు. పెంకులు పగిలిపోయాయేమోనని పరిశీలించి చూశాడు. ఫరవాలేదు.

కొబ్బరి గెలలు, మట్టలు దింపెయ్యాల్సిందే. లేకపోతే ఇవి వంట పంచను ఉంచవు గాక ఉంచవు. ఉదయమే తాను ఆ ఐదు రూపాయలకి చూసుకోకుండా ఒప్పుకోవలసింది.

అయినా మరీ అంత మొండిగొట్టుతనం ఏంటో? అసలు మెత్తబడనే లేదు. సరే గడిచిన దానికి వగచి ఏమిటి లాభం? ఇప్పుడు ఏం చెయ్యాలి?



Sthanika_BW_Dec11.indd 31 29/11/11 12:50 PM




చిన్నప్పుడైతే తాను అవలీలగా ఎలాటి చెట్టయినా ఎక్కిపోయేవాడు. ఈ యాభై ఏళ్ళ వయస్సులో అది సాధ్యపడుతుందా? పోని ప్రయత్నించి చేస్తేనో అనుకున్నాడు.

చెట్టు దగ్గరికి వచ్చాడు. పంచె ఎగ్గట్టాడు. రెండు చేతులతో చెట్టు మోదెను కావలించుకొని రెండు కాళ్ళు చెట్టుకు పాకడానికి వీలుగా ఆనించి పైకి పాకడం ప్రారంభించాడు. చేతులతో చెట్టును గట్టిగా పట్టుకొని కాళ్ళు సడలించి వాటిని పైకి లాక్కుంటూ, కాళ్ళతో బోదెను పెనవేసి చేతులు వదులుచేసి శరీరాన్ని పైకి లాక్కుంటూ గొంగళి పురుగులా పాకుతున్నాడు.

మూడు నిమషాల తర్వాత ఆయాసం అని పాకడం ఆపాడు నాలుక పిడచకట్టింది. కాళ్ళు చేతులు పీకుతున్నాయి. బోదెతో రాపిడి వల్ల కడుపు, తొడలు చేతులు, మంట పెట్ట సాగాయి. పైకి చూశాడు గమ్యం చాలా దూరంలో ఉన్నట్టనిపించింది. ఇక లాభం లేదు దిగి పోవడమే ఉత్తమమని కిందకు చూశాడు. అదే అతడు చేసిన పెద్ద పొరపాటు.

నేల పాతాళంలో ఉన్నట్టనిపించింది. కళ్ళు గిరగిరా తిరగడం ప్రారంభించాయి. భయంతో కళ్ళు గట్టిగా మూసుకున్నాడు. త్రిశంకు స్వర్గమంటే యిదే గాబోలు అనుకున్నాడు. గుండె గబగబా కొట్టుకుంటోంది. ఏం చెయ్యాలో తోచక మెదడు మొద్దుబారి పోయింది. పైకి పాకుదామనుకుంటే తాను అంత దూరం పాక గలడో? లేడో? తీరా అంతదూరం పాకినా మట్టలు పట్టుకొని పైకి ఎక్కడ మెలాగ? అంత బలం తనకుందా?

ఎక్కితే సరిపోదు మళ్ళీ ఎలా దిగగలడు. ఇక్కడే ఉండడం కూడా జరగని పని. ఎంతసేపు బల్లిలా ఈ చెట్టును కరిచి పెట్టుకుని ఉండగలడు? కాళ్ళలోనూ, చేతుల్లోనూ పట్టు అంత వరకు ఉంటుందా?

ఇక చివరికి దిగి పోవడమే ఉత్తమమైన మార్గంలా ఉంది అనుకున్నాడు. కొంచెం కాళ్ళు, చేతులు పట్లు సడిలించి దిగుదామనుకున్నాడు. కానీ శరీరం బరువును కాళ్ళు చేతులు ఆపలేకపోయాయి.

జర్రున రెండడుగులు జారాడు. భయంతో మళ్ళీ చెట్టును బల్లిలా కరుచుకు పోయాడు. కడుపు, తొడలు బోదెకు రాసుకు పోయి మంట పెడుతున్నాయి. శరీరావయవాలన్నీ ఒణకడం ప్రారంభించాయి. నిలువునా స్నానం చేసినట్లు చెమటతో తడిసి ముద్దయి పోయాడు.

'భగవంతుడా నువ్వే నాకు దిక్కు' అని ఆలోచిస్తున్నాడు. తాను క్షేమంగా దిగితే సత్యనారాయణ వ్రతం చేస్తానని మొక్కేశాడు. కాస్త మనోధైర్యం కలిగినట్టనిపించింది. మళ్ళీ జారే ప్రయత్నం చేశాడు. కానీ ఈసారి కాళ్ళు చేతులు పూర్తిగా సహకరించడం మానేశాయి.

అప్రయత్నంగా శరీరం చెట్టుపై నుండి జారడం మొదలుపెట్టింది. లిఫ్టు పై అంతస్థు నుండి దిగుతున్నట్టు వేగంగా అతని ప్రమేయం లేకుండానే బరబరా చెట్టుబోదెను రాసుకుంటూ కిందికి జారి పోయింది.

దబ్బుమని శబ్దం వింటూ "ఏమయిందండీ" అంటూ కంగారుగా పెరట్లోకి వచ్చింది కామేశ్వరి. అప్పటికే మూర్తికి స్పృహ తప్పింది.

* * * * *

వాతావరణ కేంద్రం బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడినట్లు ప్రకటించింది. హాస్పటల్‌లో బెడ్ మీద పడుకుని ఉన్నాడు మూర్తి. ఈదురు గాలికి కిటికీ రెక్క దబ్‌మని శబ్దం చేస్తూ మూసుకు పోయింది. ఉలిక్కిపడ్డాడు మూర్తి. కొబ్బరి చెట్టు నుండి జారి పోయిన మూర్తికి హాస్పటల్‌లో తెలివొచ్చింది. డాక్టరు తలవాచేలా చీవాట్లు పెట్టాడు.

కడుపులోనూ, తొడల్లోనే కాక ఎక్కడపెడితే అక్కడ పెళుసుగా ఉన్న కొబ్బరి పేళ్ళు విరిగి పోయాయి. వాటిని తీస్తున్నంతసేపూ డాక్టరు తిడుతూనే ఉన్నాడు. నర్సులు ముసిముసిగా నవ్వుకుంటుంటే ఆ ఫళాన లేచి పారి పోదామనిపించింది మూర్తికి.

ఈలోగా డాక్టరు వచ్చి డిశ్చార్జి చేసి డబ్బు కౌంటర్‌లో కట్టమన్నాడు. మూడు వేల ఐదువందల తొంభై రూపాయలయింది బిల్లు. మూర్తి తల తిరిగి పోయింది. బిల్లు చెల్లించి బయట పడ్డారు మూర్తి, కామేశ్వరి.

బయట ఈదురు గాలి వీస్తూ ఉంది. రిక్షాలో వెళదామంది కామేశ్వరి. ''అదో దండుగ'' కోపంగా అంటూ నడుచుకుంటూనే యిల్లు చేరుకున్నాడు మూర్తి. గాలికి రాలిన కొబ్బరి కాయలు మట్టలు ఏరుకుందామని పెరట్లోకి సరాసరి వెళ్ళాడు.

ధ్వజస్తంభం లేని దేవాలయంలా ఉంది పెరడు. కొబ్బరి చెట్టు సగానికి విరిగి ఉంది. చెట్టు పైభాగం వంట పంచమీద పడడంతో వంటిల్లి కూలి పోయింది. జరిగిన నష్టాన్ని తలుచుకునేసరికి మూర్తికి మళ్ళీ స్పృహ తప్పింది.

◆



Sthanika_BW_Dec11.indd 32 29/11/11 12:50 PM



# గ్రామీణాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర

**ప్రపంచంలో అత్యంత వేగంగా ఆర్థిక రంగంలో పురోగమిస్తున్న దేశాలలో భారతదేశం ఒకటి అయినప్పటికినీ, తాజా మానవాభివృద్ధి సూచీలో 169 దేశాలలో 119వ స్థానంలోనే ఉంది. ప్రపంచంలోని బలహీనమైన శిశువులలో 42 శాతం భారతదేశం కలిగివుంది. అయితే, భారతదేశంలోని పేదల జీవనోపాధిని మెరుగు పరచే ప్రయత్నంలో స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యం విస్మరించరానిది.**

సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో స్వచ్ఛంద సేవా విభాగం గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. భారతదేశంలో




సుమారు 30 లక్షల, 30 వేల స్వచ్ఛంద సేవా సంస్థలు నమోదు అయ్యాయి. మారుమూల కుగ్రామాల నుంచి వీటి సేవలు విస్తరిస్తున్నాయి. ఇవి లాభాపేక్షలేకుండా సేవలందిస్తాయి.

ఆరోగ్యం, విద్య, మంచినీరు, పర్యావరణం, మానవ హక్కులు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళా సాధికారత, బాలల హక్కులు, వైకల్యం మొదలైన రంగాలలో సేవలను స్వచ్ఛంద సేవాసంస్థలు మారుమూలాల కుగ్రామాల నుంచి అందిస్తున్నాయి. ఇవి ప్రభుత్వానికి, అట్టడుగు వర్గాలకు మధ్య వారధిగా పని చేస్తున్నాయి.

ప్రణాళికా సంఘం, స్వచ్ఛంద సేవా విభాగాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా 'స్వచ్ఛంద సేవా విభాగపు విధానం - 2007' అనే జాతీయ విధానం రూపొందించబడింది. ఈ విధానం మూలంగా ప్రభుత్వానికి, స్వచ్ఛంద సేవా విభాగానికి మధ్య నూతన కార్యనిర్వాహక బాంధవ్యం ఏర్పడింది.

ఈ స్వచ్ఛంద సేవా సంస్థలు భారతదేశంలోని గ్రామీణులలో అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించి చైతన్య పరచడంలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి.

స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో, రాజకీయ సహాయ నిరాకరణ ఉద్యమానికి స్వస్తిపలికి, రాబోయే కాలంలో గ్రామాలలో నిర్మాణాత్మక సామాజిక కార్యక్రమానికి పూనుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు బాపూజీ సూచించారు. ఈ నిర్మాణాత్మక సామాజిక కార్యక్రమాలలో ముఖ్యమైనవి. నిరక్షరాస్యత, అనారోగ్యం, పారిశుద్ధలోపం మొదలైన సమస్యల పరిష్కారం. స్వతంత్రం వచ్చిన తర్వాత అనేక మంది గాంధేయవాదులు ప్రభుత్వ పాలనలో పాలు పంచుకున్నప్పటికినీ,


Sthanika_BW_Dec11.indd 24 29/11/11 12:50 PM

వినోబాభావే, జయప్రకాష్ నారాయణ్ వంటి ప్రసిద్ధిగాంచిన గాంధేయ వాదులు ఒకరిద్దరు మాత్రం గ్రామీణుల కోసం నిర్మాణాత్మక సామాజిక కార్యక్రమంలో అంకిత భావంతో పని చేయడానికి ప్రభుత్వ పరిపాలనలో పాలుపంచుకోలేదు! క్రమంగా, గత అరవై సంవత్సరాలుగా, సామాజిక రాజకీయం, భారతదేశ రాజకీయ పరిపాలన నుంచి విడిపోయింది.

ఫలితంగా, భారతరాజకీయం అధికార పీఠ కైవసం, రాజ్యపాలన పైన దృష్టి సాలిస్తే, సామాజిక రాజకీయం సామాజిక మార్పులపై దృష్టి సారించింది!

మానవ నాగరికతకు సంబంధించిన చరిత్ర ఎంత పురాతనమైందో, భారతదేశంలో స్వచ్ఛంద సేవలు కూడా అంత పురాతనమైనవే!

సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం-1860 రూపొందించినప్పటి నుంచి, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. స్వతంత్రం వచ్చిన తర్వాత పూజ్య బాపూజీ స్ఫూర్తితో 'గాంధేయ సంస్థలు' అట్టడుగు వర్గాలకు సేవలందించడానికి అనేకం ఉద్భవించాయి. మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది కాని, ఆకలి, రోగాలు, దోపిడి మొదలైన వాటినుంచి విముక్తి కలుగ లేదు కనుక, వీటిని సాధించడానికి, స్వాతంత్ర్య సమరయోధులలో ఎన్నికల బరిలోకి దిగాలనుకునే వారు దిగండి, మిగిలినవారు స్వచ్ఛంద సేవలపై దృష్టి సారించాలని మహాత్మాగాంధీ హితవు పలికారు.

గ్రామీణ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, ప్రజలలో గ్రామీణాభివృద్ధి పట్ల అవగాహన కల్పించడం, మానసిక శారీరక వికలాంగులకు చేయూత నివ్వడం, ఫుడ్ ప్రాసెసింగ్‌ను అభివృద్ధి చేయడం, పొదుపును ప్రోత్సహించడం, పంటమార్పు, సేంద్రీయ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం, వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల నిర్వహణ ద్వారా జీవన సంధ్యా సమయంలో పయనిస్తున్న వృద్ధులకు, అనాధలకు భరోసాను కల్పించడం, ఆరోగ్య పరిరక్షణ, జలనిర్వహణపై అవగాహన కల్పించడం, నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాల నిర్మూలన మొదలైన కార్యక్రమాలను రాజకీయాలకు, రాగ ద్వేషాలకు, కులమతాలకు అతీతంగా, నిస్వార్థంగా స్వచ్ఛంద సేవా సంస్థలు చేపట్టాలి.

రాబోయే 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో భారత ప్రభుత్వం నిర్వహించాల్సిన ప్రణాళికలు,



సాధించాల్సిన లక్ష్యాలు అనేకం వున్నాయి. ఈ ప్రణాళికా కాలం అతి ముఖ్యమైనది. దీనిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత, ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలపైన వుంది, జాతీయ విధానం (National Policy) ఈ విషయమై విశ్లేషించి... ప్రత్యేకమైన సిఫారస్‌లు చేయాలి.

ఈ సిఫారసులే, అటు స్వచ్ఛంద సంస్థలకు, ప్రణాళికా సంఘం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ఎజెండా కావల్సివుంది! వీటని అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంకిత భావంతో, పారదర్శకతతో జవాబుదారీతనంతో పనిచేయాలి! ఈ జాతీయ విధానాన్ని పార్లమెంటులో ఆమోదించాలి.

ఇన్ని రకాలుగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, నేటికి కూడా పూజ్య బాపూజి కన్న కలలు ఫలించలేదని చెప్పడానికి సందేహించనవసరం లేదు. అందుకు అనేక కారణాలు.

హింసా ప్రవృత్తి, అహింసా ప్రవృత్తుల మధ్య విభేధాలు అభివృద్ధి పథంలో భారతదేశానికి ఒక సవాలుగా మారాయి. ఫలితంగా అధిక ప్రజానీకం అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోతున్నది!

అనేక ప్రాంతాలు అల్లకల్లోలంగా, రాజకీయ అనిశ్చితితో వున్నాయి! ఇందు మూలంగా అభివృద్ధి పథకాలు కుంటుపడడమే కాదు, శాంతిమార్గంలో లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యానికి అవరోధం ఏర్పడుతోంది. అటువంటి అల్లకల్లోల ప్రాంతాలలోని ప్రజలను అభివృద్ధి పథంలో చైతన్య పరచి, సేవలు అందించడం అనేది స్వచ్ఛంద సేవా సంస్థలకు ఒక సవాలుగా మారింది!





ఈ అవరోధాలను అధిగమించడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేసి, తద్వారా గ్రామీణాభివృద్ధికి అంకిత భావంతో చేయూత నిచ్చిననాడు, అట్టడుగు వర్గాలకు వారి వాకిటిముందే అభివృద్ధి ఫలాలు అంది, భారతదేశ పిత, పూజ్య బాపూజీ కన్న కలలు ఫలించి, గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందనటంలో సందేహం లేదు.

- ఏ.వి.రాజా
ఆంధ్రప్రదేశ్ భూగర్భజల శాఖ



Sthanika_BW_Dec11.indd 25 29/11/11 12:50 PM




# గ్రామీణ యువత జీవనోపాధికి దిశానిర్దేశం- ఇజిఎమ్ఎమ్

**దారిద్ర్యంలో మగ్గుతున్నటువంటి కుటుంబాలు పేదరికం నుండి బయటపడి జీవనం సాగించడానికి వీలుగా ఒక కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని కల్పించటం. ఇది ఎంత మంచి ఆలోచన. దీనివల్ల దారిద్ర్య నిర్మూలనే కాదు, జీవనోపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇందుకోసం ఏర్పాటు చేయబడినదే ఉపాధికల్పన, మార్కెటింగ్ మిషన్ (ఇజిఎమ్ఎమ్).**

**గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సుమారు 6 సంవత్సరాల క్రితం ఉపాధికల్పన, మార్కెటింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. అంటే 2005 సంవత్సరంలో ప్రైవేటురంగ సంస్థలు, గ్రామీణప్రజలు లబ్ధిదారులుగా, ప్రభుత్వ- ప్రైవేటురంగ సంస్థల భాగస్వామ్యపద్ధతిలో ఇజిఎమ్ఎమ్ పని చేస్తుంది.**

ఇజిఎమ్ఎమ్ ఇప్పటి వరకు 3,60,000ల మంది యువతీ యువకులకు శిక్షణనిచ్చి అందులో 75% మందిని కార్పోరేట్ సంస్థలలో ప్రారంభస్థాయి ఉద్యోగాలలో స్థిరపడేటట్లు సహాయపడింది. వీరిలో 32.5% మంది యువతులు కాగా, షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందినవారు 42.5%. గ్రామీణ యువతను అట్టడుగుస్థాయి నుండి పైకి తీసుకురావటమే ఇజిఎమ్ఎమ్ అనుసరించే విధానం. అంతే కాకుండా గ్రామీణ నిరుపేదలను అవ్యవస్థిత రంగం నుండి వ్యవస్థిత వాణిజ్యరంగం వైపు మళ్ళించే విధంగా దీన్ని రూపొందించారు.

**లక్ష్యం:** మారుమూల ప్రాంతాలలోని గ్రామీణ నిరుపేద యువతను ఒక క్రమపద్ధతిలో దారిద్ర్యం నుండి బయటకు తీసుకురావటం.

**మిషన్:** వాణిజ్యపరమైన శిక్షణ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గ్రామీణ యువతలో ఉద్యోగిత పెంపొందించడం.

**ఉద్దేశ్యం:** స్వయం సహాయక సంఘాలలో ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించటం.

ఇజిఎమ్ఎమ్ శిక్షణా సంస్థల నుండి పెద్ద మొత్తంలో గ్రామీణ యువతకు ఈ దిగువ సంస్థలు ఉద్యోగితను కల్పించాయి.

***రిటైల్ రంగం:*** మోర్ (ఆదిత్యబిర్లా గ్రూప్), బిగ్ బజార్ (ఫ్యూచర్స్ గ్రూప్), రిలయన్స్‌ఫ్రెష్, హెరిటేజ్‌ఫ్రెష్, ఐటిసి చౌపల్ వగైరా.

***సెక్యూరిటీ రంగం:*** రోక్సా4 సెక్యూరిటీస్.

***సేల్స్‌రంగం:*** హిందుస్థాన్ యూనిలివర్, రిలయన్స్ టెలికాం, టాటా ఇండికాం, వోడాఫోన్, ఎయిర్‌టెల్, ఈనాడు.

***గ్రామీణ బి.పి.ఓ:*** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు.

***నిర్మాణాత్మక రంగం:*** అపాచి (అడిడాస్ షూస్)

***ఆతిథ్య రంగం:*** మెక్‌డొనాల్డ్స్, కె.ఎఫ్.సి, పిజ్జాకార్నర్, కేఫ్ కాఫీడే.

### ఇజిఎమ్ఎమ్ కార్య నిర్వాహక కమిటీ సమగ్ర రూపం

ఇజిఎమ్ఎమ్ కార్యనిర్వాహక కమిటీలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రివర్యులు సీనియర్ ప్రభుత్వాధికారులు ప్రైవేటు రంగ సభ్యులు వుంటారు. రాష్ట్రంలోని 22 జిల్లాలలో కలెక్టర్ సారథ్యంలో ప్రాజెక్టు డైరెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, సమీకృత ట్రైబల్ అభివృద్ధి సంస్థల యంత్రాంగం ద్వారా ఈ కార్యక్రమం అమలు చేయబడుతుంది

### ఇజిఎమ్ఎమ్ కార్యాచరణ

యువత విద్యార్హతలు, ప్రస్తుత నైపుణ్యాల ఆధారంగా 11 రకాల రంగాలలో (నిర్మాణం, రక్షణ, టెక్స్‌టైల్స్, ఆతిథ్యం, ఫైనాన్స్, అక్కౌంటింగ్, ఐటి ఐటిఇఎస్, వైద్యం, విక్రయం, వాణిజ్యం, జెమ్స్ జ్యూయలరీ) ఉద్యోగితకు అవసరమైన నైపుణ్యాలపై ఇజిఎమ్ఎమ్ శిక్షణనిస్తుంది.

ఇజిఎమ్ఎమ్ ఉద్యోగితకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ రెండు రకాలుగా నిర్వహిస్తుంది.



Sthanika_BW_Dec11.indd 20 29/11/11 12:50 PM

1. ఇజీఎమ్ఎమ్ - స్వంత శిక్షణలు.

2. భాగస్వామ్య సంస్థల ద్వారా శిక్షణలు.

### ఇజీఎమ్ఎమ్ - స్వంత శిక్షణలు

18 నుండి 25 సంవత్సరాల గ్రామీణ నిరుద్యోగ యువతకు శిక్షణ నిచ్చి ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలలో ప్రారంభ, పర్యవేక్షణ స్థాయిలలోని ఉద్యోగాలలో నియమించడానికిగాను ఇజీఎమ్ఎమ్ ప్రత్యేక ఎస్.జి.ఎస్.వై. కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ శిక్షణా కార్యక్రమాలన్నీ ఇజీఎమ్ఎమ్ ప్రత్యేక దృష్టి సారించిన రంగాలలో నిర్వహించబడతాయి. ఇంగ్లీష్ భాష, కంప్యూటర్స్ పాఠ్యాంశాలన్నీ కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ, బ్రిటిష్ కౌన్సిల్ వారి సౌజన్యంతో రూపొందించబడ్డాయి.

ఉద్యోగితకవసరమైన శిక్షణతో పాటుగా, పరిశ్రమల అవసరాల కనుగుణంగా తక్కువ సమయంతో కూడిన శిక్షణల ద్వారా కూడా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఇజీఎమ్ఎమ్ శిక్షణా కార్యక్రమాలను రూపొందించింది. పరిశ్రమలకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలతో కూడిన అర్హులైన యువతీయువకులను, ఉద్యోగాలు



కల్పించే సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావటం ద్వారా యువతకు ఉపాధిని కల్పించేందుకు ఇజీఎమ్ఎమ్ కృషి చేస్తుంది. నిరుద్యోగ యువతకు, ఉద్యోగం కల్పించే సంస్థకు మధ్య నియమ నిబంధనల పై అంగీకారం కుదిరి, సదరు సంస్థకు అభ్యర్థి అర్హతలు నచ్చినట్లైతే వారికి ఉద్యోగం కల్పించబడుతుంది.

### భాగస్వామ్య సంస్థల ద్వారా శిక్షణ

ఇజీఎమ్ఎమ్ కొన్ని నియమ నిబంధనలను రూపొందించి తద్వారా భాగస్వామ్య శిక్షణా సంస్థలను గుర్తించింది. ప్రధానంగా సాంకేతికంగా, ఆర్థికంగా అర్హత కలిగిన సంస్థలను మాత్రమే గుర్తించి వాటి ద్వారాలక్ష్య సాధనకు పూనుకుంది. ఈ భాగస్వామ్య సంస్థలు కూడా ఉద్యోగితకు కావలసిన అంశాలపై గ్రామీణ యువతకు శిక్షణనిచ్చి ఇజీఎమ్ఎమ్ తరపున వారు ప్రత్యేక దృష్టి సారించిన వివిధ రంగాలలో ఉపాధిని కల్పిస్తాయి.

శిక్షణా కార్యక్రమాల అమలులో ఈ దిగువ తెల్పిన 3 స్థాయిలున్నాయి.

1. సమీకరణ (Mobilization)
2. శిక్షణ, ఉపాధికల్పన (Trainings and placements)
3. ఉపాధి కల్పన తర్వాత అందించే సహాయం (Past placement support)

### సమీకరణ

అర్హులైన యువతను ఎంపిక చేయటం ద్వారా సమీకరణ ప్రారంభమౌతుంది.

* ఎంపికకాబడిన యువతకు సమాజాధారిత సంస్థల (CBOS) ద్వారా సలహాల నివ్వడం.
* ప్రతిరోజూ జూనియర్ రిసోర్స్ పర్సన్లు గ్రామాలను సందర్శించటం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతను గుర్తించి సలహా నివ్వడం.
* గ్రామీణ యువతకు పంచాయతీస్థాయిలో ఇజీఎమ్ఎమ్‌పై అవగాహన పెంపొందించటం.
* శిక్షణ తర్వాత అనుసరించవలసిన విధానాలను వివరిస్తూ ఇజీఎమ్ఎమ్ కొన్ని కరదీపికలను రూపొందించింది.
* అంతేకాకుండా బల్క్ ఎస్ఎమ్ఎస్, ఐవిఆర్ఎస్‌ల సౌకర్యంతో కూడిన కౌన్సిలింగ్ కమ్ కాల్ సెంటర్లను ఇజీఎమ్ఎమ్ ఏర్పాటు చేసింది.

ఇలా అనేక విధాలుగా గ్రామీణ యువతకు ఇజీఎమ్ఎమ్ అవగాహన కల్పిస్తూ వారిని సమీకరిస్తోంది.

### శిక్షణ, ఉపాధికల్పన

ఈ క్రింది పద్ధతుల ద్వారా నాణ్యత కలిగిన శిక్షణ ఇచ్చి ఉపాధిని కల్పించటానికి కావలసిన సహాయం, సమర్థవంతమైన పర్యవేక్షణ వంటి అంశాలు ప్రమాణాలుగా గుర్తించబడినవి.


**నాణ్యత విభాగం - (ఆది నుండి అంతం) పర్యవేక్షణ (Quality cell - end to end monitoring [Training and placements]):** రాష్ట్రం మొత్తంలో ఇజీఎమ్ఎమ్ శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొంది బయటకు వచ్చిన యువతలోని నాణ్యతను ప్రమాణీకరించటానికి, శిక్షణ నిర్వహించిన విధానాలను గుర్తించటానికి మొట్టమొదటిసారిగా ఇజీఎమ్ఎమ్‌లో నాణ్యతా విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యోగం కల్పించే సంస్థలలో ఇజీఎమ్ఎమ్ బ్రాండుపై నమ్మకాన్ని పెంపొందించటమే ఈ విభాగం లక్ష్యం. అంతేకాకుండా ఇజీఎమ్ఎమ్ శిక్షణలకు ఐఎస్ఓ (ISO) ధృవపత్రాన్ని సాధించటం కూడా ఈ విభాగం ముఖ్య ఉద్దేశ్యం.

నాణ్యతా విభాగం ఈ క్రింది ముఖ్య ప్రమాణాల ద్వారా శిక్షణా కార్యక్రమాల నాణ్యతను గుర్తించి, అంచనా వేస్తాయి.

1. శిక్షణా కేంద్రం మౌలిక సదుపాయాలు (Centre Infrastructure)
2. సమీకరణ (Mobilization)
3. ప్రమాణ పత్రరచన (Documentation)
4. తరగతి కార్యకలాపాలు (classroom activities)
5. అభ్యాసం, అంచనా (Assignments and assessments)
6. తనిఖీ, పర్యవేక్షణ (Supervising monitoring)
7. భోజన, వసతి సదుపాయాలు (Boarding and lodging facilities)



Sthanika_BW_Dec11.indd 21 29/11/11 12:50 PM




8. శిక్షకులు, శిక్షణార్థుల భాగస్వామ్యం (Trainers and Trainee participation)
9. నిధుల సౌలభ్యం, ఇజిఎమ్ఎమ్ సాఫ్ట్‌వేర్‌లో సమాచారాన్ని పొందుపరచడం.

బయోమెట్రిక్ హాజరు విధానం - గుర్తింపు, చెల్లింపులకై యువతకు యుఐడి కేటాయింపు (Biometric attendance-UID to youth for tracking and payments)

బయోమెట్రిక్ హాజరును తీసుకోవడానికి వీలుగా శిక్షణకై చేర్చుకొనబడిన యువతకు 9 సంఖ్యలు గల విశిష్ఠ గుర్తింపు నెంబరును కేటాయిస్తారు. ఈ విధానం ఉపాధి కల్పించబడిన తరువాత యువతను గుర్తించడానికి, చెల్లింపులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

లావాదేవీల ఆధారిత ఎంఐఎస్ పద్ధతి (Transection based MIS system) ఇజిఎమ్ఎమ్ స్వంతంగాను, భాగస్వామ్య సంస్థల ద్వారా నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలను గుర్తించటానికి వీలుగా లావాదేవీల ఆధారిత ఎంఐస్ పద్ధతిని ఇజిఎమ్ఎమ్ రూపొందించింది ఇది పారదర్శకతను పెంపొందిస్తుంది.

**కౌన్సిలింగ్ కమ్ కాల్ సెంటర్ (councelling cum call centre):** ఇజిఎమ్ఎమ్ కార్యక్రమాల ప్రతిష్ఠాయిలోను ఇది సమాచార సలహా కేంద్రంగా పని చేస్తుంది. ఇజిఎమ్ఎమ్ ద్వారా, భాగస్వామ్యసంస్థల ద్వారా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు హాజరవుతున్న గ్రామీణ యువతకు శిక్షణలోను, ఉపాధిలోను పట్టు సాధించటానికి కావలసిన సమాచారాన్నందించటం, ఇబ్బందులను నివారించటమే ఈ విభాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ విభాగం అధునాతన సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ గ్రామీణ యువతకు అవసరమైన ఇజిఎమ్ఎమ్ సమాచారాన్ని సత్వరం అందించడానికి ఎంతగానో కృషి చేస్తున్నది.

**నియంత్రణ విభాగం- కార్యాచరణ ఇబ్బందులు (Control cell- operation grievances):** శిక్షణా భాగస్వాములు, శిక్షకులచే నమోదు చేసిన కార్యాచరణ ఇబ్బందులను ఎటువంటి జాప్యం లేకుండా నివారించడానికి ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

**ఉపాధి -నాణ్యత అంచనా (Placements-Quality assessment):** పరిశ్రమల రంగంలో శిక్షణార్థులకు కల్పించబడిన ఉపాధి సరియైనదీ లేనిదీ ఈ విభాగం అంచనా వేస్తుంది. అంతే కాకుండా ఉపాధి కల్పన అనంతరం అవసరమైన సహాయాన్ని యువతకు అందించడమే కాకుండా, యువతకు సరియైన ఉపాధిని కల్పించటంలో శిక్షణా





Sthanika_BW_Dec11.indd 22 29/11/11 12:50 PM



★ ఉపాధి కల్పించిన అనంతరం వారి వసతి సదుపాయానికి కావలసిన మార్గ నిర్దేశం చేయటం.

★ కనీసం 3 నెలలవరకు ఉపాధి పొందిన యువతను గుర్తిస్తూ పై కెదగటానికి అవసరమైన సహాయాన్ని అందించటం.

★ యువతకు కావలసిన సలహాల నివ్వటం

★ బ్యాంకు ఖాతాలను తెరవటంలో సహాయాన్నందించటం.

జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఇజిఎమ్ఎమ్ ఈ దిగువ తెల్పిన ముఖ్య ఉద్దేశాల సాధనకై కృషి చేస్తున్నది.

★ ఇజిఎమ్ఎమ్ నియమనిబంధనల ననుసరించి, భాగస్వాములకు కూడా ఈ విభాగం సహాయాన్ని అందిస్తుంది.



**వాణిజ్య విభాగం ద్వారా ఇజిఎమ్ఎమ్ పని చేస్తున్న అంశాలు (EGMM through its marketing cell is working on):**

★ ఉపాధి కల్పించే సంస్థల మధ్య ఇజిఎమ్ఎమ్ సామర్థ్యాన్ని పెంపొందించడం (2500 కంటే ఎక్కువమంది ఉద్యోగమిచ్చే వారిని గుర్తించడం జరిగింది).

★ అధిక ప్రాధాన్యత గల ఉద్యోగాల గుర్తింపు - అనుగుణమైన శిక్షణ.

★ ఆదాయాన్ని పెంపొందించే నమూనాలను తయారు చేసి ఉద్యోగ మిచ్చేవారి నుండి ఛార్జ్ చేయడం.

★ ఎస్ఎస్‌డిసి (NSDC) వారి సహకారంతో బ్యాంకు అనుమతించే నమూనాలను రూపొందించడం.

★ ప్రస్తుత సంవత్సరంలో కనీసం 2.5 లక్షల ఉద్యోగాలను గుర్తించటం.

★ కార్యసాధక సంస్థగా ఇజిఎమ్ఎమ్‌ను తీర్చిదిద్దటం.

**ఉపాధి అనంతర సహాయం (Post placement support)**

ఇజిఎమ్ఎమ్ ఈ దిగువ తెలిపిన అంశాలలో ఉపాధి కల్పన అనంతరం కూడా యువతకు సహాయం అందిస్తున్నది.




ఇజిఎమ్ఎమ్ ఎంపిక చేసిన యువతకు శిక్షణనందించే కేంద్రాలుగా అన్ని శిక్షణా కేంద్రాలను గుర్తించటం.

★ రాబోయే 2 సంవత్సరాలలో ప్రతి సంస్థ కనీసం 10,000 మంది యువతకు శిక్షణనందించటం మరొక ముఖ్య ఉద్దేశ్యం.

★ అత్యున్నత శిక్షణ నందించడానికిగాను బ్యాంకులు అనుమతించే నమూనాలను రూపొందించడంలో కలసి పని చేయడం.

★ ప్రస్తుతమున్న, భవిష్యత్తులో రాబోయే ఉపాధి అవకాశాలను గుర్తించటంలో ఇజిఎమ్ఎమ్ సహాయాన్నందించటం.

★ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలద్వారా (Rural Self Employment Training Centers-RSETIS) కూడా ఇజిఎమ్ఎమ్ స్వయం ఉపాధిని పెంపొందించటానికి కూడా ప్రయత్నం చేస్తున్నది. అంతేకాకుండా ఎన్‌హెచ్‌జి ఎంటర్ ప్రైజెస్‌ను బలోపేతం చేసేందుకు వ్యవసాయేతర జీవనోపాధి సంబంధిత ప్రాజెక్టును కూడా చేపట్టింది.

గ్రామీణ నిరుపేదలను దారిద్ర్యం నుండి తప్పించటానికి ఇంతగా కృషి చేస్తున్న ఇజిఎమ్ఎమ్ సేవలను గ్రామీణ నిరుద్యోగ యువత మరింతగా వినియోగించుకొని, తమ జీవితాలను చక్కదిద్దుకోగలరని ఆశిస్తున్నాము.


*- జి. సత్యవాణి, ఫ్యాకల్టీ, సిడిపిఆర్*
*ఎమ్ఆర్, అపార్డ్*



Sthanika_BW_Dec11.indd 23 29/11/11 12:50 PM

# యేసుక్రీస్తు బోధనల సారాంశం ప్రేమ, క్షమాపణ

**మానవ చరిత్రను 'యేసుక్రీస్తు' ప్రభావితం చేసినంతగా బహుశా మరే చారిత్రక వ్యక్తీ చేయలేదనడంలో అతిశయోక్తి లేదేమో! యేసుక్రీస్తు క్రైస్తవులందరికీ ఆరాధ్యదైవం. నిజానికి ఆయన తరువాత ఆయన అనుచరులు ఆయన సిద్ధాంతాల ఆధారంగా స్థాపించి వ్యాప్తి చేసిందే క్రైస్తవ మతం. యేసుక్రీస్తు దాకా చలామణిలో ఉండి అప్పటిదాకా మానవచరిత్రలో తనదైన ముద్రను వేసిన యూదు మతానికి క్రైస్తవ మతం పొడిగింపు అని చెప్పవచ్చు.**




ప్రేమ, క్షమాపణ అనే రెండు పునాదుల మీద క్రైస్తవ మతం స్థాపించబడింది. ఎందుకంటే ఈ రెండింటినీ ఆధారం చేసుకున్నవే యేసుక్రీస్తు ప్రబోధాలు, ఆయన జీవితం కూడా!! ప్రపంచంలోని అన్ని భాషల్లోనూ ఈ రెండు పదాలూ ఉన్నా వాటికి ఆచరణయోగ్యమైన, మానవ కళ్యాణార్థమైన అసలు సిసలు భాష్యం మాత్రం యేసుక్రీస్తు ప్రబోధాల్లో, జీవితంలో మాత్రమే చూడగలం. ప్రేమ, క్షమాపణ అనే అంశాల పైన అనేక గంటలు, రోజుల పాటు ప్రబోధాలు వల్లించడం అందరూ చేయగలిగిన అత్యంత తేలికపాటి విషయం. కాని వాటినే ఆచరణలో చూపించాల్సి వస్తే మాత్రం అంతా వెనక్కితగ్గే విషయమే!

ముప్పై మూడున్నర సంవత్సరాల యేసుక్రీస్తు జీవితం పూర్తిగా ప్రేమమయం. ప్రజలతో వారి కష్టాలు, కన్నీళ్ళతో, వారి దైనందిన జీవితంతో, వారి సమస్యలతో యేసుక్రీస్తు జీవితం పూర్తిగా పెనవేసుకుపోయింది. ఆనాటి మతాచార్యులు, రోమూప్రభుత్వ పాలకులు, వారి అధికారులు, అనుచరులంతా సమాజంలో ఒక బలమైన వర్గంగా ఏర్పడి 'దోపిడీ వ్యవస్థ'కు ప్రతినిధులుగా మారిన అత్యంత కీలకమైన దశలో యేసుక్రీస్తు సామాన్య మానవుని 'అసామాన్య నేతగా' రంగప్రవేశం చేశాడు. దౌర్జన్యం, దోపిడీ, బలప్రయోగం, అహంకారం, అధికారదర్పం రాజ్యమేలుతున్న సమయంలో ఆనాటి పోకడలకు, పరిస్థితులకూ పూర్తిగా భిన్నంగా కరుణ, సాత్వికత్వం, ప్రేమ, క్షమాపణ వంటి మరుగుపడిన నిజ మానవీయ విలువలను తెర మీదకి తెచ్చాడు.

అందుకే ఆయన ఎక్కడే ఉంటే అక్కడికి వేల సంఖ్యలో ప్రజలు పరుగులెత్తేవారు. ఆయన బోధనలు విని స్వాంతన పొందేవారు. ఎవరినీ కాదనకుండా ఆయన అందర్నీ అక్కున చేర్చుకునేవాడు, ఓదార్చేవాడు, తన మాటలతో సేదదీర్చేవాడు. ఆయన్ను అనుసరించిన వారిలో సామాన్యులు, అతిసామాన్యులేకాదు; పండితులు, సంపన్నులు ఆనాటి అగ్రశ్రేణి సామాజిక వర్గమూ ఉన్నారు. అయితే సంపన్నులూ, ప్రముఖులంతా తెరవెనకే రహస్య క్రైస్తవులుగా మిగిలిపోగా, సామాన్యులు మాత్రం సాహసంతో ముందుకు వచ్చి ఆయన్ను అనుసరించారు.

యేసుక్రీస్తు జననం, జీవితం, మరణం, పునరుత్థానం అన్నీ



అత్యంత అసాధారణమైన ఘట్టాలుగా చరిత్రలో మిగిలిపోయాయి. పేదవారు కాకపోయినా, అతి సామాన్యులుగా పిలువదగిన నేపథ్యంలో దైవాంశ సంభూతుడు ఆత్మవశంతో మేరీ, జోసఫ్ దంపతులకు ఈనాటి ఇజ్రాయెల్ దేశంలో గల యూదయ ప్రాంతంలోని బెత్లేహేము అనే అనామక గ్రామంలో యేసుక్రీస్తు జన్మించాడు. వృత్తిరీత్యా వడ్రంగి అయిన జోసఫ్ యేసుక్రీస్తుకు వృత్తి సంబంధమైన పూర్తి తర్ఫీదునిచ్చాడు. అయితే జన్మరీత్యా తన ప్రాశస్త్యాన్ని, తన యుగంలో తన ద్వారా దేవుడు నెరవేర్చాలనుకున్న ప్రణాళికలన్నీ ఆకళింపు చేసుకున్న యేసుక్రీస్తు నాటి మతాచార్యుల తప్పుడు బోధనలను చిన్ననాటి నుండే ఎదిరించడం ప్రారంభించాడు. ఒక విధంగా ఆయన 'బార్న్ రెబెల్'! (జన్మించిన నాటినుండే తిరుగుబాటు దారుడు).

పశ్చిమాసియా అంతటా రోమా ప్రభుత్వం పెత్తనాన్ని చలాయిస్తున్న రోజులవి. ఆనాటి పాలస్తీనా (ఈనాటి ఇజ్రాయెల్) దేశాన్ని కూడా రోమా ప్రభుత్వమే పరిపాలిస్తున్న సమయంలో స్థానికంగా ఉన్న యూదు మతాచార్యులు, పెద్దలు రోమా ప్రభుత్వ ప్రతినిధులతో చేతులు కలిపి సామాన్య ప్రజానీకంపైన దోపిడీని, దౌర్జన్యాన్ని అత్యధికం చేశారు. నీటి కొరత, సారవంతమైన భూముల కొరత (అదంతా ఎడారి ప్రాంతం) కారణంగా అసలే పంటల దిగుబడి అంతంత మాత్రంగా ఉండి కరువు క్షామ పరిస్థితులు, భరించలేని పన్నుల వసూళ్ళతో నడ్డి విరిగి ఉన్న సామాన్య ప్రజల కష్టాలను యేసుక్రీస్తు అర్థం చేసుకొని వెలుగులోకి తెచ్చాడు. తన బోధనల ద్వారా, ముఖ్యంగా తన జీవితం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి, దేవుని పట్ల, దైవిక నియమాల పట్ల సరైన అవగాహనను కల్పించడానికి ఆయన శ్రమించాడు.

ఆనాడూ, ఈనాడూ కూడా దేవుడు చెప్పేది ఒక్కటైతే మతాచార్యులు చెప్పేది మరొకటిగా ఉంటుంది. దేవుణ్ణి తమ స్వార్థంకోసం మతాచార్యులు వాడుకోవాలనుకోవడమే నేడు, నాడూ కూడా సమాజంలో ఘర్షణలకు, తిరుగుబాటుకు కారణమయింది. దేవుడు కరుణామయుడన్నది సార్వత్రిక నిజం కాగా, దేవుణ్ని ఒక బూచిలాగా చూపించి పరమ కర్కోటకుడుగా, తప్పులు చేసినవారిని దండించడం తప్ప దేవుడు మరొకటి ఎరుగనివాడన్నట్టుగా ఆనాటి మతాచార్యులు చిత్రిస్తున్న సమయంలో యేసుక్రీస్తు దేవునికి సంబంధించిన అసలు విషయాలను ప్రాచుర్యంలోనికి తెచ్చాడు.

నజరేతు అనే గ్రామంలో ఒకరోజు ఆయన తన వాడుక చొప్పున అక్కడి దేవాలయానికి ఆరాధన కోసం వెళ్ళితే ఆయన చేతికి దైవగ్రంథాన్నిచ్చి దాంట్లోని ఒక భాగాన్ని చదవమన్నారు మతాచార్యులు. 'ప్రభువు ఆత్మ నా మీద ఉంది. బీదలకు సువార్త ప్రకటించడం కోసం ప్రభువు నన్ను అభిషేకించాడు. ఖైదీలకు విడుదలను, అంధులకు దృష్టిభాగ్యాన్ని ప్రకటించడానికి, అణగారినవారిని విడిపించడానికి, ప్రభువు మహోత్సవ సంవత్సరాన్ని ప్రకటించడానికి ఆయన నన్ను పంపాడు' అంటూ ప్రవచన రూపంలో యెషయా ప్రవక్త రాసిన భాగాన్ని ఆయన చదివి తిరిగి తన స్థలంలో కూర్చున్నాడు. ఆ భాగాన్నే యేసు ఎందుకు చదివాడో అర్థంకాక ఆలయంలో అంతా విస్తుపోయి చూస్తూ ఉంటే, "ఈ లేఖనాన్ని దేవుడు  నా రాకకు ఎన్నో వందల సంవత్సరాల పూర్వమే ప్రవచన రూపంగా రాయించాడు. అది నెరవేరడం, మీరంతా కళ్ళారా చూస్తున్నారు" అని యేసుక్రీస్తు జవాబిచ్చాడు.

లోకంలో పాపం మితిమీరినపుడు, దేవుని పట్ల విధేయత హద్దులు మీరినపుడు దేవుడు తనదైన విధానంలో దండనకు పూనుకొంటాడన్నది అంతా విశ్వసిస్తూ వచ్చిన విషయం. కాని పాపిని దండించడం కాదు, మనిషిని పాపం నుంచి దూరం చేయడమే అసలు సిసలైన దైవిక పరిష్కారంగా, వినూత్నంగా ఆవిష్కరించి ఆలోచన రేకెత్తించిన యేసుక్రీస్తు నిజంగా విప్లవకారుడే!

నోవహు దినాల్లో అదే విధంగా జరిగిందని లేఖన భాగాల్లో అంతదాకా ప్రజలు చదివి తెలుసుకున్నారు. 'నోవహు దినాల్లో భ్రష్టత్వం పెచ్చరిల్లితే, దేవుడు నీతిమంతులుగా పేరుపొందిన నోవహును, అతని సంతానాన్ని, సకల జీవచరాల్లో 'ఆడమగ' జంటల నొక్కొక్కదాన్ని ఒక ఓడలో భద్రపరచి ఆ తరువాత నలభై రోజుల మహా జలప్రళయం ద్వారా లోకంలోని సకల జీవచరాలను నిర్మూలన చేశాడు. అయితే ఆ వినాశనాన్నంతటినీ చూసిన దేవుడు చాలా బాధపడి ఇక ముందు అలాంటి మహావినాశనానికి తాను పూనుకోబోనని నోవహుకు ప్రమాణం చేశాడు.


అయితే మానవుడెప్పుడూ అవిధేయతా ప్రియుడు, తిరుగుబాటుదారుడు, పాప ప్రలోభితుడు. మరి దానికి పరిష్కారం ఏమిటి? తన నిర్ణీత సమయంలో తన కుమారున్ని ఈ లోకానికి అణగారిన వారి ప్రతినిధిగా, విమోచకుడిగా, రక్షకుడిగా పంపిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. ఆ రక్షకుడు లేదా హెబ్రీ భాషలో 'మెస్సీయ'

కోసం అంతా ఎంతో ఆసక్తితో కనిపెట్టున్న సమయంలోనే యేసుక్రీస్తు జననం జరిగింది. తన జీవిత ఉద్దేశ్యాన్ని ప్రభువు ఆవిధంగా లేఖనభాగం ద్వారా చదివి ప్రకటించినా సమాజంలోని ఉన్నత వర్గాల వారి చెవులకు అది సోకలేదు. ఎందుకంటే నమాజంలో పేరుకుపోయి ఉన్న దుర్గంధానికి తామే కారకులమన్న నంగతి ఎరిగిన వారుగా సంస్కరణలకు, దిద్దుబాట్లకు వారు సిద్ధంగా లేరు.

అందుకే యేసుక్రీస్తు ప్రబోధాలకు, పరిచర్యలకు అన్నిరకాల ఆంక్షలు, ఆటంకాలు సృష్టించారు. అడుగడుగునా అవరోధాలు ఎదుర్కొంటూ కూడా యేసుక్రీస్తు తన జీవితోద్దేశ్యాన్ని నెరవేర్చుకున్నాడు. లోకం అంతదాకా ఎరుగనటువంటి 'దైవత్వపు పార్శ్వాన్ని' ఆయన ప్రజల ముందర ఆవిష్కరించాడు. ఒక చెంపన కొడితే మరొకటి చెంప చూపించమన్న యేసుప్రభువు, సిలువలో మరణ శిక్షను అనుభవిస్తూ, ఆ సూత్రాన్ని అక్షరాలా అమలుచేశాడు. 'ప్రభువా! వారు చేస్తున్నదేమిటో వారికి తెలియదు కాబట్టి వారిని క్షమించు' అని మనసారా ప్రార్థించాడు. ప్రేమతో అందర్నీ అక్కున చేర్చుకున్నాడు, అందర్నీ ప్రేమతో పలకరించాడు. చివరికి సిలువలో మరణ శిక్షననుభవించేటపుడు కూడా ప్రేమతో అందరికోసం ప్రార్థించాడు.

యేసుక్రీస్తు ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించి విప్లవాన్ని లేవనెత్తి రోమా ప్రభుత్వాన్ని, ఆనాటి మతాచార్యుల దురాగతాలతో కూడిన ప్రాబల్యాన్ని మట్టికరిపిస్తాడని ఆశతో ఎదురుచూసిన ఆయన శిష్యులు ఆయన అంత బేలగా మరణించడాన్ని చూసి జీర్ణం చేసుకోలేక ఆయన్ను వదిలేసి పారిపోయారు. అయినా ఆయన మూడవనాడు తిరిగి పునరుత్థానం చెందిన తరువాత, తిరిగి వారందరినీ పోగు చేసి మళ్ళీ ఉద్బోధించి తాను అసంపూర్తిగా వదిలి వెళ్తున్న కార్యాన్ని పూర్తిచేయడం కోసం వారందరినీ కార్యోన్ముఖుల్ని చేశాడు.

యేసుక్రీస్తు ప్రబోధాలు, మాటల్లోని శక్తి ఆయన జీవితంలో వెల్లడయింది గనుకనే ఆయన ద్వారా ప్రోత్సహింపబడిన పామరులు, జాలరులు, నిరక్షరాస్యులైన ఆయన శిష్యులు ఆయన తరువాత ఆయన సువార్తను లోకంలోని అన్ని మూలాలకు చేరవేశారు. ఈ రెండువేల సంవత్సరాల్లో లోకంలోని 150 కోట్ల మంది క్రైస్తవులకు ఆ సువార్త చేరిందంటే దానికి ఆయన శిష్యులే కారణం! పిరికివారిని, పామరులను, పనికిమాలిన వారిని తన కోసం అనుచరులుగా ఎంపిక చేసుకోవడం చూసి ఆనాటి పండితులు, ప్రముఖులంతా ఆయన్ను ఎగతాళి చేశారు. కాని ప్రభువు అనుగ్రహించే శక్తితో వారే నలు దిగంతాలకూ సువార్త మోసుకెళ్ళారు. అది ఆయన ప్రేమలోని శక్తికి, ఆయనలోని పరివర్తనా ప్రాబల్యానికి నిదర్శనం. ఈ లోకంలో అగ్రగణ్యులను, సంపన్నులను, అధికారులను, మహా గొప్ప రాజకీయ నాయకులను అనుచరగణంగా చేసుకోవడానికి అంతా ఆరాటపడ్డారు. కాని సమాజంలోని అణగారిన వారి కోసమే తాను వచ్చానని, పాపులే తనకు అత్యంత ప్రియమైన వారని బహిరంగంగా ప్రకటించి వారినే అక్కున చేర్చుకొని, వారితోనే 'నవలోక నిర్మాణానికి' అంకురార్పణ



చేసిన యేసుక్రీస్తు జీవితం, ప్రబోధాల పరమార్థం నిజంగా విప్లవాత్మకమైనదే!! యేసుక్రీస్తును ద్వేషించే వారున్నారు, ఆయన్ను గాఢంగా ప్రేమించే వారు ఉన్నారు. కాని ఆయన్ని విస్మరించడం మాత్రం ప్రపంచంలో ఎవరివల్లా కాదు. అదే ఆయన ప్రత్యేకత.

ఇక్కడ ఒక విషయం ఒప్పుకోక తప్పదు. యేసుక్రీస్తులోని అతి లోతైన భావాలను, ఆయన నిజమైన శక్తి సామర్థ్యాలను నిజంగా ఎరిగిన వారి సంఖ్య కూడా లోకంలో చాలా తక్కువే! ప్రేమ, క్షమ పునాదులుగా నవలోక నిర్మాణం ఆయన ఉద్దేశ్యం కాగా; దోపిడీ, దౌర్జన్యం, అణచివేత ఇంకా సాగుతూనే ఉన్నాయి. అంతే కాదు, ఆయన పేరుతోనే కొన్ని చోట్ల సాగుతోంది. ఇది నిజంగా దురదృష్టకరమైన పరిణామం. నయా భౌతికవాదంతో, పెచ్చరిల్లిన లాభార్జనా విధానాలతో 'కర్ర చేతిలో ఉన్న వాడిదే గేదె' అన్న సిద్ధాంతంతో మానవీయ విలువలు నానాటికీ అడుగంటుతున్న నేటి సమాజానికి నిజమైన ఊరట, పరిష్కారం యేసుక్రీస్తు ప్రబోధాల్లోనే అన్నది నిర్వివాదాంశం. అయితే వాటిని ప్రబోధించే వారు కూడా వాటిని అమలు చేసేవారుగా ఉండాలన్నది అత్యంత ప్రాథమికమైన నిబంధన. యేసుక్రీస్తు ప్రబోధాలు అప్పుడో ఎప్పుడో అంతా విన్నవారే. ఎరిగిన వారే!! అయితే వాటిని అమలు చేసి ప్రయోగాత్మకంగా లోకానికి రుజువు చేయగల యేసుప్రభువు నిజ అనుచరుల కోసం లోకం ఎదురుచూస్తోంది. మరో విధంగా చెప్పాలంటే, లక్షమంది యేసుక్రీస్తు ప్రబోధకులు కలిసి చేయలేని పనిని ఒక మదర్ థెరిస్సా చేయగలిగింది. అలాంటి లక్షల మంది థెరిస్సాల కోసం లోకం ఎదురుచూస్తోంది. ప్రేమ, క్షమ పునాదులుగా కలిగిన నవలోకపు నిర్మాణం ఆనాడే పూర్తవుతుంది. యేసుక్రీస్తు తన వంతు చేశారు, ఇక మన వంతు మిగిలి ఉంది.

- టి. సురేష్ కుమార్



# గిరిజన ప్రాంతాల సత్వర అభివృద్ధే లక్ష్యంగా భారత నిర్మాణ వాలంటీర్లు దీక్ష పూనాలి

స్వాతంత్ర్యం సిద్ధించి ఆరుదశాబ్దాలు దాటినప్పటికీ గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నాయని, గిరిజనులు ప్రధాన స్రవంతి జీవనంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అపార్డు కమీషనర్ శ్రీ కె. చంద్రమౌళి అన్నారు. నవంబరు 14-17 వరకూ 4 రోజుల పాటు అపార్డులో జరిగిన భారత నిర్మాణ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అపార్డు కమీషనరు శ్రీ చంద్రమౌళి మాట్లాడుతూ, గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఎన్నో పథకాలు అమలు చేస్తున్నప్పటకీ, వివిధ కారణాల వల్ల ఈ పథకాలు మారుమూలన ఉన్న గిరిజనులకు చేరటం లేదని, అందువల్లనే గిరిజనుల జీవన ప్రమాణాలలో మార్పులేకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని అన్నారు. అందుకే అపార్డు కీకాప్ కార్యక్రమంలో భాగంగా 'మలయజ' కార్యక్రమాన్ని, గిరిజన ప్రాంతాలకు అనువర్తింప చేయనున్నదని అన్నారు.

గిరిజన గ్రామలలో అభివృద్ధి వేగంలో ధనాత్మక మార్పే లక్ష్యంగా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు యజ్ఞ దీక్షతో పనిచేస్తే, జయం దానంతట అదే వస్తుందని అపార్డు కమీషనరు వివరించారు. శిక్షణలో పాల్గొన్న





భారత్ నిర్మాణ్ వాలంటీర్లు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని, గిరిజన ప్రాంతాలలో అమలులో ఉన్న చట్ట పరిమితులకు లోబడి అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.

4 రోజుల పాటు జరిగిన ఈ వినూత్నమయిన శిక్షణా కార్యక్రమంలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు పీసా చట్టం, పీసా చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టంలో తెచ్చిన మార్పులు, అనుబంధ నియమావళి, గిరిజన ప్రాంతాలలో భూ బదలాయింపు చట్టం నిబంధనలు, గ్రామ సూక్ష్మ ప్రణాళికీకరణ, అభివృద్ధిలో గ్రామసభ పాత్ర, సామాజిక సమీకరణ, గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి మార్గాలు, గిరిజన సంక్షేమకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు తదితర అంశాలపై విషయ నిపుణులతో శిక్షణ అందచేసారు. విషయ పరిజ్ఞానానికి తోడు వ్యక్తిత్వ వికాసంపై, దేశభక్తి, పౌరుల ప్రాథమిక విధులు వంటి అంశాలపై కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమం, ఆరోగ్యం, పోషణ ల్యాబ్ టు ల్యాండ్ కార్యక్రమంపై కూడా తరగతులు నిర్వహించారు.

**అపార్డు కీకాప్ కార్యక్రమంలో భాగంగా 'మలయజ' కార్యక్రమాన్ని, గిరిజన ప్రాంతాలకు అనువర్తింప చేయనున్నదని అన్నారు. గిరిజన గ్రామలలో అభివృద్ధి వేగంలో ధనాత్మక మార్పే లక్ష్యంగా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు యజ్ఞ దీక్షతో పనిచేస్తే, జయం దానంతటదే వస్తుందనే జరిగిందన్న అపార్డు కమీషనరు వివరించారు.**

ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న భారత్ నిర్మాణ్‌వాలంటీర్లు కార్యక్రమంపై తను అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఇటువంటి శిక్షణను తమ జీవితంలో కనీ, వినీ ఎరుగలేదని, ఇటువంటి కార్యక్రమం నిర్వహించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తమను కంకణ బద్ధులను చేసిన అపార్డుకు సర్వదా కృతజ్ఞులమై ఉంటామని అన్నారు. ఈ శిక్షణ ప్రారంభం కావటానికి జరిగిన ప్రయత్నం ఆసక్తి దాయకం. వివరాలలోకి వెళితే....

రాష్ట్ర వ్యాప్తంగా 78 గ్రామాలలో విజయవంతమయిన అపార్డ్ కీక్యాప్ కార్యక్రమాన్ని షెడ్యూల్డు ప్రాంతానికి కూడా అపార్డ్ విస్తరించింది. షెడ్యూల్డు ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయటానికి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఐటిడిఏ పరిధిలో గల వై. రామవరం, గంగవరం, అడ్డతీగల మండలములలోని చవిటి దిబ్బల, ఆముదాలబంద, డి. భీమవరం గ్రామాలను అపార్డ్ ఎంపిక చేసింది. అపార్డ్‌లోని సామాజిక సమానత్వం మరియు సాధికారత కేంద్ర ఈ కార్యక్రమ్నా క్షేత్రస్థాయిలో సమన్వయ పర్చటానికిగాను బాధ్యతలు తీసుకొంది.

ఎంపిక చేయబడిన గ్రామాలలోని ప్రజలకు అపార్డ్ కీ క్యాప్ లక్ష్యాలు, ఉద్దేశ్యాలు తెలియచేయటానికి, అదేవిధంగా కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమన్వయం పర్చే అధికారులకు అవగాహన కలగచేయటానికి అపార్డ్‌లో సామాజిక సమానత్వం, సాధికారత కేంద్రాల విభాగాధిపతి స్టీవెన్‌సీల్, అపార్డ్ డిప్యూటీ డైరెక్టర్ సుభాష్ చంద్రగౌడ్‌లు అక్టోబర్ 2011లో ఈ మూడు ప్రాంతాలకు సందర్శించి గ్రామ సభలు నిర్వహించారు. కీ క్యాప్ ఉద్దేశ్యాలను, కీ క్యాప్ కార్యక్రమం అమలుకు అవసరమయ్యే భారత్ నిర్మాణ్ వాలంటీర్ల విషయం వీరికి తెలియ పర్చిన వెంటనే ఈ 3 గ్రామాల్లో ఆసక్తి కల్గిన ఉత్సాహవంతులైన యువతీ యువకులు 144 మంది ముందుకి రావటంతో గ్రామసభలలోకి వీరి ఎంపిక పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్ర సిబ్బంది, జిల్లా పరిషత్ శిక్షణా విభాగం శిక్షణా మేనేజర్లు, ఐ.టి.డి.ఏ సిబ్బంది కూడా పాల్గొని వారి సహాయ సహకారాలు అందచేసారు. భారత్ నిర్మాణ్ వాలంటీర్ల నుండి గ్రామ అభివృద్ధికి ఏమి ఆశిస్తున్నామన్న విషయాన్ని అపార్డు బృందం వివరించటంతో, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లు అంతా మనస్ఫూర్తిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు మవుతాయని ప్రతిన బూనారు.



బి.ఎన్.వి.లతో చర్చిస్తున్న ప్రా. ఆర్.ఆర్. ప్రసాద్



బి.ఎన్.వి. లను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీ రొనాల్డ్‌రాస్, అదనపు సి.ఇ.ఓ., సెర్ప్



అపార్డ్ ఇచ్చిన శిక్షణకు కృతజ్ఞతలు తెల్పుతున్న బి.ఎన్.వి. శ్రీమతి పూజారి నాగమణి

ఎంపిక చేయబడిన 143 మంది వాలంటీర్లకు శిక్షన అందచేయటానికి అపార్డ ఒక వినూత్నమయిన శిక్షణా మాడ్యుల్‌ని రూపొందించింది. గిరిజన ప్రాంత పరిపాలనకు సంబంధించిన అంశాలపై విషయ పరిజ్ఞానాన్ని అందించి బివిఎన్‌విలలో అవగాహన పెంపొందించటంతో పాటు, వారి వైఖరులలో మార్పులను తీసుకొనిరావటానికి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, దేశభక్తి భావన, జాతీయ సమగ్రత పెంపొందింపచేయటం వంటి అంశాలను చేర్చి నవంబర్ 14న శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఇటువంటి శిక్షణను దేశంలోనే తొట్టతొలిగా రూపొందించి అమలు పర్చిన ఘనత అపార్డుకే దక్కుతుంది. శిక్షణ అనంతరం మూడు గ్రామాల నుండి వచ్చిన బి.ఎన్.వి.లు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికను కూడా శిక్షణా కాలంలోనే రూపొందించుకొన్నారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలు పక్కాగా అమలు జరిగేలా చూడటానికి పరిపాలనా పరమైన సహకారాన్ని అపార్డ అందచేస్తుంది. స్థానికంగా వీరికి అవసరమయిన సహాయ సహకారాలను ఎంపిడిఓలు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారి సిబ్బంది, ఇ.టి.సి. సిబ్బంది బి.ఎన్.వి.లకు అందచేసేలా అపార్డ అన్ని ఏర్పాట్లు చేసింది.

ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన పలువురు విషయనిపుణులు తమ అనుభవాలను బి.ఎన్.వి.లతో పంచుకున్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధ సంస్థలోని సామాజిక సమానత్వం, సాధికారత విభాగాధిపతియైన ప్రొ. రాజీవ్‌రతన్ ప్రసాద్ "సామాజిక సమీకరణ - గిరిజన ప్రాంతాలలో సవాళ్ళు" అనే అంశంపై ఉపన్యసించారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన రూరల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ ఎమ్. సునీల్ కుమార్, గిరిజన ప్రాంతాలలో భూ బదలాయింపు చట్టాలు, భూమిహక్కులు న్యాయ వ్యవస్థ పనితీరు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం వంటి అంశాలపై చర్చించారు.

యక్షి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీ మధుసూదన్‌కి అటవీహక్కుల చట్టంపై ఆంత్ర స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్‌ల డా. సాగరి రాందాస్ సాంప్రదాయ గిరిజన ఆహారభద్రత విధానం - సంరక్షణ అనే అంశంపై చర్చించారు. గిరిజన సంక్షేమ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమారి చంచలాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం గిరిజన సంక్షేమ కోసం అమలు చేసే కార్యమ్రకాలు వివరించారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అదనపు ముఖ్యకార్యదర్శి శ్రీ రోనాల్డ్ రాస్ గిరిజన ప్రాంతాలలో గల సమస్యలు, పీసా చట్టం, రంపచోడవరం పి.ఓ. ఐ.టి.డి.ఎ. గా తన అనుభవాలను పంచుకుంటూ, యువత నడుంబిగిస్తేనే గిరిజన హక్కులు సాధికారత, సాధ్యం అవుతుందని వివరించారు.

సహజవనరుల యాజమాన్య కేంద్ర విభాగాధిపతి శ్రీ కూర్మారావు ల్యాబ్ టు ల్యాండ్ - అపార్డ్ -కీ- క్యాప్ కార్యక్రమం, 78 గ్రామాల అనుభవాలను శిక్షకులకు వివరించటం జరిగింది.

సామాజిక సమానత్వం - సాధికారత విభాగాధిపతి శ్రీ ఆర్. స్టీవెన్ నీల్ అభివృద్ధి అంటే ఏమిటి - గ్రామీణాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన అన్నా అంశంపైన, శ్రీమతి విజయలక్ష్మి స్త్రీ, శిశు అభివృద్ధి విభాగాధిపతి - మాతా, శిశు సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రం పాత్ర, పోషకాహారం, ఆరోగ్యం, వంటి అంశాలపై చర్చించారు.

డా॥ శివ శంకర ప్రసాద్, మీడియా-పబ్లికేషన్సు విభాగాధిపతి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో గ్రామసభ - గ్రామస్థాయిలో పనిచేసే ప్రభుత్వ సంస్థలపై నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు.

శ్రీ ఎ. సుభాష్ చంద్రగౌడ్, డిప్యూటీ డైరెక్టర్ అపార్డ్ మాట్లాడుతూ, పీసా చట్టం, పీసా చట్ట నియమావళి, పీసా చట్టం అమలు గ్రామసభ నిర్వహణలో భారత్ నిర్మాణ్ వాలంటీర్ల పాత్ర అంశంపై చర్చించారు.

సెర్ప్ నుంచి విచ్చేసిన డా॥ విజయకుమార్ చిన్న తరహా అటవీ ఉత్పత్తులు - గిరిజన జీవితంలో వాటి పాత్ర సంరక్షణ వంటి అంశాలపై చర్చించారు.

డా॥ శ్రీ సి. కృష్ణమోహన్, డిప్యూటీ డైరెక్టర్, అపార్డ్ అభివృద్ధిలో యువత పాత్ర అంశంపై చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా. చీదేడు విజయగాథ, రామకృష్ణ, నిస్సార్ లఘు చిత్రాలు, మన ఊరు, గంగదేవిపల్లి గిరిజన ప్రాంత పీసా చట్టం వంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఆదర్శ గిరిజన గ్రామం కొండాపూర్ (వరంగల్ జిల్లా) నుండి విచ్చేసిన ' ఈసం వెంకమ్మ" అనే బి.యన్.వి.తో జరిగిన ముఖాముఖి చర్చలో, గిరిజన ప్రాంత బి.యన్.వి.లు ఉత్సాహంగా పాల్గొని తమ గ్రామాలు కూడ ఆదర్శ గ్రామాలుగా మార్చటంలో పాటించాల్సి మెళుకువలు నేర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం చివరి రోజున భారత నిర్మాణ వాలెంటీర్‌లు తమ గ్రామాలకు సంభవించిన కార్యచరణ ప్రణాళికను తయారు చేసారు.



కార్యాచరణ ప్రణాళికలను వివరిస్తున్న వాలంటీర్లు

కార్యక్రమానికి కావలిసిన అన్ని శిక్షణ అవసరాల ఆర్ శ్రీనివాస్ జె.ఆర్.పి. శ్రీ బ్రహ్మానందం, శ్రీమతి జయశీల సమర్థవంతంగా సమన్వయం చేశారు.

భారత్ నిర్మాణ్ వాలంటీర్లు శిక్షణా కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్న జిల్లా శిక్షణా మేనేజర్ శ్రీ సత్యనారాయణ మూర్తి (దేవుడు) విస్తరణ శిక్షణా కేంద్రం ఫ్యాకల్టీ సభ్యులు శ్రీ రవిశంకర్, శ్రీ బాబూరావు, ఇందిరాక్రాంతి పథం, టి.పి.యం.యు లీగల్ కో-ఆర్డినేటర్ శ్యామ్, అడ్డతీగల యం.పి.డి.ఓ శ్రీ రామరాజు, గంగవరం పర్యవేక్షకులు శ్రీనివాసదొర, ఆముదాల బంద, చవిటి దిబ్బల కార్యదర్శులు శ్రీ రాజేశ్వరరావ్, సూర్యనారాయణలు శిక్షణలో పాల్గొన్నారు.

మొత్తం మీద 4రోజుల పాటు అపార్డులో జరిగిన శిక్షణ ఈమ జీవితంలో జరగిన అన్యూహ్యమైన సంఘటనలు అని, అపార్డు చూపిన ప్రేమాభిమానాలు, నేర్పిన పాఠాలు ఆజన్మాంతం గుర్తుంచుకొని, తమ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడుతామని గిరిజన యువత తరపున మాట్లాడిన పూజారి నాగమణి అపార్డుకి కన్నీళ్ళపర్యంతమవుతూ బావోద్వేగంతో ప్రతిజ్ఞ చేయటం ఆహ్వానించదగ్గ పరిణామం.

# ఉపాధిహామీలో సమాంతర సామాజిక తనిఖీ

**ఉపాధిహామీలో పారదర్శకత కోసం ప్రస్తుతం అమలు చేస్తున్న సామాజిక తనిఖీకి తోడుగా కొత్తగా గ్రామాల్లో ఆ నెలలో పనుల జాబితా, కూలీల పేర్లు, వారు చేసిన పనిదినాల వివరాలను గోడలపై రాయించాలని నిర్ణయించారు. ప్రతీనెలా ఈ కార్యక్రమం తప్పకుండా చేపట్టాలని గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ జయలక్ష్మి అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లను ఆదేశించారు.**

ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రమ శక్తి సంఘాల వారీగా... అందులోని సభ్యుల పేర్లను గోడలపై రాసి... ఆ నెలలో వారు చేసిన పనిదినాలు. వారికి చెల్లించిన వేతనం మొత్తాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా రాయించనున్నారు. మొత్తం 285 ఎన్జీవోలు సంఘంగా ఉన్న 'ఆప్సో'కు ఈ బాధ్యతలు అప్పగిస్తూ ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక తనిఖీ జరిగే నాటికి చేసిన పనులు కొన్ని వర్షాల వల్ల కనిపించకుండాపోయే ప్రమాదం ఉన్నందున... ప్రతినెలా ఆ గ్రామంలో జరిగిన పనుల జాబితా, చెల్లించిన వేతనాలు, కూలీల వారీగా వివరాలు ఉంటాయి. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సమాచారాన్ని గోడలపై రాయడానికిగాను ఎన్జీవో సంఘానికి 150 రూపాయలు చెల్లిస్తారు. పనిచేసినా డబ్బు చెల్లించకపోయినా, పనికి వెళ్లకున్నా డబ్బు చెల్లించినట్లు ఆ గోడలపై సమాచారం ఉంటే... కూలీలు సంబంధిత అధికారులను నిలదీసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

ప్రతీ మూడో గురువారం ఉపాధిహామీ వెబ్‌సైట్ నుంచి సమాచారం సేకరించి... శనివారం నాటికి ఆ వివరాలు రాయాలని, ఆదివారంనాడు సంబంధిత గ్రామస్తులకు ఆ సమాచారాన్ని వివరించడం ద్వారా ఏవైనా అవకతవకలు జరిగిన పక్షంలో బయటకు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.





# అపార్డు శిక్షణతో గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ (ఎ.ఎం.ఆర్. అపార్డు) అమలు చేస్తున్న ల్యాబ్ టు ల్యాండ్ - కీక్యాప్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో గల షెడ్యూలు ప్రాంతాలలోని గిరిజన గ్రామాలకు విస్తరింపజేసే కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం, ఐ.టి.డి.ఎ పరిధిలో గల చవిటి దిబ్బల (వై. రామవరం మండలం), డి. భీమవరం (అడ్డతీగల మండలం), ఆముదాల బంద (గంగవరం మండలం) గ్రామాలను ఎంపిక చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ గ్రామాలలో ఎంపిక చేయబడిన 135 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు నవంబరు నెల 14 నుండి 17 వరకు నాలుగు రోజుల పాటు భారత నిర్మాణ వాలంటీర్ల విధులు, బాధ్యతలు, పీసా చట్టం అమలు, స్వచ్ఛంద సేవ, గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, గిరిజన చట్టాలు మొదలైన అంశాలపై ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిచే శిక్షణ నివ్వడమైనది.

అత్యంత స్ఫూర్తి దాయకం, చైతన్యవంతం అయిన ఈ శిక్షణా కార్యక్రమానంతరం భారత్ నిర్మాణ్ వాలంటీర్లంతా నూతనోత్సాహంతో, ఒక స్పష్టమైన లక్ష్యంతో తమ తమ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం హర్షించదగిన విషయం.

సుశిక్షితులైన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు వారి వారి గ్రామాలలో ల్యాబ్ టు ల్యాండ్ - కీ క్యాప్ కార్యక్రమం గురించి వారు చేపట్టబోయే స్వచ్ఛంద సేవ, గ్రామాభివృద్ధి ప్రణాళిక మొదలైన అంశాల గురించి వివరించారు. అదే విధంగా వారి వారి గ్రామాల్లోని పరిస్థితులకు అనుగుణంగా గ్రామాభివృద్ధి దిశగా తొలి అడుగులు వేస్తూ కొన్ని కార్యక్రమాలను చేపట్టడమైనది.

### గంగవరం మండలంలోని ఆముదాలబంద గ్రామపంచాయితీ పరిధిలో గల మూడు గ్రామాలైన రాజుపాలెం, కుసుమరాయి, ఆముదాలబంద గ్రామాలలోని వాలంటీర్లు చేపట్టిన కార్యక్రమాలు

1. **కుసుమరాయి గ్రామం:** కుసుమరాయి గ్రామంలో వాలంటీర్లంతా కలసి శ్రమదానంతో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో తుప్పలను తొలగించి సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామంలోనున్న 8 మంచినీటి పంపులను పరిశీలించి అందులో పాడుబడిన రెండు చేతి పంపులకు రిపేర్లు చేయించి, ప్రజలకు మంచినీటి నందించారు.

2. **ఆముదాలబంద గ్రామం:** ఆముదాలబంద గ్రామంలో భారత నిర్మాణ్ వాలంటీర్లు గ్రామంలోని పారిశుధ్యంపై దృష్టి సారించి శ్రమదానంతో గ్రామంలోని చెత్తను తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో ఒ.హెచ్.ఎస్.ఆర్.ను శుభ్రపరచి క్లోరినేషన్ చేయించారు. అదే విధంగా వారానికొకసారి ఒ.హెచ్.ఎస్.ఆర్ క్లీనింగు

చేయడానికి, నింపిన ప్రతిసారీ క్లోరినేషన్ చేయటాన్ని పర్యవేక్షించు కొనునట్లు ఏర్పాట్లు చేసుకొన్నారు.

పాఠశాల ఆవరణలోని తుప్పలను శ్రమదానంతో తొలగించి పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు.

గ్రామంలో ప్రజలను సమావేశ పరచి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు లక్ష్యాలను వివరించారు.

3. **రాజులపాలెం గ్రామం:** రాజులపాలెం గ్రామంలో భారత నిర్మాణ వాలంటీర్లు గ్రామ ప్రజలను సమావేశపరిచి మద్యపానం వలన జరుగుతున్న నష్టాలను వివరించి, తమ గ్రామంలో మద్యపానం నిషేధించవలసిన అవసరాన్ని తెలియచెప్పి, ఆ దిశగా కృషిని ప్రారంభించారు.

- గంగవరం మండలం నందు తేది 28-11-2011న జరుగబోయే రచ్చబండ కార్యక్రమంలో అముదాలబంద గ్రామ పంచాయితీ పరిధిలో గల భారత నిర్మాణ వాలంటీర్లంతా విధిగా పాల్గొని తమ తమ గ్రామాలలోని సమస్యలను ఆయా శాఖల అధికారులకు సమర్పించడానికి అవసరమైన కసరత్తునందు నిమగ్నమై యున్నారు. అదే విధంగా గ్రామంలో ఇంకను కుటుంబ సరఫరా కార్డులు, ఫించన్లు అవసరమైన అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించి రచ్చబండ కార్యక్రమం నందు దరఖాస్తు చేసుకొనునట్లు కృషి చేస్తున్నారు.

తేది. 30-11-2011న ఉదయం 10 గంటలకు మండలస్థాయి అధికారులతో కలసి గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ఒక సమావేశాన్ని నిర్వహించడానికి నిర్ణయించడమైనది.

## వై. రామవరం మండలంలోని చవిడి దిబ్బలలో జరిగిన కార్యక్రమాలు

- వై. రామవరం మండలంలోని చవిటిదిబ్బల గ్రామంలోని భారత నిర్మాణ వాలంటీర్లంతా కొంత విరాళాలు సేకరించుకొని శ్రమదానంతో ముందుగా గ్రామపంచాయితీ కార్యాల యానికి వెల్లవేసి, సుందరంగా తీర్చిదిద్దినారు. తదుపరి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించి భారత నిర్మాణ్‌వాలంటీర్ల లక్ష్యాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమం గూర్చి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.
- రెడ్‌క్రాస్ సంస్థ వారి సహాయంతో గ్రామంలోని 500 కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేయడమైనది.
- తేదీ 30-11-2011న ఉదయం 10గం॥లకు మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ఒక సమావేశాను నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

## అడ్డతీగల మండలం డి. భీమవరంలో జరిగిన కార్యక్రమాలు

- అడ్డతీగల మండలం డి. భీమవరం గ్రామంలోని భారత్ నిర్మాణ్ వాలంటీర్లు అందరు తేది. 23-11-2011న అడ్డతీగల మండల పరిషత్ సమావేశ మందిరమునందు మండలపరిషత్ అభివృద్ధి అధికారి, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్, తూర్పుగోదావరి జిల్లా విస్తరణ శిక్షణాకేంద్రం, సామర్లకోట ఫ్యాకల్టీలతో కలిసి సమావేశమై అపార్డు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం తమ కార్యచరణ ప్రణాళికను ఖరారు చేసుకొనడమైనది. ఈ సందర్భంగా తేది. 30-11-2011న మండలస్థాయి అధికారులతో కలసి గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన కొరకు సమావేశమగుటకు నిర్ణయించడమైనది.
- తేది. 24-11-2011న అడ్డతీగలలో నిర్వహించబడిన రచ్చబండ కార్యక్రమంలో డి. భీమవరం గ్రామపంచాయితీ పరిధిలో గల ఏడు గ్రామాలలోని భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఉత్సాహముగా పాల్గొని తమ తమ గ్రామములలోని సమస్యలను శాఖల వారీగా అధికారులకు సమర్పించియున్నారు.

**ముగింపు:** తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ) పరిధిలో గల గ్రామములలో పైలట్ ప్రాతిపదికన ప్రారంభమైన ల్యాబ్ టు ల్యాండ్ - కీ క్యాప్) కార్యక్రమంలో భాగంగా పై గ్రామాలలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చేస్తున్న కృషి ఫలవంతమై, యావత్తు దేశానికి మార్గదర్శకమవుతుందని ఆశిద్దాం.

- **ఎ.రవిశంకర్**
**ఫ్యాకల్టీ మెంబర్, విస్తరణ శిక్షణ కేంద్రం, సామర్లకోట**










# చెంచుల జీవన విధానం

**ఆం**ధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 8 ఆదిమ గిరిజన తెగలలో 'చెంచులు' ప్రధానమైన ఆదిమ గిరిజన తెగ . చెంచులు నల్లమల అటవీప్రాంతంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటారు, అంటే రాష్ట్రంలోని దట్టమైన అటవీప్రాంతం అయిన నల్లమల మహబూబ్‌నగర్, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, నల్గొండ జిల్లాలలో విస్తరించి ఉంది. ఈ జిల్లాలలో చెంచులు విస్తరించి ఉన్నారు. రంగారెడ్డి జిల్లాలో కూడా కొన్ని గ్రామాలలో చెంచులు నివాసం ఉన్నారు.

చెంచుల జనాభా 40,869 (1991). అక్షరాస్యత 17.68శాతం. పురుషులు 24.90 శాతం, మహిళల 10.11 శాతం. అత్యంత తక్కువగా పరిగణించవచ్చు. తక్కువ జనాభా, స్థిరమైన జనాభా, తక్కువ అక్షరాస్యతతో పాటు, ఆదిమమైన జీవన విధానం అయిన వేటాడటం, అటవీ ఉత్పత్తుల సముపార్జన వంటి ప్రధాన లక్షణాలు కలిగిన చెంచుతెగను 1975 నుండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదిమ గిరిజన తెగగా పరిగణిస్తున్నారు.

చెంచుల మాతృభాష తెలుగు. చెంచు తెగను అనేక రకాలైన బహిర్ వివాహ సమూహాలుగా విభజించటం జరిగింది. ఒక్కొక్క సముహం ప్రత్యేకమైన ఇంటి పేర్లతో ఉంటాయి.

ఉదా: చిగుర, ఉడతల, తోకల, మేకల, భూమని, కత్రజు, అర్తి, దానరి, మాండ్లి మొదలగునవి.

చెంచు తెగలో అన్ని గిరిజన తెగలలో వలె వివిధ రకాలైన పద్ధతులలో జీవిత భాగస్వామిని ఎన్నుకొంటారు.

అవి
*1. సంప్రదింపుల ద్వారా వివాహం*
*2. లేచిపోవడం ద్వారా వివాహం*
*3. పరస్పర అంగీకారం ద్వారా విహహం*
*4. సేవ చేయటం ద్వారా వివాహం*

మేనరికం పెండ్లిళ్ళు ఎక్కువగా జరుగుతాయి. అంతేకాకుండా విధవరాలైన అన్న లేదా తమ్ముని భార్యను వివాహమాడటం ఉంటుంది. ఏక భార్యత్వం ఉంటుంది. అరుదుగా బహుభార్యత్వం





Sthanika_Color_Dec11.indd 29 29/11/11 12:34 PM

ఇవ్వటం సాంప్రదాయంగా భావిస్తారు.

చెంచులలో సాంఘిక నియంత్రణ, పరిపాలన తెగ 'పెద్దమనిషి' ఆధీనంలో ఉంటుంది. ఇది వారసత్వంగా వచ్చే పదవి. వివాదాలను పెద్దమనిషి సాంప్రదాయక చెంచు సభలో పరిష్కరిస్తారు. సాధారణంగా ఎవరైతే వివిధ రకాలైన తప్పులు చేస్తారో వారిని కులదేవత, పిల్లల పై ప్రమాణం చేయటం ద్వారా తప్పు నిర్ణయిస్తారు. జరిమాన, తెగ బహిష్కరణ వంటి శిక్షలు ఉంటాయి.

జన్మించిన 4వ రోజు బిడ్డకు 'నామకరణం' చేస్తారు. 3-4 సంవత్సరాల మధ్య వయస్సులో 'కేశఖండనం' జరుపుతారు. అమ్మాయి రజస్వల కార్యక్రమం నిర్వహిస్తారు. మరణం సంభవిస్తే 3 నుండి 15 రోజులు నియమాలు పాటించి. 'పెద్దదివసం' నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం పితృదేవతలను పూజిస్తారు.

చెంచులు బహుదేవతా ఆరాధకులు. హిందూ దేవతలను పూజిస్తారు. అన్ని హిందు పండుగలను జరుపుకుంటారు. మైసమ్మ, రక్తవీరుడు, బంటివీరుడు, పెద్దయ్య, లింగమయ్య, మల్లన్న, నరసింహస్వామి, పోతురాజు, నాగమయ్య, సుంకులమ్మ, మంతనాలమ్మ, అంకాలమ్మ మొదలైె దేవతలను పూజిస్తారు.

చెంచులు తాటి ఆకులతో నిర్మితమైన గుడిసెలలో నివశిస్తారు. గోడలకు మట్టిపూత ఉండటం వారి నివాస గృహాల ప్రత్యేకత.

చెంచుల జీవనోపాధి ప్రధానంగా చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణ. అనుబంధంగా వ్యవసాయం చేస్తారు. అది కూడా పోడు తరహా వ్యవసాయం. వర్షాధార పంట. వీటికి తోడు అహారం ఉపయోగిస్తారు. మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలను పెంచుతారు. వీరు మాంసాహరులు. కానీ గొడ్డు మాంసం తినరు.

చిన్న తరహా అటవీ ఉత్పత్తులైన జిగురు, చింతపండు, కరక్కాయలు, టానికాయలు, విషముష్టి గింజలు (నాక్సవామిక), చిళ్ళ గింజలు, చారపప్పు, ఇప్పపువ్వు, కుంకుడుకాయలు, చీపుర్లు సేకరించి అమ్మడంతో పాటు, తేనె సేకరణలో చెంచులకు ప్రత్యేక నైపుణ్యం ఉంటుంది.

తేనె సేకరణ కోసం చెంచులు ఎక్కువ సమయం కేటాయించి. ప్రధాన వృత్తిగా అధిక ఆదాయం పొందుతుంటారు. అడవిలో చెట్ల





పైన ఉండే తెనె పట్టులను ఎవరు ముందుగా చూస్తే వారి సొంతం. అందుకు గుర్తుగా ఒక చిహ్నాన్ని ఉంచుతారు.

అంతేకాకుండా అడవిలో తేనె లభ్యమయ్యే ప్రాంతాన్ని వివిధ గ్రామాల మధ్య పంపిణీ జరిగి ఉంటుంది. చెంచులు అడవిలోని వివిధ రకాల ఆకుల రసాన్ని శరీరానికి పూసుకొని తేనెటీగల నుండి రక్షణ పొందుతూ తేనె సేకరణ చేస్తారు.

తేనె సేకరణ సమయంలో చెంచులు కేవలం బావమరిది వరస అయ్యే వారినే వెంటతీసుకొని వెళ్ళటం జరుగుతుంది. ఎందుకంటే అన్న, తమ్ముడు వరస బంధుత్వం కలవారైతే తేనే సేకరణ సమయంలో ప్రమాదం సంభవించే విధంగా చేసి హత్య చేసే అవకాశం ఉంటుంది.

దీనికి ప్రధాన కారణం చెంచు తెగలో అన్న, తమ్ముడు భార్యను పెండ్లాడే ఆచారం ఉండటం ఒకటైతే, రెండవది ఆస్థికోసం. అందుకు ముందు జాగ్రత్తగా ఎక్కువగా భార్య అన్న లేదా తమ్ముడు సహకారం తీసుకుంటారు.

ఈ విధంగా సేకరించిన తేనె, తేనె పట్టు మైనాన్ని గిరిజన సహకార సంస్థకు విక్రయిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెంచులు అభివృద్ధికి శ్రీశైలం ప్రధాన కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను నెలకొల్పి విద్య, వైద్య, వ్యవసాయం, ఇతర ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తోంది.

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (SERP) చెంచు మహిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పరచి, గ్రామస్థాయిలో గ్రామైక్య సంఘాలు, మండల స్థాయిలో మండల సమాఖ్య వంటి సంస్థలను ఏర్పాటు చేయటమే కాకుండా, చెంచు మహా సమాఖ్య ఏర్పాటు చేసి చెంచు మహిళల ఆర్థిక అవసరాలు, చిన్న తరహా అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, ఆరోగ్యపోషకాహార రంగాలలో విశేషమైన సేవలను అందిస్తుంది.

అదే విధంగా గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మార్పులు చేసి చెంచులు అధికంగా లబ్ధిపొందే విధంగా ఆ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు జరుపుతోంది.

*- ఎ. సుభాష్‌చంద్ర గౌడ్,*
*డిప్యూటీ డైరెక్టర్, అపార్డ్*

Printed & Published by: K. Chandra Mouli, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : K. Chandra Mouli**



Sthanika_Color_Dec11.indd 30 29/11/11 12:34 PM




రూపొందించిన బ్రోచరును విడుదల చేస్తున్న
యింట్ సెక్రటరీ శ్రీ నితీన్‌చంద్ర, ఐ.ఏ.ఎస్.



జిల్లా నీటి యాజమాన్య సంస్థల ప్రాజెక్టు డైరక్టర్లు, అదన
గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ
గ్రామీణాభివృద్ధి కమిషనర్ శ్రీ మ




ని భారత్ నిర్మాణ్ వాలంటీర్లతో తన అనుభవాలను
యానికి చెందిన భారత్ నిర్మాణ్ వాలంటీర్ శ్రీమతి కృష్ణవేణి

